WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

బుధవారం, ఏప్రిల్ 10, 2025

నిఖార్సైన జర్నలిజం

సంపుటి - 21 సంచిక 203 వెల - 7 పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఒంటిమిట్టలో కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు

- హాజరు కానున్న సిఎం చంద్రబాబు
- 70వేల లడ్డూలను సిద్ధం చేసిన టిటిడి

తరువాయి2లో..

TV3 CHANNEL

## జైనానిది విడదీయలేని బంధం

- ఉగ్రవాదం లాంటి సవాళ్లకు జైనమత విలువలే సమాధానం
- మహావీర్ జయంత్యుత్సవంలో ప్రధాని మోడీ





## కోలుకుంటున్న మార్క్ శంకర్

### మరో మూడు రోజులు ఆస్పత్రిలోనే చికిత్స

- కొడుకు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో పవన్ సంప్రదింపులు
- మార్క్ ఫోటోను విడుదల చేసిన కుటుంబ సభ్యులు

**అమరావతి (నినాదం):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటు-చేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లగా.. పవన్ తర్వాత మెగా స్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని చూడడానికి వెళ్లారు.

▸▸తరువాయి2లో

### ధైర్యంగా ఉండు...
## లిటిల్ వారియర్
### జూనియర్ ఎన్టీఆర్ పోస్ట్



**పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ సింగపూర్‌లోని స్కూల్లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో గాయపడి కోలుకుంటున్నాడు.**

## కొబ్బరి రైతులకు ప్రభుత్వం శుభవార్త

### 1330 రైతులకు 2.3 కోట్ల రూపాయలు జమ

**అమరావతి (నినాదం):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొబ్బరి రైతులకు శుభవార్త చెప్పింది. వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేసినట్లు తెలిపింది. కొబ్బరి రైతుల కోసం ఏర్పాటు చేసిన పథకం కింద వారికి సాయం అందించింది. ప్రస్తుతం ఏపీలోని కోనసీమ ప్రాంతంలో కొబ్బరి తోటల పునరుద్ధరణ పథకం అమలులో ఉంది. ఈ పథకం కేవలం కొబ్బరి రైతుల కోసం మాత్రమే ఏర్పాటు చేయబడిరది. నష్టపోయిన కొబ్బరి రైతులకు ప్రభుత్వం ఈ పథకం కింద సాయం అందిస్తుంది.



2

### టిడిపి నేతల వ్యాఖ్యలు
## గర్హనీయం

- కొందరు పోలీసుల తీరుపైనే జగన్ విమర్శలు
- మాట తప్పిన చంద్రబాబును చీటర్ అనాల్సిందే
- మాజీమంత్రి అంబటి రాంబాబు ఫైర్



2

### పన్ను ఎగవేతలకు
# ఏఐతో చెక్

### పన్నుల వసూళ్లు పెరిగేలా చూడండి

- ఆదాయ మార్గాలపై దృష్టి సారించండి
- అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం




*రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయ మార్గాలు పెంచుకోవలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ పక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు..*



**అమరావతి (నినాదం):** పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని ఆదేశించారు.. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా పక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. -టె-క్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని.. వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీ-డీ.. ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింతం వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు సీఎం చంద్రబాబు..

వివరాలు 2లో..



- గృహవినియోగదారులకు శుభవార్త
- మరింత తగ్గనున్న ఇఎంఐ భారం
- ఆర్‌బిఐ నిర్ణయంపై రియల్టర్ల ఆనందం

## కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ

- వరుసగా రెండోసారి రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు
- తగ్గనున్న గృహ, వాహన రుణాల వడ్డీల భారం
- ద్రవ్యపరపతి కమిటీ నిర్ణయాలు ప్రకటించిన గవర్నర్ మల్హోత్రా
- బంగారం రుణాలపై ఆంక్షలు విధించే యోచనలో ఆర్‌బిఐ

**ముంబై, (నినాదం):** విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడిరచారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు- తగ్గించిన సంగతి తెలిసిందే. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడిరచారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు- తగ్గించినట్లు- ఆయన వెల్లడిరచారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు- తగ్గించ డం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటను 6 శాతానికి

వివరాలు 2లో..

### మద్యం ఆదాయం తాకట్టుతో
## 32 వేల కోట్ల అప్పు

- నకిలీ బ్రాండ్లతో సొంత వ్యాపారానికి తెర
- గత జగన్ ప్రభుత్వ నిర్వాకంతో తీవ్ర నష్టం
- ఎక్సైజ్ అధికారుల సమీక్షలో మంత్రి కొల్లు



2

**తిరుపతి, (నినాదం):** గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారంటూ ఏపీ ఆబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు.. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలోని సావెరి సమావేశ మందిరంలో ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.. ఈ సమావేంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. 2014-19 మధ్య ప్రజలకు ఇబ్బంది లేని విధంగా టీడీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ పాలసీ తీసుకొచ్చి అమలు చేశాం..

## దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

- కులగణన తేలితేనే ఆయావర్గాలకు న్యాయం
- అలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటున్న బిజెపి
- రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న బిజెపి, ఆర్‌ఎస్ఎస్
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సదస్సులో రాహుల్



## మోడీతో దేశానికి తీవ్ర నష్టం

- ఆయనను తప్పిస్తేనే దేశానికి మోక్షం
- రాహుల్ ఆదేశాలతో కులగణన చేపట్టాం
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో రేవంత్ వ్యాఖ్యలు

2

### కాకాణికి హైకోర్టులో
## ఎదురుదెబ్బ

**అమరావతి (నినాదం):** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన క్వాష్‌పిటీషన్‌పై విచారణను కోర్టు రెండు వారాల పాటు వాయిదా వేసింది.



2

## జగన్ రాప్తాడు పర్యటన అంతా డ్రామా



### పోలీసులను బట్టలూడదీసి కొడతానంటారా

- ఇదేనా ఓ మాజీ సిఎం మాట్లాడే భాష
- వచ్చిన హెలికాప్టర్ ఎలా వెళ్లగలిగింది
- తీరు మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు
- మండిపడ్డ హోంమంత్రి వంగలపూడి అనిత

**విశాఖపట్టణం,(నినాదం):** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. రాప్తాడు పర్యటన మరోసారి అధికార, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధానికి తెరలేపింది.. అయితే మంగళవారం జగన్ టూర్ డ్రామాను తలపించింది.. ఏదో రకంగా శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని అంటూ ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు.. విశాఖలో మీడి యాతో మాట్లాడిన ఆమె.. వైసీపీ హయాంలో ఐపీసీ సెక్షన్ ప్రకారం కాకుండా వైసీపీ సెక్షన్ ప్రకారం పోలీసులు వ్యవహరించారని విమర్శించారు.. ఇక, జగన్ పర్యటన కోసం 1100 మంది పోలీసులను పెట్టాం.. జగన్ వెళ్లే ప్రాంతం చాలా సెన్సిటివ్ ఏరియా.. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నాం.. కానీ, వాట్సాప్ లో రెచ్చగొట్టే మెసేజ్ పెట్టారు.. కావాలని ఓ సీన్ క్రియేట్ చేయాలని చూశారని మండిపడ్డారు. హెలిపాడ్ దగ్గరకు తోసుకుంటూ, నెట్టుకుంటూ వచ్చారు.. కొంత మంది పోలీసులకు గాయాలయ్యాయి.. ఇంతచేసి పోలీసులను తప్పు పడుతున్నారని అని జగన్‌పై హోంమంత్రి అనిత ఫైర్ అయ్యారు. 12.42 కిలో మీటర్ల రోడ్డు మార్గం కన్ఫర్మ్ అయ్యింది.. కొద్ది నిమిషాల్లో చాపర్ బయలుదేరిపోయింది.. ఇదంతా ముందస్తు ప్రణాళిక మేరకే సగింది.

▸▸తరువాయి2లో

## పెంచిన పన్నులు వెంటనే తగ్గించాలి

- ఇచ్చిన హామీలను కూటమి తప్పింది
- 320 కోట్ల భారం మోపడం దారుణం
- పట్టణ పౌర సమాఖ్య కన్వీనర్ సిహెచ్.బాబూరావు



**విజయవాడ, (నినాదం):** పట్టణాలలో వైసిపి సర్కార్ పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్ను పెంచబోమని మాట ఇచ్చి, తప్పిం దని, హామీ ఇచ్చిన విధంగా

▸▸తరువాయి2లో

# నరికి పారేస్తాం...
# లాక్కొచ్చి కొడతాం



### జగన్ బాటలో... నోరు పారేసుకున్న కారుమూరు

### మాజీమంత్రి తీరుపై మండిపడ్డ టిడిపి నేతలు

2లో..

**ఏలూరు, (నినాదం):** వైకాపా అధినేత జగన్ పోలీసుల బట్టలూడదీస్తానిన హెచ్చరిస్తే.. గతంలో ఆయన మంత్రివర్గంలో మంత్రి అయిన ఓ మంత్రి మరో అడుగు ముందుకు వేశారు. అవతలి వారిని, ఇవతలి వారిని లాక్కచ్చి కొడతానంటూ మాజీమంత్రికారుమూరి నాగేశ్వర రావు హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులపై వైసీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇలా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీ ఇంటికి ఎంత దూరమో.. మా ఇంటికి కూడా అంతే దూరం' అంటూ బెదిరింపు దోరణిలో మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చాక గుంటూరుకు ఇటు వైపువాళ్లను లాక్కొచ్చి కొడతామని.. అటు వైపువాళ్లను నరికి పారేస్తాంటూ కారుమూరి పరుస పదజాలంతో మాట్లాడారు. ఏలూరులో జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కారుమూరి ఈ వ్యాఖ్యలు చేశారు. 'మన ప్రభుత్వమే వస్తుందని.. 'గుంటూరు అవతలవారిని నరికేస్తాం... ఇవతలవారిని ఇంటి నుంచి లాక్కొచ్చి కొడతాం' అని వ్యాఖ్యలు చేశారు. నేను పెద్దిరెడ్డి దగ్గరకు వెళ్లాను. కూటమి ప్రభుత్వం ఏం చేసినా కూడా దాన్ని దాటి ప్రజలు మనకు ఓటేస్తారని చెప్పాను. తెలుగుదేశం నాయకులు సైతం మాపై కక్ష పెట్టుకోవద్దు అని అంటున్నారు. అది మాత్రం జరగదు. గుంటూరు ఇవతల

# ఒంటిమిట్టలో కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు

**తిరుమల, (నినాదం):** కడప జిల్లా ఒంటిమిట్టలో శ్రీకోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 11న సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కల్యా ణాన్ని నిర్వహించనున్నారు. సిఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. టిటిడి ఆధ్వ ర్యంలో ఏర్పాట్లు చేశారు. రామచంద్రుడి కల్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. భక్తుల కోసం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-2లో బుధవారం శ్రీవారి సేవకుల సాయంతో తిరుమల లడ్డూలను ప్యాకింగ్ చేయించింది. డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఏఈవో బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది శ్రీవారి సేవకులు 70 వేల లడ్డూలను ప్యాకింగ్ చేశారు. వీటిని ఒంటిమిట్ట తరలిస్తున్నారు. ఇకపోతే ఒంటిమిట్టలో కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా మంచినీరు తదితర ఏర్పాట్లు చేశారు.

### కీలక వడ్డీరేట్లను

# సవరించిన ఆర్‌బిఐ

తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు- ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు. తగ్గింపు నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడిరచారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించ నున్నాయి. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించొచ్చని కూడా గవర్నర్ అభిప్రాయపడ్డారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. తయారీ రంగం పునరుద్ధరిస్తున్న సంకేతాలు కన్పిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు- 6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నమోదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.6శాతం, 6.3శాతం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4శాతానికి దిగి రావొచ్చని అంచనా. త్రైమాసికాల వారీగా 3.6శాతం, 3.9శాతం, 3.8శాతం, 4.4శాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ 4వ తేదీ నాటికి విదేశీ నిల్వలు 676 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వీటితో రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఇకపోతే బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి నిబంధనలు కఠినతరం కానున్నాయి. దీనికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. దీంతో ముత్తూట్ ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వంటి రుణ జారీ సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి. బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం ఇటీవల విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అడ్డుకొనేందుకు ఆర్‌బీఐ చర్యలకు సిద్ధమవుతోందని కొన్నిరోజుల క్రితమే వార్తలు వచ్చాయి. దీనిపై ఆర్‌బీఐ తాజాగా స్పందించింది. వివిధ రకాల నియంత్రణ సంస్థలు అనుసరిస్తున్న మార్గదర్శకాలను సమన్వయం చేయడంతో పాటు, సాధ్యమైనంత వరకు రిస్క్ తగ్గించేందుకు త్వరలో సమగ్ర నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొంది. ఎంపీసీ సమావేశ వివరాల వెల్లడి సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్‌బీఐ ప్రకటనతో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు ఇంట్రాడేలో 10 శాతం మేర పతనం అయ్యాయి. బీఎస్ఈలో ఆ కంపెనీ షేర్లు రూ.2063కు చేరాయి. ఐఐఎఫ్ఎల్ షేర్లు సైతం 8 శాతం మేర క్షీణించాయి. మణప్పురం షేర్లు 3 శాతం, చోళమండలం షేర్లు 4.7 శాతం మేర పడ్డాయి. ముత్తూట్ ఫైనాన్స్ జారీ చేసే రుణాల్లో 98 శాతం వరకు బంగారం తాకట్టుగా పెట్టుకుని ఇచ్చేవే అధికం కావడంతో ఆ కంపెనీ షేర్లు ఎక్కువగా ప్రభావితం అయ్యాయి. మణప్పురం 50 శాతం, ఐఐఎఫ్ఎల్ 21 శాతం చొప్పున మొత్తం రుణాల్లో వాటాను కలిగిఉన్నాయి. రుణాల జారీ విషయంలో ఆర్థిక సంస్థలేవీ ఒకేతరహా విధానాలు పాటించడం లేదని ఆర్‌బీఐ గుర్తించింది. బంగారం తాకట్టు రుణాల జారీ నుంచి ఆ నగదు వినియోగం, వేలం వరకు ఇలా ప్రతి దానికీ విధివిధానాలను ఖరారు చేసే అవకాశం ఉంది. రెపోరేటు తగ్గడంతో గృహరుణ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోమారు శుభవార్త చెప్పింది. దీంతో వడ్డీలు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. స్తబ్దుగా ఉన్న రియల్ రంగానికి ఇది బూమ్ ఇస్తుందని రియల్ ఎస్టేట్ వర్గాలు చెబుతున్నాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో వడ్డీ రేట్లు- తగ్గి గృహ విక్రయాలు పుంజుకుంటాయని రియల్ ఎస్టేట్ సమాఖ్యలు క్రెడాయ్, నరెడ్కో ఆశాభావం వ్యక్తంచేశాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంపై హర్షాతిరేకం వ్యక్తంచేశాయి. వృద్ధికి ఊతమిచ్చేందుకు తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి కూడా దన్నుగా నిలుస్తుందని పేర్కొంటున్నాయి. ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయాన్ని బ్యాంకులు ఎంత వేగం అమలుచేసి.. వినియోగదారులకు ప్రయోజనాన్ని బదిలీ చేయడంపై ఈ ఊరట ఆధారపడి ఉంటుంది.

## టిడిపి నేతల వ్యాఖ్యలు గర్హనీయం

**గుంటూరు(నినాదం):** ఇటీవల లింగమయ్య హత్య అనంతర పరిణామాలపై టీడీపీ నేతలు చేస్తున్న విమర్శలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఘాటుగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్ పై రౌడీ, సైకో అంటూ టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్న తీరును ఆయన తీవ్రంగా ఖండిరచారు. ఈ మేరకు అంబటి రాంబాబు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వీళ్ళు వీళ్ళ ఇష్టం వచ్చినట్లు- మాట్లాడతారా? అంటూ ప్రశ్నించిన అంబటి, చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని, ఆయనకే చీటర్ బిరుదు సరిపోతుందని వ్యాఖ్యానించారు. అంబటి మాట్లాడుతూ, రాష్ట్రంలో హత్యలు, హత్యా యత్నాలు జరుగుతున్నాయని, అయితే పోలీసులు వాటిపై సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కొంతమంది పోలీసులకు అసలు పోస్టింగ్‌లు ఇవ్వరు, కోర్టు వెళ్లినా తప్ప కేసులు నమోదు చేయడం లేదుని అన్నారు. అంతేకాదు, ఆయన తానే వ్యక్తిగతంగా కేసుల నమోదు విషయంలో అడిగితే తనపైనే కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబటి తన వ్యాఖ్యలలో డీజీపీపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. అనుమతి తీసుకుని కలుసుకోవడానికి వెళ్ళినా ఆయన కలవలేదని అంటూ వ్యాఖ్యానించారు. పోలీస్ వ్యవస్థ కొంతమందికి మాత్రమే సేవలందిస్తోందని ఆరోపించిన ఆయన, అలాంటి వారిని బట్టలూడదీసి నిలబెడతామని అంటూ హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్ ఇటీవల కొన్ని పోలీసు వర్గాలకు హెచ్చరికలు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేసిన అంబటి, జగన్ ఒక్క సెక్షన్ పోలీసుల గురించి మాత్రమే అన్నారు. గతంలో చంద్రబాబు, లోకేష్, అచ్చెన్నాయుడు ఎలా మాట్లాడారో ప్రజలందరికీ గుర్తుందని అన్నారు.

# కోలుకుంటున్న మార్క్ శంకర్

అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫొటోను కుటుంబసభ్యులు విడుదల చేశారు. ఈ ఫొటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం. గత రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు పవన్ కళ్యాణ్ సహా చిరంజీవి దంపతులు వెళ్లారు. పవన్ కళ్యాణ్ నేరుగా ఆసుపత్రికి చేరుకొని మార్క్‌ను కలిశారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు కావడంతో పాటు, ఊపిరితిత్తులకు పొగ చేరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ వైద్యులు, అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే మాట్లాడారు. మార్క్ కోలుకుంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ చేరడంతో ఆ కారణంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందుల గురించి పరీక్షలు చేస్తున్నామని వారు పవన్ దృష్టికి తీసుకొచ్చారు. మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే మార్క్‌కు పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు వెల్లడిరచారు. అయితే, తాజాగా మార్క్ శంకర్‌కు సంబంధించిన ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫోటోలో మార్క్ కాళ్లకు గానీ, చేతులకు గానీ ఇబ్బంది పెట్టే అంత గాయాలు అయితే కనిపించడం లేదు. మోచేతి దగ్గర ఒక కట్టుతో పాటు, ముఖానికి ఆక్సిజన్ సిలిండర్‌తో మార్క్ కనిపిస్తున్నాడు. రెండు చేతులతో థమ్సప్ చూపిస్తూ, తాను బాగానే ఉన్నానని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది.

### ధైర్యంగా ఉండు...లిటిల్ వారియర్

పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ సింగపూర్‌లోని స్కూల్లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో గాయపడి కోలుకుంటున్నాడు. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే ఈ ఘటనపై ఇప్పటికే పలువురు రాజకీయ నేతలతో పాటు- పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతున్నారు. జూనియర్ ఎన్టీఆర్ ఈ ఘటనపై స్పందిస్తూ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ కుమారుడు గాయపడిన విషయం తెలిసి తాను ఎంతో బాధపడినట్లు తెలిపారు. చిన్నారి మార్క్ శంకర్ త్వరగా ఆరోగ్యం పొందాలని ఎక్స్ వేదిక ద్వారా తారక్ కోరుకున్నారు. 'ధైర్యంగా ఉండు లిటిల్ వారియర్' అంటూ ఒక పోస్ట్‌ను షేర్ చేశారు.

# మద్యం ఆదాయం తాకట్టుతో 32 వేల కోట్ల అప్పు

కానీ, 2019- 24 మధ్య కాలంలో ఐదేళ్లుఎ క్సైజ్ వ్యవస్థను నాశనం చేశారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చి.. మద్యం వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారు. కొత్త పాలసీ పేరుతో వ్యవస్థ మొత్తాన్ని విచ్ఛిన్నం చేశారు. రాష్ట్రంలోని డిస్టిలరీల నుండి మద్యం షాపుల వరకు మొత్తాన్ని హస్తగతం చేసుకున్నారు. ఎన్ ఫోర్స్ మెంట్ లేకుండా చేసి మద్యం అక్రమ వ్యాపారాలకు తెరలేపారు. మల్టీ నేషనల్ బ్రాండ్స్ మొత్తాన్ని మార్కెట్ నుంచి దూరం చేసి, తమ సొంత బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్దారు అంటూ విరుచుకుపడ్డారు.. ఇక, గత ప్రభుత్వం అమలు చేసిన మద్యం విధానంతో ప్రభుత్వ ఆదాయం.. ప్రజల ఆరోగ్యం రెండూ తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రి అన్నారు. ఏపీలో నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా పెరిగింది.. సరిహద్దు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు పెరగగా మన రాష్ట్రంలో మద్యం ఆదాయం తీవ్రంగా కోల్పోయాం. నాసిరకం సొంత బ్రాండ్ల కారణంగా లక్షల మంది అనారోగ్యం బారిన పడగా, పలువురు కిడ్నీ, లివర్ సమస్యల బారిన పడ్డారని విమర్శించారు.. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ ద్వారా నాసిరకం బ్రాండ్లకు స్వస్తి పలకడం జరిగింది. 6 రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీని అధ్యయనం చేసి నూతన పాలసీకి శ్రీకారం చుట్టాం.. పాత బ్రాండ్లను తిరిగి పునరుద్ధరించాం. 350కి పైగా బ్రాండ్లు ఏపీలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడిరచారు.. మద్యం ధరలను కూడా పొరుగు రాష్ట్రాలతో సమానంగా చేయడం వలన అక్రమ రవాణా ఆగింది అన్నారు కొల్లు రవీంద్ర. గతంలో ఉన్న బెల్టు షాపులపై కూడా చర్యలు తీసుకోవడంతో దాదాపు నిర్మూలించాం.. గత ఐదేళ్లు ఎక్సైజ్ శాఖను విచ్ఛిన్నం చేసి న్ఫోర్స్మెంట్ కూడా సరిగా లేకుండా పోయింది. నవోదయం 2.0 ద్వారా సారా రహిత రాష్ట్రంగా ఏపీని మార్చేలా చర్యలు తీసుకుంటు-న్నాం అని వెల్లడిరచారు.. గంజాయి నిర్మూలన కోసం హోమ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు-చేసుకున్నాం.. టూరిజం పెంపు కోసం 3స్టార్ హోటల్ కి లైసెన్స్ ఫీజు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నాం.. గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు-పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారు.. గత ఐదేళ్ల అక్రమాల గురించి ఆ పార్టీ నేతలే బట్టబయలు చేశారు. క్యాష్ అండ్ క్యారీ.. విధానంతో దాదాపు లక్ష కోట్ల లావాదేవీలు జరగడంపై సీఐడీ విచారణ జరుగు తోందన్నారు.. కానీ కూటమి పాలనలో అన్ని షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ అందుబాటు-లో ఉంచి పారదర్శకతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.. మరోవైపు ఆన్ లైన్ ఇండెంట్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో పారదర్శకతకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.

# జగన్ రాప్తాడు పర్యటన అంతా డ్రామా

ఇలా కూడా ఆలోచన చేస్తారా? అనిపించిందని వ్యాఖ్యానించారు. జగన్ మాట్లాడుతుంటే వైసీపీ 5 ఏళ్ల జగన్ అరాచక పాలన గుర్తుకొచ్చింది.. చంద్రబాబు ప్రతిపక్ష నేతగా వున్నప్పుడు విశాఖ ఎయిర్ పోర్ట్ ఘటన జనాలు మర్చిపోలేదు.. ముసుగులేసుకుని కస్టోడీయల్ టార్చర్ ప్రజలు మర్చిపోతారనుకుంటున్నారా? ఇలాంటి సంస్కృతి మాది కాదు.. ఇప్పటి సీఎం, డిప్యూటీ-సీఎం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, హోంమంత్రిపై అనేక కేసులు ఉన్నాయి.. ఖాకీ చొక్క ఊడదీస్తానని మాజీ సీఎం అనొచ్చా.. అని ప్రశ్నించారు.. వైసీపీ హయాంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు 2800 పై చిలుకు హత్యలు జరిగాయి.. ఇలా ప్రవర్తిస్తేనే 151 నుంచి 11 కి దిగిపోయావు.. నువ్వు మారకపోతే అవి కూడా రావని అనిత ఎద్దేవా చేశారు.. వైసీపీ వాళ్ల తీరు మారకపోతే చట్టం తనిపని తను చేసుకుపోతుందన్నారు. ఇక, జగన్ ని వదిలి చాపర్ వెళ్లిపోవడంపైనా సమగ్ర దర్యాప్తు చేస్తాం అన్నారు.. పెందుర్తి ట్రాఫిక్ అంశంపైనా పోలీసులు తప్పులేదు.. అవన్నీ అవాస్తవాలు అని హోం మంత్రి వంగలపూడి అనిత కొట్టిపారేశారు.. మొత్తానికి జగన్ మోహన్ రెడ్డి డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. రాప్తాడు నియోజకవర్గానికి వెళ్తున్న జగన్మోహన్ రెడ్డికి 1100 మంది పోలీసులతో రక్షణ ఇచ్చామన్నారు. 250 మంది పోలీసులు హెలిపాడ్ వద్ద ఉన్నారని తెలిపారు. వీఐపీని తీసుకువెళ్లడానికి వీలుకాని హెలికాప్టర్ 15 నిమిషాల్లో ఎలా ఎగిరి వెళ్లిందని ప్రశ్నించారు. ప్లాన్ ప్రకారం ఇదంతా చేశారని అనిపిస్తోందని... వీటన్నింటి పైన విచారణ కొనసాగుతుందని తెలిపారు. మాట్లాడితే లా అండ్ ఆర్డర్ లేదు లా అండ్ ఆర్డర్ లేదు అంటున్నారని.. గతంలో చంద్రబాబు బయటికి రాకుండా అడ్డుకున్నారని.. ఎయిర్‌పోర్టుల్లో గుండాలను పెట్టి, అడ్డుకున్నారని గుర్తుచేశారు. పార్టీ కార్యాలయాల మీద దాడులు చేయించారని.. ఇలాంటివన్నీ చేసింది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కస్టోడియల్ టార్చర్ అనేది జగన్మోహన్ రెడ్డి సంస్కృతి అని.. తమది కాదని స్పష్టం చేశారు.

గతంలో జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించి నందుకు తమ మీద అనేక మంది మీద కేసులుపెట్టారన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇవ్వాలని.. కానీ ఒక మాజీ ముఖ్యమంత్రిగా జగన్‌కు జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇస్తున్నామని చెప్పారు. ఇవ్వాల్సిన భద్రత కన్నా ఎక్కువ భద్రత ఇస్తున్నామని వెల్లడిరచారు. పోలీసుల బట్టలు ఊడదీస్తామంటూ మాట్లాడే పద్ధతి సరిj్లైనదేనా అని ప్రశ్నించారు. ఎవరైనా పోలీస్ డిపార్ట్‌మెంట్ మీద శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడినా, పోస్టులు పెట్టినా తగిన విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భద్రతా వైఫల్యం ఆరోపణలపై హోం మంత్రిగా తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వయంగా మీటింగ్ పెట్టి.. పార్టీ నిర్ణయాన్ని, ప్రభుత్వం నిర్ణయాన్ని గౌరవించాలని.. ఎవరు బయటకు రావద్దని పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి అనిత వెల్లడిరచారు.

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

**అహ్మదాబాద్ :** కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కులగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్నారు. ఏం సంస్థలలో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదన్నారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీస్తే కూడా ఇది తెలుస్తుందన్నారు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించుకునేందుకు మనమంతా కలసి పోరాడాలని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన 84వ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగం, మన ఐడియాలజీ అని, దానిని మనమే కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు మన రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఇది తన బాధ్యత అన్నారు. బీజేపీ తమ వ్యవస్థ మీద దాడి చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణాలో కులగణ అంశంపై స్పందించారు. కులగణనపై మంచి స్పందన వచ్చిందన్నారు. మైనార్టీలు, ఆదివాసులు, గిరిజనుల కోసం కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. జాతీయ జన గణన చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలో కుల గణనపై రేవంత్ రెడ్డి నాకు వివరించారు. తెలంగాణలో ఓసీలు, బీసీలు మైనార్టీలు ఎంత అనేది తేలింది. తెలంగాణ లో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నాం. దేశానికే ఆదర్శంగా నిలిచాం. రాష్ట్రంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసులకు సరైన ప్రాతినిధ్యం లేదని స్పష్టమైంది. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదు. వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరం' అని రాహుల్ గాంధీ అన్నారు. దేశ జనాభాలోని 90 శాతం మంది జనాభాకు సరైన ప్రాతినిధ్యం లేదు. 90 శాతం మంది జనాభా అవకాశాలను లాగేసుకున్నారు. మీరందరూ లేకుండానే భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ చేయగలడా? అని ప్రశ్నించారు. మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, అంబేద్కర్, గురునానక్, కబీర్ ఆలోచనల రూపం భారత రాజ్యాంగం అని రాహుల్ గాంధీ అన్నారు. భారత రాజ్యాంగం 75 ఏళ్ల నాటి పుస్తకంగా భావించరాదని.. వేలాది సంవత్సరాలుగా భారత దేశ ప్రజల ఆలోచన విధానమే భారత రాజ్యాంగం అని స్పష్టం చేశారు. రాజస్థాన్ లో సీఎల్పీ నేత దళితుడని.. గుడిలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారన్నారు. ఆయన గుడికి వెళ్లిన పాపానికి గుడిని శుభ్రం చేశారని అన్నారు. ఇది బిజెపి ఆలోచనా విధానామని, కానీ తమ కార్యకర్తలు దళితులు, ఆదివాసులు అందరికీ గౌరవం ఇస్తారని చెప్పారు. దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలని కాంగ్రెస్ అగ్రనేత అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. దళితులు, ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ విమర్శించారు. చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారు. ఇద్దరు వ్యాపారవేత్తలకే వాటిని అప్పగిస్తున్నారు. ఎయిర్‌పోర్టులు, గనులు, సిమెంట్, స్టీల్ సహా కీలక పరిశ్రమలన్నీ ఓ పారిశ్రామికవేత్తకే కట్టబెడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో భాజపా అక్రమాల ద్వారా గెలిచింది. అక్కడ ఓటరు జాబితా కోరితే ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఆర్ఎస్ఎస్, భాజపా రోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరాం. దీనికి ప్రధాని సహా ఆర్ఎస్ఎస్ తిరస్కరించింది. లౌకిక భావనకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఇకపోతే మోడీకి అత్యంత సన్నిహితుడైన ట్రంప్ టారిఫ్‌లతో ఆర్థిక ఉత్పాతం దూసుకు వస్తోందని హెచ్చరించారు. బంగ్లా తాత్కాలిక సారథితో సమావేశంలోనూ మోడీ నోరు మెదపలేదని అన్నారు. ఎప్పుడూ తన గురించి గొప్ప చెప్పుకునే మోడీ తన దారేందో చెప్పరని, కానీ ఇందిరా ఓ సమయంలో తనది భారత్ దారని గర్వంగా చెప్పారని గుర్తు చేశారు. ఈ వేదికపై సోనియా, అంబికా సోనీ, ఖర్గే, కెసి వేణుగోపాలు, సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

**మోడీతో దేశానికి తీవ్ర నష్టం**

ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. మోదీని తప్పిస్తే తప్ప దేశానికి విముక్తి లేదని అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన సమయమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడిరచాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం.. మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే లోక్‌సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని రేవంత్ రెడ్డి అన్నారు.

# కొబ్బరి రైతులకు ప్రభుత్వం శుభవార్త

చనిపోయిన కొబ్బరి రేట్లు-, కాయలు కాయని చెట్లకు ప్రభుత్వం డబ్బుల ఇస్తుంది. గతేడాది మే, జూన్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన, కాయలు కాయని చెట్లను ఉద్యానవన శాఖ గుర్తించింది. రైతుల పేర్లు నమోదు చేసుకుంది. నష్టపోయిన ఆ రైతులకు ఆర్థిక సాయం కింద కొంత డబ్బు వారి అకౌంట్లలో పడిరది. ప్రభుత్వం ఒక్కో చెట్టుకు 1000 రూపాయలు సాయం చేసింది. కోనసీమలో 850 హెక్టార్లలో 23 వేలకు పైగా కొబ్బరి చెట్లకు ప్రభుత్వం డబ్బులు విడుదల చేసింది. 1330 రైతులకు ఏకంగా 2.3 కోట్ల రూపాయలు వారి అకౌంట్లో జమ అయ్యాయి. కోనసీమ రైతులు తప్పని సరిగా కొబ్బరి చెట్ల పునరుద్ధరణ స్కీమును వినియోగించుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారు. హెక్టారుకు 32 చెట్లకు పరిహారం అందిస్తామని అన్నారు. ఇక, ఈ పథకం ప్రతి ఐదేళ్లకు ఒకసారి మాత్రమే అమలు చేస్తారు. ఒకసారి ఈ పథకం కింద లబ్ధి పొందితే.. తర్వాత సంవత్సరం ఈ పథకం వారికి వర్తించదు. సాధారణంగా కొబ్బరి చెట్లు ప్రదేశం అనుకూలతను బట్టి 60 నుంచి 100 సంవత్సరాల వరకు బతుకు తాయి. చెట్ల రకం బట్టి 3 నుంచి 5 సంవత్సరాల్లో కాయలు కాయటం మొదలవుతుంది. ఒక చెట్టు- సంవత్సరానికి 75 కాయల్ని కాస్తుంది. కొన్ని చెట్లు వంద అడుగులు పైనే పెరుగుతాయి.

# నరికి పారేస్తాం... లాక్కొచ్చి కొడతాం...

వాళ్లను ఇంట్లో నుంచి లాగి కొడతారు. గుంటూరు అవతలి నుంచి నరికిపారేస్తారు. మనింటికి వాళ్ల ఇల్లు ఎంత దూరమో వాళ్లింటికి మనిల్లు అంతే దూరం' అంటూ మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. కారుమూరి చేసిన వ్యాఖ్యల వీడియోను టీడీపీ అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. జగన్ అహంకారానికి ప్రజలు బుద్ధి చెప్పినా, వైసీపీ నేతల్లో అధికార మదం ఇంకా దిగలేదని.. వారి నేర ప్రవృతికి ఇదే నిదర్శనమని అన్నారు. గతంలో ఆయన మంత్రిగా ఉన్న సమయంలో రైతుల్ని ఎర్రిపప్పులు అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్పందించిన కారుమూరి ఎర్రిపప్ప అంటే బుజ్జికన్నా అని అర్థంగా చెప్పారు. దాంతో అందరూ ఆయనను ఎర్రిపప్పా అని సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. కాగా కారుమూరి నాగేశ్వరరావు చేసిన హెచ్చరికలపై టీడీపీ నేతలు మండి పడుతున్నారు. బహిరంగంగా చంపుతామని హెచ్చరిస్తున్న ఆయనపై కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. వైసీపీ నేతలను రెచ్చగొట్టి.. హింస జరిగేలా చేసి..రాష్ట్రంలో పరిస్థితులు దిగజార్చేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయని టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# పన్ను ఎగవేతలకు ఏఐతో చెక్

రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి కనిపించింది అన్నారు సీఎం.. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైందని.. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదన్నారు.. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైందన్నారు. కొత్త పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడిరది.. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 2023-24 కంటే 2024-25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు- వసూలయ్యాయని అధికారులు తెలిపారు. .

## భారతదేశంలో జైనానిది విడదీయలేని బంధం

**న్యూఢిల్లీ, (నినాదం):** భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టు-బడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు- చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

# పెంచిన పన్నులు వెంటనే తగ్గించాలి

పన్ను పెంపు రద్దు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ పట్టణ పౌర సమాఖ్య కన్వీనర్ సిహెచ్.బాబురావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలలో ఆస్తి పన్నును గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వం పెంచింది. దీనివలన 320 కోట్ల రూపాయల భారం గృహ యజమానులపై పడుతుంది. 2020వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి నాటి వైసిపి ప్రభుత్వం అద్దె విలువ ఆధారిత పన్ను విధానం స్థానంలో ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని ప్రవేశపెట్టింది. చట్ట సవరణ చేసింది, దానికనుగుణంగా జీవో 198 విడుదల చేసింది. దానిపై పౌర సంఘాలు ఎన్నో ఆందోళనలు చేసినా గత ప్రభుత్వం లెక్క చేయలేదు. ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్నులు పెంచబోమని హామీ ఇచ్చారు. ఈ సంవత్సరం పన్నుల పెంపుదల ఉండదని ప్రజలందరూ భావించారు. కానీ 25-26 ఆర్థిక సంవత్సరానికి గుట్టు చప్పుడు కాకుండా పన్నులు పెంచడం శోచనీయం అని బాబూరావు అన్నారు. ఆన్ లైన్ లో పన్ను పెంచుతూ డిమాండ్ రూపొందించారు. కూటమి ప్రభుత్వం మాట తప్పింది, ప్రజలకు నమ్మకద్రోహం చేసింది. ప్రజలు భారాలు మోయలేని స్థితిలో ఉన్నారని, భారాలు వేయబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ప్రకటించారు. కానీ దానికి భిన్నంగా ఒకేసారి 320 కోట్ల రూపాయల భారం వేయటం గర్హనీయం అన్నారు. ఈ పన్నుల పెంపు భారం గృహ యజమానులపైనే కాకుండా పరోక్షంగా అద్దెదారులపై కూడా పడుతుంది. మరోవైపు కొత్తగా ఇళ్ళు, భవనాలు నిర్మించుకునే వారు, గదులు అదనంగా కట్టుకునే వారిపై పూర్తి ఆస్తి విలువ ఆధారంగా ఇంటి పన్ను వేస్తున్నారు. ప్రజలు పన్నుల పెరుగుదలతో గగ్గోలు పెడుతున్నారు. అదానీ పోర్టులు,పరిశ్రమలు, ఇతర కార్పొరేట్ కంపెనీలకు పూర్తిగా ఆస్తి పన్ను ప్రభుత్వం రద్దు చేస్తున్నది. కొత్తగా పెట్టే పరిశ్రమలకు అనేక సంవత్సరాలపాటు-పన్ను రాయితీలు ఇస్తున్నారు. ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి ప్రజలకు మాత్రం పన్నులు తగ్గించకపోగా, పెంచడం దుర్మార్గం. దీనికి తోడు ఒక నెల ఆలస్యమైనా 24 శాతం వడ్డీ.. పెనాల్టీ రూపంలో వసూలు చేయటం అన్యాయం. 30 శాతం వరకు ఇంటి పన్ను పెంచి ఈ నెలాఖరు లోపల పన్ను చెల్లిస్తే ఐదు శాతం రాయితీ ఇస్తామని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వటం మోసపూరితమని మండిపడ్డారు. పట్టణాలలో పారిశుధ్యం దెబ్బతింటు-న్నది. ప్రజారోగ్యం క్షీణిస్తున్నది. మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయి. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ నుండి స్థానిక సంస్థలకు రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు నిధులు మంజూరు చేయాలి. పట్టణాలు అభివృద్ధి సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టాలి. పెంచిన పన్నులను తగ్గించాలి. పెంచిన పన్నులు తగ్గించాలని కోరుతూ పౌర సంఘాలు ,అసోసియేషన్లు, పౌర సమాజం ఉమ్మడిగా ఆందోళన నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.

## కాకాణికి హైకోర్టులో ఎదురుదెబ్బ

విచారణపై స్టే విధించాలని దాఖలు చేసిన అనుబంధ పిటిషన్ డిస్మిస్ చేసింది. పోలీసులు చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు తెలిపింది. కాగా కాకాణి గోవర్ధన్ రెడ్డి అక్రమ రవాణా కేసులో ఆయన ఆరోపణలు ఎదుర్కొంటు-న్నారు. ఈ అక్రమ మైనింగ్ వ్యవహారంలో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ కోసం మాజీ మంత్రి పిటీ-షన్ వేసిన సంగతి తెలిసిందే.

నినాదం
ప్రశ్నించే జర్నలిజం

గురువారం । తెలంగాణ
10 ఏప్రిల్ 2025
www.ninadam.co.in

**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT KUSHAIGUDA**

I.A. No. 187 OF 2021
IN
O.S. No. 439 OF 2021

Between:
Smt. M. Geetha Rani & Others ...Petitioner/Plaintiffs
And
Smt. N. Anupama & Others ...Respondent/Defendants

To
1.R7. M/s. Chirragoni Constructions Rep. by its partner Sri. Ch. Kishtaiah S/o. Late Mallaiah,Aged about 70 years, OCc : Businessm R/o. 33/3, Saraswathi Nagar Colony, Lothkunta, Secunderabad - 500015

2.R8. M/s. Sri Dharani Constructions, Rep. by its Managing Partner Sri. Maram Reddy Ravindra Reddy S/o. Sri. Thirupathaiah,Aged about 44 years, Occ : Pvt. Employee,R/o. H.No: 24-360/1/S3, Akash Residency, Sri Sai Nagar Colony, Lothkunta, Secunderabad - 500015, Ph: 9052923609

Take notice that Petitioners/Plaintiffs have filed the above mentioned Interlocutory Application Vide I.A. No. 187 of 2021 in O.S No. 439 OF 2021, before the Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, At Kushaiguda, seeking to restrain the Respondent/Defendants therein from making any further constructions including plastering, drainage, Electric wiring and fittings, sanitary, fall ceiling, painting etc,. in and over the petition schedule property or any part of the structures standing thereof, till the disposal of the main suit. That, the I.A. No. 187 of 2021 in O.S No. 439 OF 2021 is posted to 16.04.2025 for your appearance at 10.30 am before Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, At Kushaiguda, failing which the matter will be decided in your absence.

**(BY THE ORDER OF THE COURT)**
CHANDRASEN LAW OFFICES
KANCHAN KASHYAP,
**Advocate**
#3-6-305/8, 1ST Floor,
Avanthinagar,
Basheerbagh, Hyd-500029

**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT KUSHAIGUDA**

I.A. No. 188 OF 2021
IN
O.S. No. 439 OF 2021

Between:
Smt. M. Geetha Rani & Others ...Petitioner/Plaintiffs
And
Smt. N. Anupama & Others ...Respondent/Defendants

To
1.R7. M/s. Chirragoni Constructions Rep. by its partner Sri. Ch. Kishtaiah S/o. Late Mallaiah,Aged about 70 years, OCc : BusinessmR/o. 33/3, Saraswathi Nagar Colony,Lothkunta,Secunderabad - 500015

2.R8. M/s. Sri Dharani Constructions, Rep. by its Managing Partner Sri. Maram Reddy Ravindra Reddy S/o. Sri. Thirupathaiah,Aged about 44 years, Occ : Pvt. Employee,R/o. H.No: 24-360/1/S3, Akash Residency, Sri Sai Nagar Colony,Lothkunta, Secunderabad - 500015, Ph: 9052923609

Take notice that Petitioners/Plaintiffs have filed the above mentioned Interlocutory Application Vide I.A. No. 188 of 2021 in O.S No. 439 OF 2021, before the Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, At Kushaiguda, seeking to restrain the Respondent/Defendants therein from alienating the petition schedule property or any part thereof till the disposal of the main suit. That, the I.A. No. 188 of 2021 is posted to 16.04.2025 for your appearance at 10.30 am before Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, At Kushaiguda, failing which the matter will be decided in your absence.

**(BY THE ORDER OF THE COURT)**
CHANDRASEN LAW OFFICES
KANCHAN KASHYAP,
**Advocate**
#3-6-305/8, 1ST Floor,
Avanthinagar,
Basheerbagh, Hyd-500029.

**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT KUSHAIGUDA**

I.A. No. 189 OF 2021
IN
O.S. No. 439 OF 2021

Between:
Smt. M. Geetha Rani & Others ...Petitioner/Plaintiffs
And
Smt. N. Anupama & Others ...Respondent/Defendants

To
1.R7. M/s. Chirragoni Constructions Rep. by its partner Sri. Ch. Kishtaiah S/o. Late Mallaiah,Aged about 70 years, OCc : Businessm R/o. 33/3, Saraswathi Nagar Colony,Lothkunta,Secunderabad - 500015

2.R8. M/s. Sri Dharani Constructions, Rep. by its Managing Partner Sri. Maram Reddy Ravindra Reddy S/o. Sri. Thirupathaiah,Aged about 44 years, Occ : Pvt. Employee, R/o. H.No: 24-360/1/S3, Akash Residency, Sri Sai Nagar Colony, Lothkunta, Secunderabad - 500015, Ph: 9052923609

Take notice that Petitioners/Plaintiffs have filed the above mentioned Interlocutory Application Vide I.A. No. 189 of 2021 in O.S No. 439 OF 2021, before the Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, At Kushaiguda, seeking to restrain the Respondent/Defendants therein from alienating or creating any third party rights or mortgaging the semi constructed flats or any part thereof in and over the petition schedule property till the disposal of the main suit. That the I.A. No. 189 of 2021 in O.S No. 439 OF 2021 is posted to 16.04.2025 for your appearance at 10.30 am before Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, At Kushaiguda, failing which the matter will be decided in your absence.

**(BY THE ORDER OF THE COURT)**
CHANDRASEN LAW OFFICES
KANCHAN KASHYAP,
Advocate
#3-6-305/8, 1ST Floor,
Avanthinagar,
Basheerbagh, Hyd-500029.

**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT KUSHAIGUDA**

O.S.No. 439 OF 2021

Between:
Smt. M. Geetha Rani & Others ...Plaintiffs

And
Smt. N. Anupama & Others ...Defendants

To
1.D7. M/s. Chirragoni Constructions Rep. by its partner Sri. Ch. Kishtaiah S/o. Late Mallaiah, Aged about 70 years, OCc : BusinessmR/o. 33/3, Saraswathi Nagar Colony, Lothkunta, Secunderabad - 500015

2.D8. M/s. Sri Dharani Constructions, Rep. by its Managing Partner Sri. Maram Reddy Ravindra Reddy S/o. Sri. Thirupathaiah,Aged about 44 years, Occ : Pvt. Employee,R/o. H.No: 24-360/1/S3, Akash Residency, Sri Sai Nagar Colony, Lothkunta, Secunderabad - 500015, Ph: 9052923609

Take notice that Plaintiffs have filed the above suit, O.S No. 439 OF 2021, seeking for Declaration, Recovery Of Possession And Mandatory Injunction, which is pending before the Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, At Kushaiguda and the same is posted to 16.04.2025 for your appearance at 10.30 am before Hon'ble Principal Senior Civil Judge, Medchal Malkajgiri District, At Kushaiguda, failing which the matter will be decided in your absence.

**(BY THE ORDER OF THE COURT)**
CHANDRASEN LAW OFFICES
KANCHAN KASHYAP,
Advocate
#3-6-305/8, 1ST Floor,
Avanthinagar,
Basheerbagh, Hyd-500029.

# ప్రైవేట్ హంగామా..

- అడ్మిషన్లకై ముందే గాలం..
- విద్యా సంవత్సరం ముగియకముందే అడ్మిషన్ల కోసం ప్రచారాలు
- రకరకాల ఆఫర్లతో తల్లిదండ్రులను ఆకట్టుకునే యత్నం




**కోదాడ,(నినాదం):** ఈ ఏడాది విద్యా సంవత్సరం ముగియకముందే.. వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్ల కోసం ప్రైవేట్ పాఠశాలలు ప్రచారాలకు తెర లేపాయి.. రకరకాల కరపత్రాలు.. ఫ్లెక్సీలతో హంగామా చేస్తున్నాయి.. ఇప్పటికీ ఉమ్మడి నల్గొండ జిల్లాలో దాదాపుగా 1258 కి పైగా ప్రైవేటు పాఠశాలలు ఉండగా.. వచ్చే విద్యా సంవత్సరం కోసం మరికొన్ని విద్యాసంస్థలు అనుమతులు తెచ్చుకొని.. అనుమతి లేకుండా మరికొన్ని పాఠశాలలు విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకట్టుకోవడానికి అన్ని రకాల మార్గాలను వినియోగిస్తున్నారు. ఇప్పుడే అడ్మిషన్లు తీసుకుంటే డిస్కౌంట్లు అని ముట్టజెప్పుతున్నాయి. కొన్ని పాఠశాలలో నర్సరీ విద్యార్థులకు వసూలు చేసే ఫీజులు ఇంజనీరింగ్ విద్యార్థుల ఫీజులను దాటుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు. వీటిపై దృష్టి సారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**ఇప్పుడు అడ్మిషన్ తీసుకుంటే డిస్కౌంట్లు..**

'మేము ఇప్పుడు ఉన్న విద్యాసంస్థల కన్నా ఐదు, 10 రెట్లు ఎక్కువగా విద్యాబోధన చేస్తాం. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణలు ఇస్తాం. ఐఐటీ, తదితర పోటీ పరీక్షలకు సంబంధించి ఇప్పటి నుంచి శిక్షణ ఇస్తాం.. 'మీరు మీ పిల్లలను మా పాఠశాలల్లో చేర్పించండి. వారి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత మాది' అంటూ... రకరకాల ఆకర్షణీయమైన కరపత్రాలు వేయించి ప్రచారం చేస్తున్నారు.. దర్జాగా ఫ్లెక్సీలను వేసి ప్రచారాలు జోరుగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికే ఉన్న మరికొన్ని పాఠశాలలు.. మరింత మంది విద్యార్థులను చేర్చుకునేందుకు ఇప్పుడు అడ్మిషన్ తీసుకున్న వారికి పుస్తకాలు ఉచితంగా ఇస్తామంటూ కొందరు.. ట్యూషన్ ఫీజులో 30శాతం డిస్కౌంట్ ఇస్తామని మరికొందరు ప్రచారాలు సాగిస్తున్నారు. ప్రస్తుతం జిల్లా కేంద్రాలతో పాటు తాలూకా, కొన్ని మండల కేంద్రాల్లో ఈ వ్యవహారాలు సాగుతున్నాయి.

**ఉదయం ఐడి.. సాయంత్రం ప్రచారం...**

పాఠశాలల యాజమాన్యాలు ఉదయం విధులు నిర్వహించే ఉపాధ్యాయులు, సిబ్బందిచే సాయంత్రం కాగానే ప్రచారం కోసం తిప్పుతున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు పుట్టగొడుగుల్లా ప్రైవేట్ పాఠశాలలు పుట్టుకొస్తుండడంతో ఇప్పటికే విద్యాసంస్థలను నడిపిస్తున్న యాజమాన్యాలు వచ్చే విద్యా సంవత్సరం తమకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకుగాను ముందస్తు జాగ్రత్తలు పడుతున్నారు.

**వెలుస్తున్న కార్పొరేట్ పాఠశాలలు..**

**విద్యా వ్యాపారంగా మారిన 'కోదాడ'**

.జిల్లా వ్యాప్తంగా 250 ప్రైవేట్ పాఠశాలలు ఉంటే ఒక కోదాడ పట్టణంలో దాదాపుగా 58 పైగా ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. దీనిని బట్టి అర్థం చేసుకోవాలి వీధికొక పాఠశాల ఏర్పాటు అయిందని... వారు చేసే హంగామాలు అన్ని ఇన్ని కావు, రకరకాల ప్రచారాలతో తల్లిదండ్రులు, విద్యార్థులను తమ వైపు ఆకట్టుకోవడానికి ప్రచారాలు సాగిస్తున్నారు. వారు చేసే ప్రచారాలతో తల్లిదండ్రులు, విద్యార్థులు ఆ పాఠశాలల వైపు దృష్టి సారిస్తున్నారు.

**ఎత్తులకుపై ఎత్తులు...**

ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల మధ్య సహృద్భావ వాతావరణం ఉండాలి. ఒకరిని మించి మరొకరు ప్రచారం చేసుకోవడం తప్పుకాదు. కానీ ఒక పాఠశాలలో ఉన్న లొసుగులను మరొక పాఠశాల యాజమాన్యాలు ఎత్తిచూపుతూ లబ్ధి పొందే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇప్పటికే ఉన్న పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీతం. ఎక్కువగా ఇస్తామని ఇతర రాయితీలు కల్పిస్తామని చెబుతూ తమ వైపు తిప్పుకుంటున్నారు. వారితోనే ప్రచారాలు చేసుకుంటున్నారు..

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారి దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **08 ఏప్రిల్, 2025**న **స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1. లక్ష్మీ శ్రీనివాస్ డెవలపర్స్ ప్రతినిధిగా దాని భాగస్వామి ఎస్. శ్రీనివాస్ గౌడ్,** నివాసం: ఇం.నెం. 1-12-115/26/బి, సోమయ్య టవర్స్, ఎఎస్ రావు నగర్, ఇసిఐఎల్, హైదరాబాద్-500062, ఫోన్: 040-48523459. **2. ఎస్. శ్రీనివాస్ గౌడ్, తండ్రి లక్ష్మీపతి గౌడ్,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: కన్‌స్ట్రక్షన్ బిజినెస్, ఓ/ఒ. లక్ష్మీ శ్రీనివాస్ డెవలపర్స్, ఇసిఐఎల్, నివాసం: ఇం.నెం. 42-588/1, గ్రీన్ హిల్స్ కాలనీ, ఇసిఐఎల్, హైదరాబాద్-500062, ఫోన్: 9949994194. **3. ఎస్. లక్ష్మీ, భర్త శ్రీనివాస్ గౌడ్,** వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: కన్‌స్ట్రక్షన్ బిజినెస్, ఓ/ఒ. లక్ష్మీ శ్రీనివాస్ డెవలపర్స్, ఇసిఐఎల్, నివాసం: ఇం.నెం. 42-588/1, గ్రీన్ హిల్స్ కాలనీ, ఇసిఐఎల్, హైదరాబాద్-500062, ఫోన్: 9059993562. **4. అదుల వెంకటేష్ గౌడ్, తండ్రి నర్సింహా గౌడ్,** వయస్సు: 44 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 1-48, మెయిన్ రోడ్ యాపల్ల, మహబూబ్‌నగర్ జిల్లా-509401, ఫోన్: 9010903989. | **రూ. 94,76,448/-** (రూపాయలు తొంభై నాలుగు లక్షల డెబ్బై ఆరు వేల నాలుగు వందల నలభై ఎనిమిది మాత్రమే) |

**స్థిరాస్తి యొక్క వివరణ: SECU5TF2103310010 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి యజమాని పేరు: **ఎస్. శ్రీనివాస్ గౌడ్ తండ్రి లక్ష్మీపతి గౌడ్,** తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 24.04.2021, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 3703/2021, **మల్కాజ్‌గిరి** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. ఎస్ఆర్ఓ: మల్కాజ్‌గిరి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి మల్కాజ్‌గిరి సర్కిల్ క్రింద, మల్కాజ్‌గిరి మం॥, మౌలాలి గ్రా॥ వద్ద సర్వే నెం. 357/2 2వ భాగములో 275 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 229.9 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 37లో నిర్మించబడిన ఎంసిహెచ్ నెం. 42-588/1 (పిటిఐఎన్ నెం. 1171068946) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 30' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 36 (మదన్ మోహన్), **తూర్పు:** ప్లాట్ నెం. 42, **పడమర:** 25' వెడల్పు రోడ్డు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: మౌలాలి
తేది: 08.04.2025

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- 26న మెగా జాబ్ మేళా
- యువత సద్వినియం చేసుకోవాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**భూపాలపల్లి, ఏప్రిల్9 (నినాదం న్యూస్):** నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, జాబ్ మేళా నిర్వహించే టాస్క్ కంపెనీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి ఈ నెల 26 న నిర్వహించే మెగా జాబ్ మేళా కార్యక్రమ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో టాస్క్ కంపెనీ నిర్వహిస్తున్న జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. 700 కంపెనీలు పాల్గొంటున్న ఈ జాబ్ మేళాలో 10 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ నెల 26వ తేదీన నిర్వహించే జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఈ జాబ్ మేళా కార్యక్రమంపై గ్రామ గ్రామాన విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈనెల 26వ తేదీన జిల్లా కేంద్రం లోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే జాబ్ మేళాకు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరవుతారని తెల్పారు. క్యూ ఆర్ కోడ్ లో దరఖాస్తు ఉంటుందని విద్యార్హతలు ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. క్యూ ఆర్ కోడ్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోని వారు 26వ తేదీన నిర్వహించే జాబ్ మేళా స్టాళ్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు. 10 వతరగతి నుండి డిగ్రీలు, పిజీలు ఇతర పై చదువులు చదువుకున్న నిరుద్యోగ యువత కు గొప్ప అవకాశమని అన్నారు. మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో అవగాహన కల్పించాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. మందులు, ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమపై గ్రామ స్థాయిలో అధికారులు నిరుద్యోగ యువతను గుర్తించి వారి పూర్తి బయో డేటా నివేదిక తయారు చేయాలని తెలిపారు. అట్టి జాభితా మేరకు అర్హతలు బట్టి వారికి అవకాశాలు కల్పనకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. జాబ్ మేళా రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ పై యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ జాబ్ మేళాలో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొనేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అదే రోజున నియమక ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ నిరుద్యోగ ఈ జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెడు వ్యసనాలకు బానిస కాకుండా యువత కు ఈ జాబ్ మేళా ద్వారా ఉపాధి లభిస్తుందని తెలిపారు. దూరం అని కాకుండా ఎక్కడ అవకాశం వస్తే ఆ జిల్లాకు వెళ్లాలని, నేను కలెక్టర్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ ఉద్యోగం చేస్తున్నామని అన్నారు. యువతి ,యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ శాఖ ద్వారా కూడా పెద్ద ఎత్తున జాబ్ మేళా పై ప్రచారం కల్పిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కేటీపీఎస్ సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

కార్పొరేట్ కార్యాలయం : 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మర్‌జోన్ ఐటి పార్క్, టవర్-బి, ,1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లె రోడ్, పోరూర్, చెన్నై-600116, టి.ఎన్.

### స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన [(అనుబంధం-IV) (రూల్-8(1)]

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్),** ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ ద్వారా పూర్తి యాజమాన్య క్రింద) వద్ద తగువిధముగా నమోదైనది (ఇక ముందు **"SMHFC"**గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు (పేర్లు క్రింద తెలుపబడమైనది) జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు **స్వాధీనము** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే **"SMHFC"** వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) / హామీదారు(లు) పేరు రుణ ఖాతా నం. | సెక్యూర్డ్ ఆస్తుల (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | **LAN :- 616339211583462** 1. నందిపాటి వసుధ భర్త బచ్చు శ్రీనాథ్ 2. బచ్చు శ్రీనాథ్ తండ్రి బచ్చు లక్ష్మణ 3. శ్రీ విందు ప్రొప్రైటర్ | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బండ్లగూడ మండలం, బండ్లగూడ ఖల్సా గ్రామంలో గల సర్వే నెం.166 (ఇప్పుడు వార్డు నెం.18 మరియు బ్లాక్ నెం.13గా)లో 99 చ.గ.లు లేదా 82.77 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణం గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన మున్సిపల్ నెం.8-1-131 (పాత), 8-1-131/ఎఫ్ (కొత్త) ఇంటి యావత్తు. సరిహద్దులు : తూర్పు : రోడ్, దక్షిణం : రోడ్, పడమర : టి. సురేందర్ యాదవ్ పోర్షన్, ఉత్తరం : రోడ్. | 18.01.2025 రూ.49,89,048.43 (రూపాయలు నలభై తొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల నలభై ఎనిమిది మరియు పైసలు నలభై మూడు మాత్రమే) వడ్డీతో. | 08.04.2025 |
| 2 | **LAN :- 605607510269408** 1. కొండపల్లి వెంకటేశ్వర్లు (దరఖాస్తుదారు) తండ్రి కొండపల్లి గోపయ్య 2. కొండపల్లి నిర్మల (సహ-దరఖాస్తుదారు) భర్త కొండపల్లి వెంకటేశ్వర్లు 3. దివ్య కిరాణం (సహ- దరఖాస్తుదారు) ప్రొప్రైటర్ కొండపల్లి వెంకటేశ్వర్లు | వెంకటాపురం గ్రామం, ఇం.నెం.2-42లో 242 చ.గ.లు లేదా 202.33 చ.మీ.ల విస్తీర్ణం కలిగి ఎసిసి ఫ్లింత్ ఏరియా 108 చ.గ.లు మరియు ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా 312 చ.అ.లు ఖాళీ స్థలంతో కవర్ చేసిన ఆర్‌సిసి రూఫ్ కట్టడం గల ఇంటి ఆస్తి యావత్తు. సరిహద్దులు : తూర్పు : కొండపల్లి శ్రీనివాస్ ఖాళీ స్థలం, దక్షిణం : కొండపల్లి భద్రమ్మ ఇల్లు, పడమర : నెక్కొండ నుండి కేసముద్రానికి పిడబ్ల్యుడి ఆర్ & బి రోడ్, ఉత్తరం : కొండపల్లి రవీందర్ ఇల్లు. | 18.01.2025 09.01.2025 నాటికి రూ.10,54,331.8 (రూపాయలు పది లక్షల యాభై నాలుగు వేల మూడు వందల ముప్పై ఒక్కటి మరియు పైసలు ఎనిమిది మాత్రమే) వడ్డీతో. | 09.04.2025 |

ప్రదేశం: హైదరాబాద్/ రంగారెడ్డి జిల్లా, తెలంగాణ
తేది : 08.04.2025/09.04.2025

సం/-
అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

# దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

- ఎమ్మెల్యే గండ్రకు తెలంగాణ జేఏసీ ఉద్యోగుల వినతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న 57 సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగ జేఏసీ నాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల ,కార్మిక,పెన్షనర్ల జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 57 సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను టీజీ- జేఏసీ చైర్మన్ బూరుగు రవి అధ్యక్షతన నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలోని 15 లక్షల ఉద్యోగుల సంబంధించి 257 ఉద్యోగ సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల ,కార్మికుల పెన్షనర్స్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న తీర్మాణాల నిర్ణయం మేరకు 33 జిల్లాలలో ప్రజాప్రతినిధులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన 57 పెండింగ్ లో ఉన్నసమస్యలను పరిష్కరించేలా వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వినతి పత్రంలో కోరారు. గతంలో జేఏసీ రాష్ట్రస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి మార్చి నెలాఖరు తర్వాత అన్ని ఆర్థికపరమైన ఆర్థికేతర అంశాలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన నేపథ్యంలో తక్షణమే సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. సమస్యలపై పోరాటమే నేపథ్యంగా ఏర్పాటైన జెఎసి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో సదస్సులను ఏర్పాటు చేయడం జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను చేపట్టడంతో పాటు రాష్ట్రస్థాయిలో ఉద్యోగులతో సదస్సును ఏర్పాటు చేసి చివరిగా రాష్ట్రస్థాయిలో మహాధర్నాకు కూడా కార్యాచరణ ప్రకటిస్తు ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి, మంత్రివర్గం దృష్టికి తీసుకెళ్లాలని రాష్ట్ర జేఏసీ పిలుపునిచ్చిన నేపథ్యంలో భూపాలపల్లి నూతన జేఏసీ చైర్మన్ గా ఎన్నికైన బూరుగు రవి ,సెక్రెటరీ జనరల్ శైలజ, అడిషనల్ సెక్రెటరీ జనరల్ రేగురి సుబాకర్ రెడ్డి , దశరథ్ నేతృత్వంలోని ఎమ్మెల్యేకు 57 సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జేఏసీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కూలర్ పేలి ఆస్తినష్టం

- మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది
- ఊపిరి పీల్చుకున్న కుటుంబ సభ్యులు



**కొడంగల్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్) :** షార్ట్ సర్క్యూట్ తో కూలర్ దగ్ధ మై అగ్ని ప్రమాదం సంభవించి ఆరు లక్షలు ఆస్తి నష్టం జరిగిన ప్రమాద ఘటన బొంరాస్ పేట్ మండలం లోని తుంకి మెట్ల గ్రామం లో చోటు చేసుకుంది.తుంకిమెట్ల గ్రామానికి చెందిన సఫీయా బేగం వేసవి తాపం తట్టు కోలేక బుధవారం మధ్యహ్నం తన ఇంట్లో ఉన్న కూలర్ పెట్టుకుంది.మధ్యాహ్నం 3 గంటలకు షార్ట్ సర్క్యూట్ తో కూలర్ లో మంటలు చెలరేగి ఇల్లంతా వ్యాపించాయి.భయాందోళనలకు గురైన బాధిత కుటుంబ సభ్యులు భయపడి ఇంట్లో నుంచి బయటకు పరుగులు తీశారు.పరిస్థితి ని పసిగట్టిన ఇరుగు పొరుగు వారు ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చెసే ప్రయత్నం చేశారు.కొడంగల్ లోని అగ్ని మాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడం తో హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది అతి కష్టంతో మంటలను అదుపులోకి తెచ్చారు.జరిగిన అగ్ని ప్రమాదం లో కూలర్ ఉన్న గది పూర్తిగా తగులబడగా మరో రెండు గదులు పాక్షికంగా దెబ్బతిన్నాయి.మూడు లక్షల నగదు మూడు తులాల బంగారం తో పాటు విలువైన వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యాయనీ బాధితురాలు బోరున విలపించింది.దాదాపు ఆరు లక్షల వరకు ఆస్థి నష్టం సంభవించిందని పేదవారైన తమను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని బాదితులు విజ్ఞప్తి చేశారు.వేసవి కాలం కావడం తో తరుచు అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందనీ అందుకు అందరూ అప్రమత్తంగా ఉంటూ ఆస్తి ప్రాణ నష్టాలు జరుగ కుండా కాపాడుకోవాలని అగ్నిమాపక సిబ్బంది మండల ప్రజలకు సూచనలు

# మరో ఆడబిడ్డకు నగదు డిపాజిట్

- మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు
- మన ఊరు మహా లక్ష్మీ కార్యక్రమం నిజంగా అభినందనీయం
- అనంతగిరి తహసీ ల్దార్ హిమబిందు



**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్9 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో నూతన సంవత్సరం కానుకగా గ్రామంలో ఆడపిల్ల జన్మిస్తే మన ఊరు మహాలక్ష్మి కార్యక్రమం లో భాగంగా ఎంతోకొంత నగదును ఆడబిడ్డ తల్లిదండ్రుల తల్లి పేరుమీద పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ ఓపెన్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు... గ్రామస్తులు. దానిలో భాగంగా బుధవారం రెండో ఆడబిడ్డ గౌరారపు కోటేష్ ,సునీత దంపతుల కుమార్తె గౌరారపు లోక్ష్య కు సంబంధించిన 18,464 రూపాయలను పోస్ట్ ఆఫీస్ లో జమ చేశారు.పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్ ను అనంతగిరి ఎమ్మార్వో హిమబిందు పాప తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ... గొండ్రియల గ్రామంలో ఆడపిల్లగా పుట్టటం అదృష్టంగా భావించి, ఆడపిల్లకు మంచి భవిష్యత్తును అందజేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం నిజంగా అభినందనీయమన్నారు. పాపకు తల్లిదండ్రుల ఆశీర్వాదంతో పాటు గ్రామం మొత్తం ఆశీర్వదించడం చాలా గొప్ప పరిణామాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మన ఊరు మహాలక్ష్మి వాలంటీర్లు, గ్రామ పెద్దలు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా రాజీనామ చేయాలి

- హబ్సిగూడలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో
- యువజన కాంగ్రెస్ నాయకులు




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్9 (నినాదం న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ అధిష్టానం పిలుపుతో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపు మేరకు డివిజన్ ఇంచార్జి పసునూరి ప్రకాశ్ రెడ్డి, హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు హబ్సిగూడా డివిజన్ , కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో. ర్యాలీ జరిగింది. హబ్సిగూడా డివిజన్ గాంధీ గిరిజన బస్తి మరియు శోభన నగర్ లలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లోహబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సుధాకర్ రెడ్డి గారు, ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్, హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ధర్మేందర్ నాయక్ (ధర్మ) చింతల బాబు రావు, మురళీ కృష్ణ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, రాజన్న గారు,జవీద్ గారు, సాయి, షేక్ షబ్బీర్,బాబు, గంగాధర్, అఖిల్ సుమన్ నాయక్, లక్ష్మీనారాయణ, జయత, లలితా , కమలమ్మ,, సుగుణ లలిత తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీలు..పన్నుల్లో హేతుబద్ధత ఉండాలి !

సంపాదకీయం

ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధానం కారణంగా కొంత వెసులబాటు కలుగుతోంది. అయితే ఇది మరింతగా ప్రజలరు ఆదుకునేలా ఉండాలి. వడ్డీరేట్లు ప్రజలకు, వ్యాపారులకు, ఉద్యోగులకు అనువుగా ఉండాలి. వారు భరించేవిగా ఉండాలి. పన్నులు కూడా హేతుబద్ధంగా ఉండాలి. విపరీతంగా పన్నులు, వడ్డీలు వసూలు చేస్తే ప్రజలు భరించలేరని గుర్తించాలి. స్వయం ఉపాధి పొందే వారికి,చవువుకునే వారికి ఉపయుక్తంగా ఉండాలి. డబ్బు వినిమయం, వస్తు కొనుగోళ్లకు అవినాభావ సంబంధం ఉంది. డబ్బు మార్కెట్లో చలామణి అవుతూనే వస్తూత్పత్తి అన్నది ప్రజలకు చేరాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా పరపతి విధానం ఉండాలి. అది ఇల్లు కావు, ఇతర పదార్థాలు కావచ్చు. అలాగే పెట్రో ధరలు, గ్యాస్ ధరలు కూడా ప్రజల కొనుగోలు శక్తికి మించి ఉండరాదు. ఇవి వస్తువుల ధరలు కూడా నియంత్రిస్తుంటాయి. వీటి ధరల ఆధారంగానే మార్కెట్లో వస్తువుల ధరలు పెరుగుతాయి. ఇవి బ్యాలెన్స్ చేయడం అన్నది ప్రభుత్వం నడిపిస్తున్న వారికి అవసరం. అదేపనిగా ఉచిత పథకాల కారణంగా సమాజంలో పనిచేసే వారు తగ్గిపోతున్నారు. తినికూర్చునే వారు పెరుగు తున్నారు. దీంతో వస్తూత్పత్తి కూడా తగ్గుతుంది. ఇది కూడా గమనినించాల్సి ఉంది.ఇకపోతే ధర పెరిగినంత మాత్రాన పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించ లేము. కనుక వాటికోసం మనం వెచ్చించే మొత్తం పెరిగింది. ఐతే కార్మికుల, ఉద్యోగుల వేతనాలు మొత్తం మాత్రం పెరగడంలేదు. దీంతో మనం ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించివేస్తున్నాం. ఇతర సరుకుల వినియోగం ఎప్పుడైతే తగ్గిందో, ఆ మేరకు ఆయా రంగాలలో మాంద్యం ఏర్పడుతుంది. దీనిని నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. కాని అలా జరగడం లేదు. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడల్లా వాటిమీద వసూలు చేసే పన్నుల మొత్తం కూడా పెరుగుతోంది. ప్రస్తుత సంక్షోభాన్ని నివారించాలంటే ప్రజల కొనుగోలుశక్తిని పెంచే మార్గాలు అన్వేషించాలి. ఉపాధికల్పన మార్గాలను అన్వేషించాలి. కనీసం పెట్రో ఉత్పత్తుల మీద పన్నులను పెంచడం తగ్గిస్తే ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. అప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకోగలరు. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్రో ధరల పెరుగుదల వలన అదనపు ఆదాయం సమకూరుతోంది. ఆవిధంగా వచ్చిన అదనపు ఆదాయాన్ని ఉపాధి కల్పన వంటి రంగాలకు ఖర్చు చేయడం బదులు, కార్పొరేట్లకు మరిన్ని రాయితీల్విడానికో, వారి బకాయిలను మాఫీ చేయడానికో వినియోగిస్తోంది. అలాగే మరిన్ని ఉచిత పథకాలకు వెచ్చిస్తున్నారు. వాస్తవానికి మన దేశంలో పెట్రోలు ధరలో 45.5 శాతం, డీజిల్ ధరలో 39.8 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులకే పోతుంది. పన్ను రూపంలో వసూలు చేసేదానిలో కేంద్రం రాష్ట్రాలతో భాగం పంచుకోవాలి. అందుచేత మోడీ ప్రభుత్వం నేరుగా పన్ను రూపంలో కాకుండా స్పెషల్ డ్యూటీ, రోడ్ సెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ వంటి పేర్లతో వసూలు చేస్తోంది. తరచూ ఆర్థిక మాంద్యం ఏర్పడడం వల్ల సరుకుల వినిమయం తగ్గిపోతుంది. అదే విధంగా ద్రవ్యోల్బణం పెరుగుతూ వుంటుంది. మన రూపాయి విలువ పడిపోయినా, సరుకుల ధరలు పెరిగినా అది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. వీటికి తోడు మన దేశ వార్షిక జిడిపి వృద్ధి రేటు ముందు అంచనా వేసినట్టుగా ఉండడం లేదని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ట్రంప్ విధానాలు, పాలస్తీనా,ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద ప్రభావం చూపనున్నాయని అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి ఆర్థి దుస్థితికి తాజా ఉదాహరణాలు. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. ఐతే మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెట్టివేస్తున్నారు. ఇకపోతే పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడం వలన దాని ప్రభావం రవాణా రంగం మీద పడుతుంది. దాని కారణంగా ఇతర సరుకుల ధరలు కూడా పెరుగుతాయి. ఇవన్నీ కలిసి ద్రవ్యోల్బణం పెరుగుతుంది. దీని పర్యవసానంగా శ్రామిక ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. దానివలన సరుకుల వినియోగం తగ్గిపోతుంది. మార్కెట్ లోని సరుకులు చెల్లుబాటు కావు. అందువలన ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. ఇకపోతే మనదగ్గర పంటలు బాగానే పండుతున్నాయి. మిర్చి, పప్పు ధాన్యాలు విపరీతంగా పండుతున్నాయి. వరి లెక్కకు మించి పండిస్తున్నారు. అయితే ఈ ధరలు ప్రజలకు చేరడం లేదు. తాజాగా ఆక్వా రైతులు ట్రంప్ దెబ్బకు విలవిల్లాడుతున్నారు.

# అసమాన ప్రతిభాశాలి యజ్ఞేశ్వర చింతామణి

**ఏప్రిల్ 10... సర్ వై.చింతామణి జయంతి**

చిర్రావూరి యజ్ఞేశ్వర చింతామణి. ఈ పేరు చాలా మందికి తెలియనిది. నేటి జర్నలిస్టులు గాని, రాజకీయ నాయకులు గానీ చింతామణి గురించి ఎక్కువగా విని ఉండక పోవచ్చు. ఆయన ఒక తెలుగువాడిగా పుట్టడం తెలుగు వారందరికీ గర్వ కారణం. చదువులో రాణించలేక పోయినా, ఆంగ్ల భాషలలో విశ్వవిద్యాలయ పట్టా లేకున్నా, పుట్టిన గడ్డను వదిలి, నిండా 18ఏళ్లు నిండకుండానే, ఒక ఆంగ్ల పత్రిక కు సంపాదకుడుగా కాగలిగి, దాదాపు మూడు దశాబ్దాల కాలం అదీ ఇంగ్లీషు వారి పరిపాలనా సమయంలో ముఖ్య సంపాదకత్వ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన అసమాన ప్రతిభాశాలి చింతామణి. చిర్రావూరు యజ్ఞేశ్వర చింతామణి 1880 – 1941) పోప్ ఆఫ్ ఇండియన్ జర్నలిజంగా పేరుపొందిన ప్రసిద్ధ పాత్రికేయులు, ఉదారవాద రాజకీయ నాయకులు. అలహాబాదు నుండి వెలువడిన లీడర్ అనే ఆంగ్ల పత్రికకు 1909 నుండి 1934 వరకు మూడు దశాబ్దాలపాటు సంపాదకత్వం వహించారు. ఈయన ఇండియన్ హెరాల్డ్, స్టాండర్డ్ పత్రికలను కూడా వ్యవస్థీకరించారు.1880 ఏప్రిల్ 10న తెలుగు నూతన సంవత్సరాది నాడు చింతామణి జన్మించారు. విజయనగరం ఆస్థానంలో రాజపురోహితులు. ఆయన తండ్రి చిర్రావూరు రామసోమయాజులు, వేదపండితుడు, విజయనగరం సంస్థానంలో మహారాజా విజయరామ గజపతిరాజుకు రాజగురువు. తాతలు, తండ్రుల లానే చింతామణి కూడా పురోహితులు అవుతారని అందరూ అనుకున్నారు. యజ్ఞేశ్వర చింతామణికి 10 యేటనే వివాహమైనది. చింతామణి అనారోగ్యం వల్ల,



మాతృవియోగం వల్ల ఎఫ్.ఏ పరీక్షలో ఉత్తీర్ణుడు కాలేక పోయారు. అయితే, యువరాజా సూచనతో, విజయనగరం మహారాజా కాలేజ్‌లో ఇంగ్లీషు చదువు కోసం వెళ్ళినా, చింతామణి విశాఖలో స్థానిక రాజకీయ వ్యక్తులతో తిరగటం ప్రారంభించారు. విశ్వవిద్యాలయాల నుండి పట్టాలు పొందలేక పోయాయినా, అసమానమైన ఆంగ్లభాషా పాండిత్యాన్ని సంపాదించారు. చదువుకొనే రోజుల్లోనే పత్రికలకు వ్యాసాలు రాశారు చింతామణి. స్వయంకృషితో పట్టు సాధించి, అనేక సభలలో ఉపన్యాసాలను ఇచ్చేవారు. పత్రికా రచనపై ఆయనకు ఆసక్తి మెండుగా ఉండేది. ప్రారంభ దశలో "తెలుగు హార్స్" అనే పత్రికకు సంపాదకుడిగా ఉన్నారు. ఈయన వ్రాసే వ్యాసాలు వైజాగ్ స్పెక్టేటర్ పత్రికలో అచ్చు అవటం ప్రారంభమైంది. ఆ తర్వాత కొంతకాలానికే 18 యేళ్ల వయసులోనే వైజాగ్ స్పెక్టేటర్ పత్రికకు సంపాదకత్వం వహించే అవకాశం లభించింది. అప్పట్లో 30 రూపాయలు జీతం ఇచ్చారు. ఆ తరువాత చింతామణి ఆ పత్రికను 300 రూపాయలకు కొని, తనతో పాటు వైజాగ్ స్పెక్టేటర్ పత్రికను విజయనగరానికి తీసుకొచ్చారు. తర్వాత ఆ వారపత్రికకు "ఇండియన్ హెరాల్డ్" అని నామకరణం చేశారు. ఆ తర్వాత ఈ విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకుంటూ చింతామణీ "నేను కేవలం సంపాదకుడినే కాదు, ఫోర్మెన్, ప్రూఫ్ రీడర్, విలేఖరి, ఉపసంపాదకుడు, యజమాని అన్నీ నేనే" అని వివరించారు. పత్రిక బాగా ప్రాచుర్యం పొందినా ఆర్థిక ఇబ్బందుల వల్ల రెండు సంవత్సరాలలో దాన్ని మూసివేయవలసి వచ్చింది. ఆ సమయంలోనే చింతామణి భార్య మృతి చెందగా, మద్రాసుకు మకాం మార్చి, కొంతకాలం యునైటెడ్ ఇండియా అనే వారపత్రికలోను, ఆ తర్వాత జి. సుబ్రమణ్యం అయ్యర్ సంపాదకత్వంలో వెలువడుతున్న "మద్రాస్ స్టాండర్డ్" దినపత్రికలో ఒక సంవత్సరం పాటు పనిచేశారు. 1903లో నాగేంద్రనాథ్ గుప్తా ప్రారంభించిన "ఇండియన్ పీపుల్" పత్రికకు సంపాదకత్వం వహించడానికి అలహాబాదు మకాం మార్చారు. 1909 అక్టోబరులో మదన్ మోహన్ మాలవ్యా, తేజ్ బహద్దర్ సప్రూ వంటి మితవాద కాంగ్రెస్ నాయకులు "లీడర్" అనే ఆంగ్ల దినపత్రికను ప్రారంభించారు. "ఇండియన్ పీపుల్" పత్రిక "లీడర్" పత్రికలో కలిసి పోయింది. చింతామణి లీడర్ పత్రిక సంపాదకత్వ బాధ్యతను స్వీకరించారు. చింతామణి నిష్పక్షపాతమైన విమర్శకుడిగా పేరు గడించారు. ఈ పత్రికలోని సంపాదకీయాలు ఇతడికి మంచి పేరు ప్రతిష్ఠలను తెచ్చిపెట్టగా, 1916 వరకు లీడర్ పత్రికా సంపాదకుడిగా ఉన్నారు. 1927నుండి మళ్లీ లీడర్ పత్రికకు సంపాదకునిగా వ్యవహరించారు. పత్రికా రంగంతో పాటు రాజకీయాలపై కూడా ఆసక్తి ఉంది. 20 సంవత్సరాలు కూడా నిండని వయసులో 1900 సంవత్సరం చివరలో లాహోరులో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు హాజరయ్యేందుకు ప్రయాణ ఖర్చులకు డబ్బు లేకపోతే అప్పు చేసి వెళ్లారు. ఆ సమావేశాలలో అనేక విషయాలపై ఆయన చేసిన గంభీరమైన ఉపన్యాసాలు. సురేంద్రనాథ్ బెనర్జీ, భూపేంద్రనాథ్ బోస్ వంటి కాంగ్రెస్ నాయకుల ప్రశంసా పాత్రాలు అయినాయి. "హిందూ" పత్రిక ఆ ఉపన్యాసాలను ప్రశంసించింది. 1916లో తిరిగి 1927లోనూ ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనమండలి సభ్యులుగా ఎన్నికైనారు.1921–23 మధ్య అప్పటి యునైటెడ్ ప్రావిన్సెస్ (నేటి ఉత్తర ప్రదేశ్) కు విద్య, పరిశ్రమల శాఖల మంత్రిగా పనిచేశారు. 1930–31లో లండన్‌లో జరిగిన మొదటి రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రతినిధిగా హాజరైనారు.కాంగ్రెస్ వాదిగా రాజకీయాలలో పాల్గొని, గాంధీ సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన ఉద్యమాలతో విభేదించి, మితవాదిగా పంథా మార్చు కున్నారు. అయినా గాంధీ, నెహ్రూతో సహా నాటి నేతలంతా చింతామణిని అభిమానించేవారు.బ్రిటీషు ప్రభుత్వం ఆయనకు 1939లో సర్ బిరుదునిచ్చి సత్కరించింది. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటు (ఎల్.ఎల్.డి)ప్రదానం చేసింది. అలహాబాద్ విశ్వవిద్యాలయం డి.లిట్. గౌరవ పట్టాను ఇచ్చింది.తెలుగు తేజాన్ని, రాజకీయ పరిజ్ఞానాన్ని భారతదేశ మంతటా చాటిన చింతామణి 1941, జూలై 1 న తన 62వ యేట మరణించారు.

# సహజ సురక్షిత వైద్యం హోమియో

**ఏప్రిల్ 10... ప్రపంచ హోమియోపతి దినోత్సవం**


హోమియోపతి వ్యవస్థాపకుడు డాక్టర్ హనీమాన్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆయన జన్మించిన ఏప్రిల్ 10 న ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని జరుపు కుంటారు. హోమియోపతి గురించి అవగాహన పెంచడానికి, హోమియోపతికి ప్రాప్యతను మెరుగు పరచడానికి దీనిని జరుపుకుంటారు. డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హనీమాన్ ఏప్రిల్ 10, 1755వ సంవత్సరంలో ఫ్రాన్స్‌లోని పారిస్‌లో జన్మించాడు. ఆయన హోమియోపతి, మానవ ఫార్మకాలజీ పితామహుడు, నానోమెడిసిన్ సృష్టికర్త. గొప్ప శాస్త్రవేత్త. ఈ సంవత్సరం 2021 హనీమాన్ 266 వ పుట్టినరోజు అవుతుంది. ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని డాక్టర్ హనీమాన్ పుట్టిన జ్ఞాపకార్థం




జరుపు కుంటారు. హోమియోపతిని మరింత అభివృద్ధి చేయడానికి సవాళ్లు, భవిష్యత్తు వ్యూహాలను అర్థం చేసుకోవడానికి జరుపు కుంటారు. నేడు ప్రపంచం లోని వందకు పైగా దేశాలలో హోమియోపతి వైద్య పద్ధతిని అనుసరిస్తున్నారు. హోమియోపతి రంగంలో ప్రపంచం లోనే అగ్రస్థానంలో ఉన్న దేశం భారత దేశం.మలేరియా వ్యాధి నివారణకు సింకోన బెరడుతో చేసిన మందు వాడుతారని తెలుసుకున్న హనీమన్ ఆ బెరడు మలేరియాను ఏ విధంగా నివారిస్తుందో తెల్సుకోవాలను కున్నాడు. అందుకోసం సింకోనా బెరడుతో కషాయం తయారు చేసుకొని తనమీద తన స్నేహితులమీద ప్రయోగాలు జరిపి, ఏ ఔషదమైతే ఆరోగ్యవంతునిలో ఒక వ్యాధి లక్షణాలను కలుగజేస్తుందో ఆ లక్షణాలున్న వ్యాధికి ఆ ఔషదం ఇచ్చినప్పుడు వ్యాధి నయమవుతుందని తెలుసు కున్నాడు. తన ప్రయోగ ఫలితాలను గురించి 1976లో లాన్సెట్ జర్నల్‌లో ప్రచురించడంతో పాటు, ఈ నూతన వైద్య విధానికి హోమియోపతి గా నామకరణం చేశాడు.హోమియోపతి అనేది గ్రీకు పదాల హోమియో నుండి ఉద్భవించింది. హోమియో అంటే సారూప్యత మరియు పాథోస్, అంటే బాధ లేదా వ్యాధి. ఒక పదార్థం ఏ బాధని కలిగిస్తుందో ఆ బాధని నివారించటానికి అదే పదార్థాన్ని మందుగా వాడాలి అన్నది హోమియోపతి మూల సూత్రం. సారూప్య లక్షణ వైద్యం. హోమియోపతి నేడు పాటిస్తున్న అత్యంత ఆధునిక వైద్య విధానం, మరియు ఇది వ్యాధి యొక్క మూల కారణాన్ని పరిష్కరించడం ద్వారా రోగులకు లోపలి నుండి చికిత్స చేయగలదు. హోమియో పతి మందులు బాహ్య లక్షణాలను అదుపులో పెట్టటానికి ప్రయత్నించవు.

# దేశీయంగా సంస్కరణలకు ఇదే సమయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్9(నినాదం న్యూస్):** ప్రస్తుతం అమెరికా–చైనా మధ్య తీవ్రస్థాయిలో జరుగుతున్న వాణిజ్యయుద్ధం భారత్‌కు మంచి అవకాశాలు సృష్టిస్తుందని ప్రముఖ ఆర్థికవేత్త, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు తలపడినప్పుడు వాణిజ్యంలో కొంత అస్థిరత ఉంటుందని చెప్పారు. ఈ సమయంలో భారత్ సరైన నిర్ణయాలు తీసుకొంటే లబ్ధి పొందుతుందన్నారు. అయితే ట్రంప్ నిర్ణయాలతో అమెరికా సెల్ఫ్‌గోల్ చేసుకొందని రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. భారత్ చురుగ్గా వ్యవహరించి పెట్టుబడులు పెరిగేలా.. ఎగుమతులకు ప్రోత్సాహం లభించేలా అమెరికాతో వాణిజ్య చర్చలు జరపాలని అన్నారు. భారత్ ఇప్పుడు ఒక్క అమెరికాపైనే కాకుండా .. టారిఫ్‌ల విధానాన్నే పూర్తిగా సరళీకరించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. భారత్ ఇప్పుడు ఆర్థిక రక్షణాత్మక వైఖరి నుంచి దూరంగా జరిగి.. వాణిజ్య, పెట్టుబడుల వాతావరణాన్ని సంస్కరించాల్సిన అవసరం ఉందని రాజన్ అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితులను అవకాశాలుగా భావించి భారత్ నిర్ణయం



తీసుకోవాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించేలా దేశీయంగా సంస్కరణలను చేపట్టాలని చెప్పారు. తూర్పు, ఉత్తర దేశాలతోపాటు– ఆర్సీఈపీ, ఆసియాన్ వంటి గ్రూపులు, చైనా, జపాన్ వంటి దేశాలతో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోవాలన్నారు. బీజింగ్‌తో న్యూఢిల్లీ వాణిజ్య లోటు– ఉన్నా.. బ్యాలెన్స్‌గా వ్యవహరించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ట్రంప్ నిర్ణయాలు స్వల్పకాలానికి అమెరికాకు సెల్ఫ్‌గోల్‌లా పనిచేస్తాయని రాజన్ హెచ్చరించారు. ఆ దేశంలో నిరుద్యోగిత, ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టి.. ఫెడ్ వడ్డీరేట్లు– తగ్గించేందుకు సౌకర్యవంతంగా ఉన్న సమయంలో.. సొంత ఆర్థికవ్యవస్థనే ఆయన పట్టాలు తప్పిస్తున్నారన్నారు. అమెరికాకు ఎగుమతులు చేయడంపై ఆధారపడిన వియత్నాం వంటి దేశాలు ఈ నిర్ణయాలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయని చెప్పారు. వీటితో పోలిస్తే భారత్‌పై టారిఫ్‌ల ప్రభావం పరిమితిగా ఉంటుందని చెప్పారు. మన జీడీపీతో పోలిస్తే ఎగుమతులు తక్కువగా ఉండటమే ఇందుకు కారణమని రాజన్ అభిప్రాయపడ్డారు. మన వృద్ధిరేటు పైనా పెద్దగా ప్రతికూల ప్రభావం ఉండదన్నారు. ట్రంప్ టారిఫ్‌ల దెబ్బను తప్పించుకోవడానికి చైనా నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకొన్న కంపెనీలకు భారత్ ఓ ఆకర్షణీయమైన ప్రదేశమని రాజన్ వెల్లడించారు. మనం సరైన నిర్ణయాలు తీసుకొంటే.. అమెరికా తక్కువ టారిఫ్‌లు విధించిన దేశాల్లో భారత్ ఉండటం, దేశీయంగా ఉన్న బలమైన మార్కెట్ వంటి భారీగా పెట్టు–బడులను తీసుకొచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించే నిర్ణయాలు తీసుకోవడంతోపాటు–.. పన్ను చట్టాలను మరింత సరళీకరించాలి.భారత్‌కు సేవారంగ ఎగుమతులకు మాత్రం టారిఫ్‌ల సెగ తాకలేదని చెప్పాలని రాజన్ వివరించారు. ఇటీ–వల కాలంలో దేశంలో సేవారంగ ఎగుమతులు తయారీ రంగాన్ని దాటేశాయన్నారు. ఇక అమెరికా టారిఫ్‌లు భారత్‌లో ద్రవ్యోల్బణ నియంత్రణకు కూడా ఉపయోగపడే అవకాశాలున్నాయని చెప్పారు. భారత ఎగుమతులు తూర్పు ఆసియా వంటి మార్కెట్ల వైపు చూస్తాయని.. అదే సమయంలో దేశీయ మార్కెట్లు– కూడా వాటిని ఆకర్షిస్తాయని చెప్పారు. ఇక చైనా ఉత్పత్తులకు అమెరికాలో ప్రవేశం కష్టం కావడంతో.. భారత్ వైపు మళ్లే అవకాశం ఉన్నట్లు– వెల్లడించారు. ఇక టారిఫ్‌లు ఇలానే కొనసాగితే మాత్రం ప్రపంచంలో ఆర్థిక మాంద్యం ఏర్పడే ప్రమాదం ఉందని రాజన్ అంచనా వేశారు.

# కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ

**ముంబై,ఏప్రిల్9(నినాదం న్యూస్):** విశ్లేషకుల అంచనా లను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజరు మల్హోత్రా బుధవారం వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొ చ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు– తగ్గించిన సంగతి తెలిసిందే. ద్రవ్య పరపతి విధాన సవిరీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజరు మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు– తగ్గించినట్లు– ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు– తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటును 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు– ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు. తగ్గింపు నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆవెరీదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మరాలని కమిటీ




నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించ నున్నాయి. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించొచ్చని కూడా గవర్నర్ అభిప్రాయపడ్డారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. తయారీ రంగం పునరుద్ధరిస్తున్న సంకేతాలు కన్పిస్తున్నాయి. 2025–26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు– 6.5శాతంగా నవెరీదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నవెరీదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.6శాతం, 6.3శాతం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో 2025–26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4శాతానికి దిగి రావొచ్చని అంచనా. త్రైమాసికాల వారీగా 3.6శాతం, 3.9శాతం, 3.8శాతం, 4.4శాతం నవెరీదయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ 4వ తేదీ నాటికి విదేశీ నిల్వలు 676 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వీటితో రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఇకపోతే బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి నిబంధనలు కఠినతరం కానున్నాయి. దీనికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని రిజర్వ్ బ్యాంక ఆఫ్ ఇండియా ప్రకటించింది. దీంతో ముత్తూట్ ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వంటి రుణ జారీ సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి. బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం ఇటీవల విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అడ్డుకొనేందుకు ఆర్‌బీఐ చర్యలకు సిద్ధమవుతోందని కొన్నిరోజుల క్రితమే వార్తలు వచ్చాయి. దీనిపై ఆర్‌బీఐ తాజాగా స్పందించింది. వివిధ రకాల నియంత్రణ సంస్థలు అనుసరిస్తున్న మార్గదర్శకాలను సమన్వయం చేయడంతో పాటు, సాధ్యమైనంత వరకు రిస్క్ తగ్గించేందుకు త్వరలో సమగ్ర నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొంది. ఎంపీసీ సమావేశ వివరాల వెల్లడి సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజరు మల్హోత్రా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్‌బీఐ ప్రకటనతో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు ఇంట్రాడేలో 10 శాతం మేర పతనం అయ్యాయి. బీఎస్ఈలో ఆ కంపెనీ షేర్లు రూ.2063కు చేరాయి. ఐఐఎఫ్ఎల్ షేర్లు సైతం 8 శాతం మేర క్షీణించాయి. మణప్పురం షేర్లు 3 శాతం, చోళమండలం షేర్లు 4.7 శాతం మేర పడ్డాయి. ముత్తూట్ ఫైనాన్స్ జారీ చేసే రుణాల్లో 98 శాతం వరకు బంగారం తాకట్టుగా పెట్టుకుని ఇచ్చేవే అధికం కావడంతో ఆ కంపెనీ షేర్లు ఎక్కువగా ప్రభావితం అయ్యాయి. మణప్పురం 50 శాతం, ఐఐఎఫ్ఎల్ 21 శాతం చొప్పున మొత్తం రుణాల్లో వాటాను కలిగిఉన్నాయి. రుణాల జారీ విషయంలో ఆర్థిక సంస్థలేవీ ఒకేతరహా విధానాలు పాటించడం లేదని ఆర్‌బీఐ గుర్తించింది. బంగారం తాకట్టు రుణాల జారీ నుంచి ఆ నగదు వినియోగం, వేలం వరకు ఇలా ప్రతి దానికీ విధివిధానాలను ఖరారు చేసే అవకాశం ఉంది.

## ట్రంప్ నిర్ణయాలతో మార్కెట్లపై ప్రభావం

- టంప్ సుంకాలపై చైనా ఎదురుదాడి
- ప్రతీకార సుంకాలతో బదులు తీర్చుకున్న డ్రాగన్

**న్యూఢిల్లీ,ఏప్రిల్9(నినాదం న్యూస్):**
అగ్రరాజ్యం అమెరికా, డ్రాగన్ దేశం చైనా మధ్య టారిఫ్ వార్ మరింత ముదిరింది. ఈ వ్యవహారం ఆసియా మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో మార్కెట్లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ట్రంప్ సుంకాల నిర్ణయంతో లక్షల కోట్లు మదుపురుల పెట్టబడి ఆవిరవుతోంది. దేశంలో వ్యతిరేకత వస్తున్నా..అనేక దేశాలు హెచ్చరిస్తున్నా ట్రంప్ మూర్ఖంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ట్రంప్ బెరింపులను చైనా కూడా పట్టించుకోవడం లేదు. అమెరికా ఇటీవల ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సుంకాలపై చైనా గట్టిగానే బదులిచ్చింది. డ్రాగన్ దేశం సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించింది. అయితే, సుంకాలను వెనక్కి తీసుకోవాలని.. లేకపోతే మరింత సుంకాలను ప్రకటించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. చైనా వెనక్కి తగ్గకపోవడంతో ట్రంప్ అన్నంత పని చేశారు. చైనా వస్తువులపై భారీగా సుంకాలను ప్రకటించారు. తాజా సుంకాలతో 104శాతానికి సుంకాలు చేరాయి. కొత్తగా ప్రకటించిన సుంకాలు వెంటనే అమలులోకి వస్తాయని వైట్‌హౌస్ వెల్లడించింది. ఏప్రిల్ 2న అమెరికా చైనాపై 34శాతం సుంకాలను విధించింది. దీనికి స్పందనగా డ్రాగన్ దేశం సైతం అగ్రరాజ్యంపై 34శాతం సుంకాలు విధించింది. చైనా కొత్తగా ప్రకటించిన 34శాతం సుంకాలను ఉపసంహరించుకోకపోతే 50శాతం అదనంగా సుంకాలను ప్రకటిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఏప్రిల్ 9 నుంచి అమలులోకి వస్తాయని.. దాంతో పాటు చైనాతో అన్ని చర్చలు సైతం రద్దు చేస్తామని స్పష్టంచేశారు. దీనికి అమెరికా ప్రతీకార సుంకాలు ఏకపక్షమని.. రెచ్చగొట్టడమేనంటూ చైనా స్పందించింది. తాము సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించామని.. భవిష్యత్‌లోనూ మరిన్ని సుంకాలు పెంచుతామని ఘాటు–గా బదులిచ్చింది. సార్వభౌమాధికారం, భద్రతా, అభివృద్ధి తదితర ప్రయోజనాలు కాపాడు కునేందుకు ప్రతీకార చర్యలు తీసుకుంటామని చైనా వాణిజ్యమంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 2న ట్రంప్ భారత్‌పై 26శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.వియత్నాంపై 46 శాతం, చైనాపై 34 శాతం, తైవాన్‌పై 32 శాతం, దక్షిణ కొరియాపై 25 శాతం, జపాన్‌పై 24 శాతం, యూరోపియన్ యూనియన్‌పై 20 శాతం సుంకాన్ని ప్రకటించారు. ఆయా దేశాలు అమెరికాపై చాలా ఎక్కువ సుంకాలను విధిస్తున్నాయని, వాటిపై ప్రతీకార సుంకాలను విధిస్తున్నామని ట్రంప్ వ్యాఖ్యానించారు. యూఎస్–చైనా టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశం ఉన్నది. అమెరికా విధించిన కొత్తగా ప్రకటించిన సుంకాలపై చైనా సైతం ఎంత మేర సుంకాలు విధిస్తుందో చూడాల్సిందే. టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ టారిఫ్ వార్ కారణంగా ఇతర దేశాలపై సైతం భారీ ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలిన విషయం తెలిసిందే. తాజాగా సుంకాల ప్రకటనతో మార్కెట్లు ఎలా గట్టెటెక్కుతాయో వేచి చూడాల్సిందే.

## దేశీయంగా ఆక్వా మార్కెట్ పెంచాలి

**ఏలూరు, ఏప్రిల్9(నినాదం న్యూస్):**
మన దేశ ఆక్వా ఎగుమతులపై అమెరికా 26 శాతం సుంకం విధించడంతో రొయ్యల సాగు రైతులు బేజారవుతున్న వేళ,చంద్రబాబు ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రొయ్యలను దేశంలోని మార్కెట్లకు ఎగుమతి చేసి, నష్టాలను పూడ్చుకునేలా ఆక్వా రైతులకు తోడ్పాటు ఇవ్వాలి. దీంతో మాంసం ప్రియులకు రొయ్యలు అందుబాటులోకి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ సంక్షోభాన్ని వ్యాపార అవసరంగా మార్చుకోగలిగితే మంచిది. ట్రంప్ టారిఫ్‌లతో మన ఆక్వా రంగం కుదేలవుతున్న వేళ దేశీయంగా మార్కెట్‌ను పెంచితే మంచిది. దేశంలో 60శాతం మంది మాంసం ప్రియులకు రొయ్యలు దక్కడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం భరోసా ధర కల్పించి రైతులకు ఊరట కల్పించేలా చర్యలు తీసుకోవాలి.సవాలక్ష సమస్యతో సతమతమవుతున్న ఆక్వా రైతులకు అమెరికా విధించిన 26 శాతం సుంకం కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఇప్పటికే ఆక్వా రైతులు సమావేశాలు ఏర్పాటు– చేసుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటి, రెండు రోజుల్లో స్పందించి తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే మూకుమ్మడిగా క్రాప్‌హాలిడే ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నారు. అయితేఇం÷–దుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. వంద కౌంట్‌ను రూ.220కు కొనుగోలు చేయాలని ఎగుమతి వ్యాపారులకు చంద్రబాబు సూచించారు. అయితే, ఈ ధర తమకు గిట్టుబాటు– కాదని రైతులు అంటున్నారు. మిర్చి రైతుల పరిస్థితి మాదిరిగానే తమ పరిస్థితీ మారనుందని, భవిష్యత్తులో ఈ ధర పెరగకపోగా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణ ప్రతికూల పరిస్థితులు, విద్యుత్ కోతలను అధిగమించి రైతులు ఈ ఏడాది రొయ్యలను సాగు చేశారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో రొయ్యలకు మంచి ధర లభించింది.

# కొబ్బరి రైతులకు ప్రభుత్వం శుభవార్త

- 1330 రైతులకు 2.3 కోట్ల రూపాయలు జమ

**అమరావతి, ఏప్రిల్9(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొబ్బరి రైతులకు శుభవార్త చెప్పింది. వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేసినట్లు తెలిపింది. కొబ్బరి రైతుల కోసం ఏర్పాటు చేసిన పథకం కింద వారికి సాయం అందించింది. ప్రస్తుతం ఏపీలోని కోనసీమ ప్రాంతంలో కొబ్బరి తోటల పునరుద్ధరణ పథకం అమలులో ఉంది. ఈ పథకం కేవలం కొబ్బరి రైతుల కోసం మాత్రమే ఏర్పాటు చేయబడింది. నష్టపోయిన కొబ్బరి రైతులకు ప్రభుత్వం ఈ పథకం కింద సాయం అందిస్తుంది. చనిపోయిన కొబ్బరి రేట్లు-, కాయలు కాయని చెట్లకు ప్రభుత్వం డబ్బుల ఇస్తుంది. గతేడాది మే, జూన్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన, కాయలు కాయని చెట్లను ఉద్యానవన శాఖ గుర్తించింది. రైతుల పేర్లు నమోదు చేసుకుంది. నష్టపోయిన ఆ రైతులకు ఆర్థిక సాయం కింద కొంత డబ్బు వారి అకౌంట్లలో పడింది. ప్రభుత్వం ఒక్కో చెట్టుకు 1000 రూపాయలు సాయం చేసింది. కోనసీమలో 850 హెక్టార్లలో 23 వేలకు పైగా కొబ్బరి చెట్లకు ప్రభుత్వం డబ్బులు విడుదల చేసింది. 1330 రైతులకు ఏకంగా 2.3 కోట్ల రూపాయలు వారి అకౌంట్లో జమ అయ్యాయి. కోనసీమ రైతులు తప్పని సరిగా కొబ్బరి చెట్ల పునరుద్ధరణ స్కీమును వినియోగించుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారు. హెక్టారుకు 32 చెట్లకు పరిహారం అందిస్తామని అన్నారు. ఇక, ఈ పథకం ప్రతి ఐదేళ్లకు ఒకసారి మాత్రమే అమలు చేస్తారు. ఒకసారి ఈ పథకం కింద లబ్ధి పొందితే.. తర్వాత సంవత్సరం ఈ పథకం వారికి వర్తించదు. సాధారణంగా కొబ్బరి చెట్లు ప్రదేశం అనుకూలతను బట్టి 60 నుంచి 100 సంవత్సరాల వరకు బతుకు తాయి. చెట్ల రకం బట్టి 3 నుంచి 5 సంవత్సరాల్లో కాయలు కాయటం మొదలవుతుంది. ఒక చెట్టు- సంవత్సరానికి 75 కాయల్ని కాస్తుంది. కొన్ని చెట్లు వంద అడుగులు పైనే పెరుగుతాయి.

# సముద్ర అలలకు దెబ్బతిన్న బోటు

**శ్రీకాకుళం, ఏప్రిల్9(నినాదం న్యూస్):** గత మూడు రోజులు నుండి బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీణ ప్రభావం వలన సముద్రంలో అలలు తాకిడికి శ్రీకాకుళం జిల్లా లక్కివలస పంచాయతీ గెద్దలపాడు గ్రామానికి చెందిన శ్రీరంగం వీరాస్వామికి చెందిన ఇంజిన్ బోటు పూర్తిగా ధ్వంసమైంది. విషయం తెలుసుకున్న మత్స్యక అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. అల్పపీడనం ప్రభావం వలన బోటు-ను లంగరు వేశారు. అలలు తాకిడి ఎక్కువ అయి బోటు పూర్తిగా ధ్వంసం అయ్యిందని మత్స్యకారులు తెలిపారు.

# పోర్ట్ హాస్పిటల్ ప్రైవేటీకరణ ఆపాలి

- డాక్ ఎంప్లాయిస్ యూనియన్ ధర్నా



**విశాఖపట్టణం, ఏప్రిల్9(నినాదం న్యూస్):** విశాఖపట్నం పోర్టు హాస్పటల్ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం యునైటెడ్ ఫోర్ట్ అండ్ డాక్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పోర్టు చైర్మన్ ఆఫీస్ వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు ప్రైవేటీకరణ ఆపాలని, రీటెండర్ తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోర్టు యాజమాన్యం సొంత నిధులతోనే హాస్పటల్ ను అభివృద్ధి చేయాలన్నారు. మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. అవసరమైన నిపుణులైన డాక్టర్లు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, అధునాతన వైద్య పరికరాలను సమకూర్చాలని డిమాండ్ చేశారు. పోర్టు స్టేడియంలో విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ లో బాలుడు చనిపోయిన సంఘటన, యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడమేనని ఆరోపించారు. కనీస భద్రతా ప్రమాణాలు పాటించలేదన్నారు. ప్రభుత్వ ఆస్తులపై అజమాయిషీని ప్రైవేట్ వారికి అప్పగిస్తే, ఇదేవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారని ఆయన గుర్తు చేశారు.కనుక పోర్ట్ ఆస్తులను ప్రైవేటు- వారికి ఇవ్వరాదన్నారు. రీటెండర్ ప్రక్రియ వెనక్కి తీసుకోని ఎడల ఈనెల 21న మరోసారి పోర్ట్ ఎటిబి వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. సత్యనారాయణ, కార్యదర్శి బి.జగన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి. రామలింగేశ్వరరావు, విడి ఎల్ బి అండ్ డాక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జె.సత్యనారాయణ బి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు


- హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- 70వేల లడ్డూలను సిద్దం చేసిన టిటిడి



**తిరుమల, ఏప్రిల్9(నినాదం న్యూస్):** కడప జిల్లా ఒంటిమిట్టలో శ్రీకోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 11న సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కల్యాణాన్ని నిర్వహించనున్నారు. సిఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హజారై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. టిటిడి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. రామచంద్రుడి కల్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. భక్తుల కోసం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-2లో బుధవారం శ్రీవారి సేవకుల సాయంతో తిరుమల లడ్డూలను ప్యాకింగ్ చేయించింది. డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఏఈవో బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది శ్రీవారి సేవకులు 70 వేల లడ్డూలను ప్యాకింగ్ చేశారు. వీటిని ఒంటిమిట్ట తరలిస్తున్నారు. ఇకపోతే ఒంటిమిట్టలో కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా మంచినీరు తదితర ఏర్పాట్లు చేశారు.

# ధైర్యంగా ఉండు... లిటిల్ వారియర్

- జూనియర్ ఎన్టీఆర్ పోస్ట్



**అమరావతి, ఏప్రిల్9(నినాదం న్యూస్):** పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ సింగపూర్‌లోని స్కూల్లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో గాయపడి కోలుకుంటున్నాడు. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే ఈ ఘటనపై ఇప్పటికే పలువురు రాజకీయ నేతలతో పాటు- పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతున్నారు. జూనియర్ ఎన్టీఆర్ ఈ ఘటనపై స్పందిస్తూ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ కుమారుడు గాయపడిన విషయం తెలిసి తాను ఎంతో బాధపడినట్లు తెలిపారు. చిన్నారి మార్క్ శంకర్ త్వరగా ఆరోగ్యం పొందాలని ఎక్స్ వేదిక ద్వారా తారక్ కోరుకున్నారు. 'ధైర్యంగా ఉండు లిటిల్ వారియర్' అంటూ ఒక పోస్ట్‌ను షేర్ చేశారు.

# ఆదాయ మార్గాలపై దృష్టి సారించండి

- పన్నుల వసూళ్లు పెరిగేలా చూండండి
- ఏఐ సాయంతో ఎగవేతదాదరులను గుర్తించండి
- అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి, ఏప్రిల్9(నినాదం న్యూస్):** రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయ మార్గాలు పెంచుకోవలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని ఆదేశించారు.. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. -టె-క్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని.. వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీ-డీ.. ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింతం వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు సీఎం చంద్రబాబు.. రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి కనిపించింది అన్నారు సీఎం.. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైందని.. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదన్నారు.. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైందన్నారు. కొత్త పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది.. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ.4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 2023-24 కంటే 2024-25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు-వసూలయ్యాయని అధికారులు తెలిపారు..

# జగన్ రాప్తాడు పర్యటన అంతా డ్రామా..

- వచ్చిన హెలికాప్టర్ ఎలా వెళ్లగలిగింది
- జగన్ తీరు మార్చుకోకపోతే ప్రజలే బుద్ది చెబుతారు
- మండిపడ్డ హోంమంత్రి వంగలపూడి అనిత



**విశాఖపట్టణం, ఏప్రిల్9 (నినాదం న్యూస్):** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. రాప్తాడు పర్యటన మరోసారి అధికార, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధానికి తెరలేపింది.. అయితే మంగళవారం జగన్ టూర్ డ్రామాను తలపించింది.. ఏదో రకంగా శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని అంటూ ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు.. విశాఖలో మీడియాతో మాట్లాడిన ఆమె.. వైసీపీ హయాంలో ఐపీసీ సెక్షన్ ప్రకారం కాకుండా వైసీపీ సెక్షన్ ప్రకారం పోలీసులు వ్యవహరించారని విమర్శించారు.. ఇక, జగన్ పర్యటన కోసం 1100 మంది పోలీసులను పెట్టాం.. జగన్ వెళ్లే ప్రాంతం చాలా సెన్సిటివ్ ఏరియా.. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నాం.. కానీ, వాట్సాప్ లో రెచ్చగొట్టే మెసేజ్ పెట్టారు.. కావాలని ఓ సీన్ క్రియేట్ చేయాలని చూశారని మండిపడ్డారు. హెలిపాడ్ దగ్గరకు తోసుకుంటూ, నెట్టుకుంటూ వచ్చారు.. కొంతమంది పోలీసులకు గాయాలయ్యాయి.. ఇంతచేసి పోలీసులను తప్పు పడుతున్నారని అని జగన్‌పై హోంమంత్రి అనిత ఫైర్ అయ్యారు. 12.42 కిలో మీటర్ల రోడ్డు మార్గం కన్ఫర్మ్ అయ్యింది.. కొద్ది నిమిషాల్లో చాపర్ బయల దేరిపోయింది.. ఇదంతా ముందస్తు ప్రణాళిక మేరకే సగింది. ఇలా కూడా ఆలోచన చేస్తారా? అనిపించిందని వ్యాఖ్యానించారు. జగన్ మాట్లాడుతుంటే వైసీపీ 5 ఏళ్ల జగన్ అరాచక పాలన గుర్తుకొచ్చింది.. చంద్రబాబు ప్రతిపక్ష నేతగా వున్నప్పుడు విశాఖ ఎయిర్ పోర్ట్ ఘటన జనాలు మర్చిపోలేదు.. ముసుగులేసుకుని కస్టోడీయల్ టార్చర్ ప్రజలు మర్చిపోతారనుకుంటున్నారా? ఇలాంటి సంస్కృతి మాది కాదు.. ఇప్పటి సీఎం, డిప్యూటీ- సీఎం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, హోంమంత్రిపై అనేక కేసులు ఉన్నాయి.. ఖాకీ చొక్క ఊడదీస్తానని మాజీ సీఎం అనొచ్చా.. అని ప్రశ్నించారు.. వైసీపీ హయాంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు 2800 పై చిలుకు హత్యలు జరిగాయి.. ఇలా ప్రవర్తిస్తేనే 151 నుంచి 11 కి దిగిపోయావు.. నువ్వు మారకపోతే అవి కూడా రావని అనిత ఎద్దేవా చేశారు.. వైసీపీ వాళ్ల తీరు మారకపోతే చట్టం తనిపని తను చేసుకుపోతుందన్నారు. ఇక, జగన్ ని వదిలి చాపర్ వెళ్లిపోవడంపైనా సమగ్ర దర్యాప్తు చేస్తాం అన్నారు.. పెందుర్తి ట్రాఫిక్ అంశంపైనా పోలీసులు తప్పులేదు.. అవన్నీ అవాస్తవాలు అని హోం మంత్రి వంగలపూడి అనిత కొట్టిపారేశారు.. మొత్తానికి జగన్ మోహన్ రెడ్డి డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. రాప్తాడు నియోజకవర్గానికి వెళ్తున్న జగన్మోహన్ రెడ్డికి 1100 మంది పోలీసులతో రక్షణ ఇచ్చామన్నారు. 250 మంది పోలీసులు హెలిపాడ్ వద్ద ఉన్నారని తెలిపారు. వీఐపీని తీసుకువెళ్లడానికి వీలుకాని హెలికాప్టర్ 15 నిమిషాల్లో ఎలా ఎగిరి వెళ్లిందని ప్రశ్నించారు. ప్లాన్ ప్రకారం ఇదంతా చేశారని అనిపిస్తోందని... వీటన్నింటి పైన విచారణ కొనసాగుతుందని తెలిపారు. మాట్లాడితే లా అండ్ ఆర్డర్ లేదు లా అండ్ ఆర్డర్ లేదు అంటున్నారని.. గతంలో చంద్రబాబు బయటికి రాకుండా అడ్డుకున్నారని.. ఎయిర్‌పోర్టుల్లో గుండాలను పెట్టి, అడ్డుకున్నారని గుర్తుచేశారు. పార్టీ కార్యాలయాల మీద దాడులు చేయించారని.. ఇలాంటివన్నీ చేసింది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కస్టోడియల్ టార్చర్ అనేది జగన్మోహన్ రెడ్డి సంస్కృతి అని.. తమది కాదని స్పష్టం చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించి నందుకు తమ మీద అనేక మంది మీద కేసులుపెట్టారన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇవ్వాలని.. కానీ ఒక మాజీ ముఖ్యమంత్రిగా జగన్‌కు జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇస్తున్నామని చెప్పారు. ఇవ్వాల్సిన భద్రత కన్నా ఎక్కువ భద్రత ఇస్తున్నామని వెల్లడించారు. పోలీసుల బట్టలు ఊడదీస్తామంటూ మాట్లాడే పద్ధతి సరియైనదేనా అని ప్రశ్నించారు. ఎవరైనా పోలీస్ డిపార్ట్‌మెంట్ మీద శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడినా, పోస్టులు పెట్టినా తగిన విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భద్రతా వైఫల్యం ఆరోపణలపై హోం మంత్రిగా తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వయంగా మీటింగ్ పెట్టి.. పార్టీ నిర్ణయాన్ని, ప్రభుత్వం నిర్ణయాన్ని గౌరవించాలని.. ఎవరు బయటకు రావద్దని పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి అనిత వెల్లడించారు.

# మద్యం ఆదాయం తాకట్టుతో 32 వేల కోట్ల అప్పు

- నకిలీ బ్రాండ్లతో సొంత వ్యాపారానికి తెర
- గత జగన్ ప్రభుత్వ నిర్వాకంతో తీవ్ర నష్టం
- ఎక్సైజ్ అధికారుల సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర



**తిరుపతి, ఏప్రిల్9(నినాదం న్యూస్):** గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారంటూ ఏపీ అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు.. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలోని సావెరి సమావేశ మందిరంలో ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.. ఈ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. 2014-19 మధ్య ప్రజలకు ఇబ్బంది లేని విధంగా టీడీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ పాలసీ తీసుకొచ్చి అమలు చేశాం.. కానీ, 2019- 24 మధ్య కాలంలో ఐదేళ్లుఎ క్సైజ్ వ్యవస్థను నాశనం చేశారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చి.. మద్యం వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారు. కొత్త పాలసీ పేరుతో వ్యవస్థ మొత్తాన్ని విచ్చిన్నం చేశారు. రాష్ట్రంలోని డిస్టిలరీల నుండి మద్యం షాపుల వరకు మొత్తాన్ని హస్తగతం చేసుకున్నారు. ఎన్ ఫోర్సు మెంట్ లేకుండా చేసి మద్యం అక్రమ వ్యాపారాలకు తెరలేపారు. మల్టీ నేషనల్ బ్రాండ్స్ మొత్తాన్ని మార్కెట్ నుంచి దూరం చేసి, తమ సొంత బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్దారు అంటూ విరుచుకుపడ్డారు.. ఇక, గత ప్రభుత్వం అమలు చేసిన మద్యం విధానంతో ప్రభుత్వ ఆదాయం.. ప్రజల ఆరోగ్యం రెండూ తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రి అన్నారు. ఏపీలో నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా పెరిగింది.. సరిహద్దు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు పెరగగా మన రాష్ట్రంలో మద్యం ఆదాయం తీవ్రంగా కోల్పోయాం. నాసిరకం సొంత బ్రాండ్ల కారణంగా లక్షల మంది అనారోగ్యం బారిన పడగా, పలువురు కిడ్నీ, లివర్ సమస్యల బారిన పడ్డారని విమర్శించారు.. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ ద్వారా నాసిరకం బ్రాండ్లకు స్వస్తి పలకడం జరిగింది. 6 రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీని అధ్యయనం చేసి నూతన పాలసీకి శ్రీకారం చుట్టాం.. పాత బ్రాండ్లను తిరిగి పునరుద్ధరించాం. 350కి పైగా బ్రాండ్లు ఏపీలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు.. మద్యం ధరలను కూడా పొరుగు రాష్ట్రాలతో సమానంగా చేయడం వలన అక్రమ రవాణా ఆగింది అన్నారు కొల్లు రవీంద్ర. గతంలో ఉన్న బెల్టు షాపులపై కూడా చర్యలు తీసుకోవడంతో దాదాపు నిర్మూలించాం.. గత ఐదేళ్లు ఎక్సైజ్ శాఖను విచ్చిన్నం చేసి న్ఫోర్స్మెంట్ కూడా సరిగా లేకుండా పోయింది. నవోదయం 2.0 ద్వారా సారా రహిత రాష్ట్రంగా ఏపీని మార్చేలా చర్యలు తీసుకుంటు-న్నాం అని వెల్లడించారు.. గంజాయి నిర్మూలన కోసం హోమ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు- చేసుకున్నాం.. టూరిజం పెంపు కోసం 3స్టార్ హోటల్ కి లైసెన్స్ ఫీజు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నాం.. గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు- పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారు.. గత ఐదేళ్ల అక్రమాల గురించి ఆ పార్టీ నేతలే బట్టబయలు చేశారు. క్యాష్ అండ్ క్యారీ.. విధానంతో దాదాపు లక్ష కోట్ల లావాదేవీలు జరగడంపై సీఐడి విచారణ జరుగు తోందన్నారు.. కానీ కూటమి పాలనలో అన్ని షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ అందుబాటు-లో ఉంచి పారదర్శకతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.. మరోవైపు ఆన్ లైన్ ఇండెంట్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో పారదర్శకతకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.

# కోలుకుంటున్న మార్క్ శంకర్

- మరో మూడు రోజులు ఆస్పత్రిలోనే చికిత్స
- కొడుకు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో పవన్ సంప్రదింపులు
- మార్క్‌ఫోటోను విడుదల చేసిన కుటుంబసభ్యులు



**అమరావతి, ఏప్రిల్9(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటు-చేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లగా.. పవన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని చూడడానికి వెళ్లారు. అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫొటోను కుటుంబసభ్యులు విడుదల చేశారు. ఈ ఫొటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం. గత రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు పవన్ కళ్యాణ్ సహా చిరంజీవి దంపతులు వెళ్లారు. పవన్ కళ్యాణ్ నేరుగా ఆసుపత్రికి చేరుకొని మార్క్‌ను కలిశారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు కావడంతో పాటు, ఊపిరితిత్తులకు పొగ చేరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ వైద్యులు, అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే మాట్లాడారు. మార్క్ కోలుకుంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ చేరడంతో ఆ కారణంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందుల గురించి పరీక్షలు చేస్తున్నామని వారు పవన్ దృష్టికి తీసుకొచ్చారు. మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే మార్క్‌కు పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. అయితే, తాజాగా మార్క్ శంకర్‌కు సంబంధించిన ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫోటోలో మార్క్ కాళ్లకు గానీ, చేతులకు గానీ ఇబ్బంది పెట్టే అంత గాయాలు అయితే కనిపించడం లేదు. మోచేతి దగ్గర ఒక కట్టుతో పాటు, ముఖానికి ఆక్సిజన్ సిలిండర్‌తో మార్క్ కనిపిస్తున్నాడు. రెండు చేతులతో థమ్స్‌అప్ చూపిస్తూ, తాను బాగానే ఉన్నానని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది.

# జగన్ బాటలో..

## నోరు పారేసుకున్న కారుమూరు

- అడ్డంగా నరికేస్తామంటూ హెచ్చరికలు
- మాజీమంత్రి తీరుపై మండిపడ్డ టిడిపి నేతలు



**ఏలూరు, ఏప్రిల్9(నినాదం న్యూస్):** వైకాపా అధినేత జగన్ పోలీసుల బట్టలూడదీస్తానిన హెచ్చరిస్తే..గతంలో ఆయన మంత్రివర్గంలో మంత్రి అయిన ఓ మంత్రి మరో అడుగు ముందుకు వేశారు. అవతలి వారిని, ఇవతలి వారిని లాక్కొచ్చి కొడతానంటూ మాజీమంత్రి కారుమూరి నాగేశ్వర రావు హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులపై వైసీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇలా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీ ఇంటికి ఎంత దూరమో.. మా ఇంటికి కూడా అంతే దూరం' అంటూ బెదిరింపు దోరణిలో మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చాక గుంటూరుకు ఇటు వైపువాళ్లను లాక్కొచ్చి కొడతామని.. అటు వైపువాళ్లను నరికి పారేస్తాంటూ కారుమూరి పరుస పదజాలంతో మాట్లాడారు. ఏలూరులో జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కారుమూరి ఈ వ్యాఖ్యలు చేశారు. 'మన ప్రభుత్వమే వస్తుందని.. 'గుంటూరు అవతలవారిని నరికేస్తాం... ఇవతలవారిని ఇంటి నుంచి లాక్కొచ్చి కొడతాం' అని వ్యాఖ్యలు చేశారు. నేను పెద్దిరెడ్డి దగ్గరకు వెళ్లాను. కూటమి ప్రభుత్వం ఏం చేసినా కూడా దాన్ని దాటి ప్రజలు మనకు ఓటేస్తారని చెప్పాను. తెలుగుదేశం నాయకులు సైతం మాపై కక్ష పెట్టుకోవద్దు అని అంటున్నారు. అది మాత్రం జరగదు. గుంటూరు ఇవతల వాళ్లను ఇంట్లో నుంచి లాగి కొడతారు. గుంటూరు అవతలి నుంచి నరికిపారేస్తారు. మనింటికి వాళ్ల ఇల్లు ఎంత దూరమో వాళ్లింటికి మనిల్లు అంతే దూరం' అంటూ మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. కారుమూరి చేసిన వ్యాఖ్యల వీడియోను టీడీపీ అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. జగన్ అహంకారానికి ప్రజలు బుద్ధి చెప్పినా, వైసీపీ నేతల్లో అధికార మదం ఇంకా దిగలేదని.. వారి నేర ప్రవృతికి ఇదే నిదర్శనమని అన్నారు. గతంలో ఆయన మంత్రిగా ఉన్న సమయంలో రైతుల్ని ఎర్రిపప్పలు అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్పందించిన కారుమూరి ఎర్రిపప్ప అంటే బుజ్జికన్నా అని అర్థంగా చెప్పారు. దాంతో అందరూ ఆయనను ఎర్రిపప్పా అని సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. కాగా కారుమూరి నాగేశ్వరరావు చేసిన హెచ్చరికలపై టీడీపీ నేతలు మండి పడుతున్నారు. బహిరంగంగా చంపుతామని హెచ్చరిస్తున్న ఆయనపై కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. వైసీపీ నేతలను రెచ్చగొట్టి.. హింస జరిగేలా చేసి..రాష్ట్రంలో పరిస్థితులు దిగజార్చేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయని టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే సిద్ధం చేయండి..

- మంత్రి లోకేశ్ ఆదేశాలు



**అమరావతి, ఏప్రిల్9(నినాదం న్యూస్):** ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరో గుడ్‌న్యూస్ చెప్పారు. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు ప్రారంభమైనాయి. తాజాగా విద్యాశాఖలో సంస్కరణలు, మెగా డీఎస్సీ, పది, ఇంటర్మీడియట్ ఫలితాలు, డ్యాష్ బోర్డు రూపకల్పనపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. న్యాయపరమైన చిక్కులు లేకుండా సాధ్యమైనంత త్వరగా మెగా డీఎస్సీ ప్రకటనకు ఏర్పాట్లు చేయాలన్నారు. పది, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల విడుదలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. టెన్త్, ఇంటర్ ఫలితాలను ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చిన 'మనమిత్ర' యాప్ ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జీఓ-117కు ప్రత్యామ్నాయ జీఓను సాధ్యమైనంత త్వరగా సిద్ధం చేయాలన్నారు. పాఠశాలలు తెరిచేనాటికే పాఠ్యపుస్తకాలు సిద్ధం చేయాలన్నారు. ఇప్పటికే 48 శాతం పుస్తకాల ముద్రణ పూర్తైనట్లు అధికారులు మంత్రికి తెలిపారు. అలాగే టీచర్ల బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అమరావతిలో కేంద్రీయ గ్రంథాలయం, శిక్షణ అకాడమీ, మ్యూజియం నిర్మాణాలకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేసవి సెలవులో కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లోని టీచర్ల బదిలీలను పూర్తి చేసేందుకు మంత్రి లోకేష్ అనుమతి తెలిపారు. మొత్తం జూన్ నాటికి విద్యాశాఖలో సంస్కరణలు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పోస్టులకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా చర్చించారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలు తగ్గించాలి

**రాజ్యాంగ స్ఫూర్తితో వాడవాడలా అంబేద్కర్ జయంతి సభలు నిర్వహించాలి**




**వైరా ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, రాజ్యాంగ స్ఫూర్తితో ఎప్రిల్ 11 నుంచి 14 వరకు వాడవాడలా అంబేద్కర్ జయంతి నిర్వహించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. పార్టీ పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శుల సమావేశం బొంతు సమత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర 50 రూపాయలు, పెట్రోల్, డీజిల్ ధర లీటరుకు 2 రూపాయలు పెంచడం వలన పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్రంగా భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టాను సారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరలు పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి నుండి 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు మనువాదానికి వ్యతిరేకంగా "రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం" నినాదంతో గ్రామ గ్రామాన, వాడవాడలా సదస్సులు నిర్వహించాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన ప్రజాస్వామ్యాన్ని , లౌకికతత్వాన్ని, ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసి రాజ్యాంగం కల్పించిన హక్కులను ఎత్తివేసి మనువాదాన్ని, సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకురావాలనే బిజెపి నీచమైన ఆలోచనలను వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చిం తనిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల మోహన రావు, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, రాచబంటి బత్తిరన్న, గుమ్మా నరసింహారావు, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, శాఖా కార్యదర్శులు సంక్రాంతి పురుషోత్తమరావు, దామా వెంకటేశ్వరరావు, కంసాని మల్లికాంబ, ఓర్పు సీతారాములు, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపల్లిలో సిసి రోడ్డు పనులు



**చేవెళ్ల ఏప్రిల్09(నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ఇబ్రహీంపల్లి వార్డులో బుధవారం ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు పనులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో పిఏసిఎస్ డైరెక్టర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ (మాజీ సర్పంచ్) నక్కలపల్లి మల్లేష్ యాదవ్ ప్రారంభించారు. సి ఆర్ ఆర్ 5 లక్షల రూపాయలతో 90 మీటర్ల సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని ,గ్రామంలో మరిన్ని సిసి రోడ్డు డ్రైనేజీ పనులు పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో పూర్తి చేయిస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో..గ్రామ పెద్దలు సుదర్శన్ రెడ్డి, బాల్ రెడ్డి, ఎర్రవల్లి నరసింహులు, వార్డు మెంబర్లు రవీందర్ గౌడ్,కమ్మెట నరసింహ, యాదయ్య, జగన్ గౌడ్, సత్యం, రమేష్, శ్రీనివాస్, బిక్షపతి, వెంకటయ్య, ఉస్మాన్, బషీర్, దర్శన్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా ఘనపురం మండలం పర్వతాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాగిరెడ్డి ఇటీవల గుండెపోటుకు గురై ఇంటి దగ్గర కోరుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గొడుగు సత్యం సోదరుడు గొడుగు రాములు ఇటీవల మృతి చెందాడు. ఆయన దశదిన కర్మ కార్యక్రమానికి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ మంత్రి వెంట వనపర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బాలీశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన చారి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పురెందర్ రెడ్డి, కృష్ణా నాయక్, ఆవుల రమేష్, సౌమ్య నాయక్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన పిల్లల ఆసుపత్రి ప్రారంభోత్సవం



**సూర్యాపేట ఏప్రిల్ 9 ,(నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లాలో అత్యాధునిక సౌకర్యాలతో పిల్లల ఆసుపత్రిని ఏర్పాటు చేశామని శ్రీ సాయి గణేష్ ఆసుపత్రి నిర్వాహకులు రవి, రాము, సందీప్ చౌదరి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యా నగర్‌లో నూతన పిల్లల ఆసుపత్రిని ప్రారంభించి మాట్లాడారు. అప్పుడే పుట్టిన శిశువుకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు స్త్రీలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలకు తమ ఆసుపత్రిలో చికిత్స లభిస్తుందని తెలిపారు. ప్రతి ఆదివారం న్యూరో ఫిజీషియన్, మంగళవారం గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ అందుబాటులో ఉంటారని తెలిపారు. పిల్లల వ్యాధులకు సంబంధించి హైదరాబాద్ ఖమ్మం లాంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా అత్యాధునిక సౌకర్యాలతో వైద్య సేవలు అందిస్తున్నామని జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు భరత్ కుమార్, చంద్రలోకే, కిషోర్ కుమార్, అరుణ్ కుమార్ ,శ్రీలత చౌదరి, విజయ్ ,రమేష్ ,వెంకటేశ్వర్లు , యామ ప్రభాకర్, మూషం హరి తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

**వెల్గటూర్,ఏప్రిల్09(నినాదం న్యూస్):** తరచుగా అనారోగ్యం పాలవుతూ ఎంతకూ నయం కాకపోవడంతో జీవితం పై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉమ్మడి మండలంలోని గొడిసెల పేట గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై ఉమా సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. గొడిషెల పేట గ్రామానికి చెందిన అల్లె లచ్చయ్య(58) అనే వ్యక్తి కూలీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తాడు.గత పదిహేను సంవత్సరాలుగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుండేవాడు. చికిత్స నిమిత్తం ఎన్ని హాస్పిటల్స్ తిరిగినా కూడా ఆరోగ్యం బాగుపడడం లేదు.దీంతో తీవ్ర మనస్తాపం చెంది ఈనెల 7వ తేదీ ం రోజున రాత్రి సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు.గమనించిన కుటుంబ సభ్యులు జగిత్యాల జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రోజున మధ్యాహ్నం సమయంలో మృతి చెందాడు.మృతుడికి కుమారుడు (20), కుమార్తె (18) ఉన్నారు. మృతుడి భార్య పల్లె విజయ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## 13న జరిగే టియుసిఐ ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి




**వైరా ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** ఏప్రిల్ 13వ తేదీన ఆదివారం ఉదయం 11 గంటలకు ఆదెపు రామారావు నగర్ కామిశెట్టి కళ్యాణ మండపంలో. వైరాలో జరిగే (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టీ యు సి ఐ) ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని స్థానిక విక్రం భవనం నుండి బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఖమ్మం రోడ్డు హెచ్ పి పెంటో పెట్రోల్ బంక్ మీదుగా కొత్త బస్టాండ్ మధిర రోడ్డు వరకు వరకు కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ నాయకులు సి వై పుల్లయ్య మాట్లాడుతూ, జిల్లాలో సంఘటిత అసంఘటిత రంగ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను సవాళ్లను టియుసిఐ ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ పోరాడుతుందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కార్మిక చట్టాల సవరణ ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటు వ్యతిరేకంగా టియుసిఐ పోరాడుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా కార్మికుల పక్షపాతిగా నిరంతరం పనిచేస్తుందని కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం విద్యుత్తు అంగన్వాడీ హమాలీ మున్సిపల్ మధ్యాహ్న భోజనం ఆశ కేజీబీవీ భవన నిర్మాణం మిషన్ భగీరథ. మోటారు సింగరేణి డోలమైట్ మైన్స్. గ్రామపంచాయతీ తదితర రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బాధ్యతగా వారి హక్కుల రక్షణ కోసం పోరాడుతుందని ఆయన తెలిపారు. ఈ మహాసభలను టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం ప్రారంభిస్తారని ప్రధాన వక్తలుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ఎల్ పద్మ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, ప్రసంగిస్తారని అదేవిధంగా జిల్లా నాయకులు కూడా పాల్గొని ప్రసంగిస్తారని ఆయన అన్నారు. మహాసభల ప్రారంభ సూచకగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని, జెండావిష్కరణ జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న చేస్తారని, అమరవీరుల సంతాప తీర్మానాన్ని జిల్లా కార్యదర్శి జి రామయ్య ప్రవేశపడతారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి యలదండి బాబు, కె దర్గయ్య, దస్తగిరి, గిరి, కన్నెగంటి వెంకటేశ్వరరావు, సైదులు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కమిటీ కార్యదర్శి కె అర్జునరావు, ఏ ఐ పి కె ఎస్ వైరా డివిజన్ కార్యదర్శి పాశం అప్పారావు, బెజవాడ రాము, నూణావత్ శ్రీను,తడకమళ్ల సీతారాములు, భూక్యా శ్రీను, భీరు, పి వై ఎల్ వైరా టౌన్ ప్రసిడెంట్ పర్స బద్రి, కార్యదర్శి ఎర్రనాగుల హన్మతరావు,కన్నెగంటి నవీన్, కన్నెగంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ భూ సేకరణపై రసాభాస





- ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైప్ లైన్ బాధిత రైతులతో ఆర్డీవో సమావేశం
- ఎకరాకు 24 లక్షలు ఇస్తామన్న ఆర్డీవో
- కుదరదన్న రైతులు
- న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్

**హుజూర్ నగర్ (చింతలపాలెం)ఏప్రిల్ 9 (నినాదం న్యూస్) :** చింతలపాలెం మండల కేంద్రంలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైప్‌లైన్ ఎత్తిపోతల పథకం బాధిత రైతులతో ఆర్డీవో శ్రీనివాసులు బుధవారం సమావేశం నిర్వహించారు. భూ సేకరణ చట్టం-2013 ప్రకారం ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం లో భాగంగా పైప్‌లైన్ వల్ల నష్టపోయే రైతులకు ప్రభుత్వ చర్యలు, నష్టపరిహారాలపై వివరణ ఇవ్వడమే ఈ సమా వేశ లక్ష్యంగా సాగింది. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. భూములకు గరిష్ఠంగా ఎకరానికి రూ.24 లక్షల వరకు నష్టపరిహారం ఇచ్చే ఉద్దేశంతో పాటు, పైప్‌లైన్ వెళ్ళే దారిలో బోర్లు, చెట్లు, ప్రహరీ గోడలు వంటి వాటికీ వేర్వేరు వాల్యుయేషన్ చేసి పరిహారం చెల్లిస్తామని తెలిపారు. కొంతమంది రైతులు తమ పొలాల మధ్య నుండి పైప్‌లైన్ వెళ్తుందని దీనివల్ల బాగా నష్టపోతున్నామని నష్టపరిహారం ఇంకా పెంచాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా శివ గంగా లిఫ్ట్ పథకం వల్ల తమ భూములు నష్టపోయినట్లు గుర్తు చేశారు. అప్పుడు ఎటువంటి నష్టపరిహారం చెల్లించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు కుంట భూమికి రూ.3 లక్షల పరిహారం డిమాండ్ చేయగా, ఆర్డీవో స్పందిస్తూ రైతులు ఏమైనా అభ్యంతరాలు ఉంటే వినతిపత్రం రూపంలో అందించాలని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. తమ భూములకు తగ్గ నష్టపరిహారం చెల్లించకపోతే ఎత్తిపోతల పైప్‌లైన్ కోసం తమ భూములను ఇవ్వబోమని రైతులు స్పష్టం చేస్తూ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని ఐద్వా ఆధ్వర్యంలో నిరసన




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్) :** పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని ఐద్వా ఆధ్వర్యంలో నాగారం గోశాల వద్ద కట్టెల పొయ్యితో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 400 రూపాయలు ఉన్న గ్యాస్ ధరను దాదాపు 1100 వరకు పెంచి ఎలక్షన్ల సమయంలో 100 రూపాయలు తగ్గించి మళ్ళీ ఇప్పుడు 50 రూపాయలు పెంచడం సరికాదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ నిత్యవసర ధరలను పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచుతూ నిరుపేదలపై రోజు రోజుకి భారాల మోపుతూ భయప్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. పెంచిన నిత్యవసర ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించకపోతే ఐద్వా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు శ్రీదేవి, రేఖ, లతా, సత్యశీల, విమల భాయ్, లక్ష్మి, రుక్కుంబాయి కవిత,భూలక్ష్మి,శాంతాబాయి పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన కంకర బోర్డ్ ప్రభుత్వ పాఠశాల భూమిని కాపాడాలి

- డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు గుగులోతు సూర్య ప్రకాష్
- ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 09(నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నడిబొడ్డున కబ్జాకు గురైన కంకరబోర్డ్ ప్రభుత్వ పాఠశాల భూమిని కాపాడాలని బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో డిఎస్ఎఫ్ఐ, ఎల్ఎస్ఓ సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల స్థలాన్ని పరిశీలించి పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు...ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు గుగులోతు సూర్య ప్రకాష్, ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నడిబొడ్డున ఉన్న కంకర బోర్డు పాఠశాల స్థలం 4 ఎకరాల 3 గుంటల స్థలం ఉంటే నేడు కేవలం 2 ఎకరాలకే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించాల్సిన ప్రభుత్వాధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని, పాఠశాల స్థలం కబ్జాకు గురవుతుంటే కనీసం ఎందుకు పట్టించుకోవడంలేదని ధ్వజమెత్తారు. గతంలో అనేకసార్లు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్, మున్సిపాలిటీ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఆందోళనలు చేసిన ఫలితం లేకుండా పోయిందని దిగ్భ్రాంతి చెందారు. రోజు రోజుకీ పాఠశాల భూమి మాయమైపోతుందని దీనిని ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..పాఠశాలకు ప్రహరీ లేక పరీక్ష కేంద్రాన్ని తొలగించారు.. దీని ద్వారా విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాల చుట్టూ వాహనాల రాకపోకలు సాగిస్తుండటంతో,రహదారులు బంద్ చేసిన బోర్డులు పెట్టిన,పైపులు పెట్టిన అయిన కూడా వాహనదారులు నిత్యం రాకపోకలు చేస్తుం డటంతో విద్యార్థులు సౌండ్ పొల్యూషన్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

తక్షణమే ఇప్ప టికైనా ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రజా ప్రతి నిధులు స్పందించి భూమిని కాపాడాలని, పాఠశాల చుట్టు ప్రహరీ గోడ ఏర్పాట్లు చేయాలని లేనియెడల భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం, డిఎస్ఎఫ్ఐ -ఎల్ఎస్ఓ ఇతర విద్యార్థి సంఘాలను కలుపుకొని, విద్యార్థులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిం చారు..ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ ఐ -ఎల్ ఎస్ ఓ జిల్లా నేతలు ప్రవీణ్, జవహర్ లాల్,రమేష్, నరేష్,చంటి,వినయ్ పాల్గొన్నారు...

## వనపర్తి జిల్లాలో పలు వివాహా వేడుకలకు హాజరైన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రంలోని పద్మావతి గార్డెన్స్ లో బుధవారం జరిగిన రాజవర్ధన్, సింధు వివాహ వేడుకలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తకోట మండల కేంద్రంలోని బీపిఆర్ గార్డెన్స్ లో జరిగిన రవితేజ యాదవ్, తులసి వివాహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి పట్టణంలోని దాచలక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామానికి చెందిన రామకృష్ణ, ఆధ్య వివాహానికి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఘణపురం మండలం పర్వతాపూర్ బీఆర్ఎస్ నాయకుడు మల్లారెడ్డి మనవడు అనిరుద్ రెడ్డి డోలారోహణ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, కురుమూర్తి యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఉంగ్లం తిరుమల్, నరసింహ, లక్ష్మీనారాయణ, స్టార్ రహీం, కాగితాల గిరి, గులాం ఖాదర్, ఎర్ర శీను, నీలస్వామి, శేఖర్, చిట్యాల రాము, ముద్దు సార్, శ్రీను, చిన్నారెడ్డి, శివ, లక్ష్మారెడ్డి, కృష్ణా నాయక్, సుదర్శన చారి, బాలీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై పోరాడే విద్యార్థి సంఘం ఎన్.ఎస్.యు.ఐ: దత్తాద్రి



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్) :** ఎన్ఎస్ యు ఐ విద్యార్థి సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు దత్తాద్రి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దత్తాద్రి మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ ఎప్పుడు విద్యార్థిని నిరుద్యోగులు పక్షాన పోరాటం చేస్తుందని, విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి ఎన్ ఎస్ యు ఐ నాయకులు పోరాడి ఆ సమస్య పరిష్కారమయ్యే వరకు విద్యార్థులకు అండగా నిలబడతారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ చాలామంది నాయకులు ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం నుండి రాష్ట్ర జాతీయ నాయకులుగా ఎదిగారని, కాంగ్రెస్ పార్టీలో ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగానికి ప్రత్యేక స్థానం ఉంటుందని దానికి కారణం ఎం ఎస్ యు ఐ నాయకులు విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని సమాజంలోని పలు రకాల సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన పెంచుకొని ఎక్కడైనా సమస్య ఉంటే ఆ సమస్యలపై పోరాటం చేస్తారని ఆయన అన్నారు. ఎన్ ఎస్ యు ఐ అనేది క్రమశిక్షణ కలిగిన విద్యార్థి సంఘం అని దీనిలో నిజాయితీ నిబద్ధత క్రమశిక్షణతో సమర్థవంతంగా పనిచేసినవారు జీవితంలో వారు ఏ రంగానికి వెళ్లిన అందులో రాణిస్తారని ముఖ్యంగా రాజకీయాలలోకి రావాలనుకునేవారు యుక్త వయసులోనే విద్యార్థి దశ నుండి నాయకత్వం లక్షణాలను ఎన్ ఎస్ యు ఐ నేర్పిస్తుందని ఆయన అన్నారు. దేశంలో అనేక రకాల విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై ఎన్ ఎస్ యు ఐ అలుపెరగకుండా పోరాటం చేస్తుందని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థులకు నిరుద్యోగులకు మధ్య ఎం ఎస్ యు ఐ వారధి లా నుండి విద్యార్థి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించిందని ప్రస్తుతం రాష్ట్రంలో కూడా విద్యార్థులకు , రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యవర్తిత్వం వహిస్తూ విద్యార్థి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ఎన్ ఎస్ యు ఐ కృషి చేస్తుందని ఆయన అన్నారు.

## చంద్ర రాజేశ్వరరావు స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పల్లా నర్సింహారెడ్డి**





**చింతపల్లి, ఏప్రిల్ 9 ( నినాదం న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రగామిగా నిలిచి ప్రజల పక్షాన పోరాటం చేసిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వర్ రావు స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు .చంద్ర రాజేశ్వర్ రావు 31వ వర్ధంతి సందర్భంగా దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన ఆదర్శమూర్తి, స్ఫూర్తి ప్రదాత చంద్ర రాజేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శులు దేప సుదర్శన్ రెడ్డి, పోలె వెంకటయ్య,జిల్లా కౌన్సిల్ సభ్యులు నూనె రామస్వామి,వలమల్ల ఆంజనేయులు,పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు, పార్టీ,ప్రజా సంఘాల నాయకులు ఎండి మైనోద్దీన్,నూనె వెంకటేశ్వర్లు, మోగిల్ల వెంగళయ్య,కిన్నెర యాదయ్య, ఎనమల నవీన్, నీలా వెంకటయ్య, సంకెపల్లి మోహన్ రెడ్డి,తోటపల్లి నాగేష్,కిన్నెర భారీమ్, గంగలి పుల్లయ్య, ఎలిమినేటి ఉస్సేన్, జూలూరి మహేష్,గంగలి పార్వతాలు, అలమోని మల్లయ్య, జూలూరి జ్యోతిబసు,కేశమోని సత్తెమ్మ, నూనె కృష్ణవేణి,పల్లె వెంకటమ్మ, నూనె రమణమ్మ,ఎండి ఖాజాబి,అల్వాలా లక్ష్మమ్మ,పల్లె మున్నీ,కె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కోరుల నుండి కాపాడాలి

**- జిల్లా కలెక్టర్‌కు వినతి**



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకోరులనుండి విడిపించాలని మాజీ కౌన్సిలర్ హాజీరా బేగం కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంతంలో గల బ్యాక్ బిల్డింగ్ పక్కన ప్రభుత్వ స్థలాన్ని నాలుగువేల ప్రభుత్వ స్థలాన్ని కొందరు భూకబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్థలాన్ని కబ్జా చేస్తున్నారని బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు మాజీ కౌన్సిలర్ హాజీరా బేగం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి దగ్గర్లో ఉన్న న్యాక్ బిల్డింగ్ పక్కన ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జాదారులు కబ్జా చేయడం జరిగిందని, అదేవిధంగా ఆస్థానానికి కాంపౌండ్ వాల్‌ను కూడా నిర్మిం చడం జరిగిందని, దానిని పూర్తిగా లోతుగా విచారణ చేపట్టి, స్థలం ఓచోట ఉంటే మరో సర్వే నంబర్ తో స్థలాన్ని కబ్జా చేశారని అన్నారు. దీనిని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పూర్తిగా విచారణ చేపట్టి ఆ స్థలాన్ని ప్రభుత్వ కార్యకలాపాలకు ఉపయోగించుకోవాలని కోరారు.

# మహిళల ఆర్థిక బలోపేతానికి వడ్డీలేని రుణం

• ఎమ్మెల్యే రామచంద్రునాయక్

**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 09(నినాదం న్యూస్):** మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించి వ్యాపారవేత్తలుగా కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆడిటోరియంలో మహిళలకు వడ్డీలేని రుణాలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలను ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడానికే వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామన్నారు... మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు కావున వ్యాపార రంగంలో కూడా ఆర్థికంగా బలపడడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బస్ కొనుగోలు,క్యాంటీన్లు,పెట్రోల్ పంపులు,17 రకాల వ్యాపార రంగాలను ఎంచుకొని ప్రభుత్వ సహకారంతో వ్యాపార రంగాలను నిలుపుకుని ఆర్థికంగా బలపడడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ ముందుంటుందన్నారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి,అభినవ్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్,మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి, పానుగోత్ రాంలాల్,ఐలమల్లు, మెంచు అశోక్ కుమార్,అప్జల్, గుగులోత్ రవి నాయక్,ఏపీఎం రాములు నాయక్,డీపీఎం గడ్డం శ్రీనివాస్,మండల సమైక్య అధ్యకురాలు అజ్మీరా వసంత,అజ్మీరా శ్రీను,వంకుడోత్ రవి, బానోతు నరేష్ నాయక్,సోమన్న గౌడ్, దాస్రు తొట్టి గౌతమ్,పాక శరత్, మహిళలు ఇక తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ



**నర్సంపేట, ఏప్రిల్ 9(నినాదం):** నర్సంపేట డివిజన్ చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మానానికి బుధవారం భూమి పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం తో అమీనాబాద్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందన్నారు.బిఆర్ఎస్ పదేళ్ల దుర్మార్గ పాలనలో గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదన్నారు.గత ప్రభుత్వంపై గ్రామ ప్రజలు. మండీ పడుతున్నారని ఆరోపించారు. ఇచ్చిన మాట మేరకు ఇండ్లు ఇస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి కి,స్థానిక ఎమ్మెల్యే కి జీవితాంతం రుణపడి ఉంటామని ఇందిరమ్మ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,భూమి ఉన్న రైతులకు రైతు భరోసా,భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా సంవత్సరానికి 12000/- రూపాయలు అందిస్తున్నామని అన్నారు. గత పదేండ్ల బి.ఆర్.ఎస్.పాలనలో ఏ ఒక్క గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తిలు కట్టుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు.అలాగే ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇస్తామని తెలియజేశారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మాయమాటలు చెప్పి రెండుసార్లు ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడమే కాక నేడు ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,మొగిలి వెంకట్ రెడ్డి, అంద్ర వీరా రెడ్డి,యాకయ్య గౌడ్, నర్సంపేట పిఏసిఎస్ చైర్మన్ బొబ్బాలా రమణారెడ్డి, నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మా భూముల్లో కెనాల్స్ వద్దు..





• భూములు కోల్పోతున్న రైతుల ఆందోళన
• రసాభాసగా ప్రత్యేక గ్రామసభ

**మహదేవపూర్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా భూములు కోల్పోతున్న రైతులు మా భూముల్లో కెనాల్సు వద్దని అధికారులకు తెలిపారు. బుధవారం మహాదేవపూర్ గ్రామపంచాయతీలో చిన్న కాళేశ్వరం ఎర్ర చెరువు డిస్ట్రిబ్యూటరీ కెనాస్ పనుల మీద అధికారులు ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. మహాదేవపూర్ డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ మండలంలోని కొత్తపేట, మహాదేవపూర్ శివారులలో భూములు కోల్పోతున్న వారి వివరాలను చదివి వినిపించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ మా భూముల్లో కెనాల్ పనులు నిర్వహించకూడదని అసలు మాకు ఆ కెనాల్ వాటర్ తో పనిలేదని తెగేసి చెప్పారు. వాణిజ్య పంటలు వేసుకునే మాకు మా విలువైన భూముల్లో కెనాల్ తీస్తే ఎలాంటి ఉపయోగం ఉండదని 50 60 ఫీట్లలో మాకు భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయని ఈ కెనాల్ నీటితో ఈ పంటలు పండించుకోలేమని ఆందోళన వ్యక్తం చేశారు. తాము ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదని కానీ మా భూములకు ప్రాజెక్టు మీరు అవసరం లేదని వివరించారు. అలాగే ఎర్ర చెరువు కింద ఎస్టి రైతులు సావు చేసుకుంటున్నారని వారి వివరాలు తెలుపమని రైతులు కోరగా అట్టి విషయం కలెక్టర్ గారి దృష్టిలో ఉందని వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామనిఅన్నారు.

**అభ్యంతరాలు లిఖితపూర్వకంగా సమర్పించండి**

రైతుల అభ్యంతరాలు లిఖితపూర్వకంగా సమర్పిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ రైతులకు తెలిపారు. అంతేకాకుండా 2013 చట్టం ప్రకారం భూమి కోల్పోతున్న నిర్వాసితులకు నష్టపరిహారం అందిస్తామని వివరించారు.

**రైతుల అభ్యంతరాలతో రసాభాసగా గ్రామసభ**

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రత్యేక గ్రామసభ రస బాస గ కొనసాగింది భూముల కోల్పోతున్న రైతులు ముక్తకంఠంతో తమకు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నీరు అవసరం లేదని తాము తమ భూములను ఇవ్వమని అధికారులకు ముక్త కంఠంతో తెలిపారు. ఇరిగేషన్ అధికారులు కెనాల్ ల వల్ల జరిగే ప్రయోజనాలను రైతులకు వివరించిన రైతులు తమకు ఆ నీరు అవసరం లేదని తాము వాణిజ్య పంటలు సాగు చేసుకుని జీవించే వాళ్ళమని తమ భూముల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ కెనాల్ పనులు నిర్వహించకూడదని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి సి కార్యాలయ తహసిల్దార్ షఫీ,ఇరిగేషన్ ఈ ఈ సూర్య ప్రకాష్, ఎంపీ ఓ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ సౌభాగ్యవతి, పంచాయతీ కార్యదర్శి తో పాటు పలు శాఖల అధికారులు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# భాష్యానాయక్‌పై చర్య తీసుకోవాలి

• కలెక్టర్‌కు రాచాల ఫిర్యాదు



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో జిల్లా ప్రాజెక్టు మేనేజరుగా పనిచేస్తున్న భాష్యా నాయక్ అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని, ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి ఆధారాలతో సహ ఫిర్యాదు చేశారు.అనంతరం రాచాల మాట్లాడుతూ వనపర్తి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో జిల్లా ప్రాజెక్టు మేనేజరుగా కొన్నేళ్ల క్రితం నుంచి పని చేస్తున్న భాష్యానాయక్ పై మహిళా సంఘాలు, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నుంచి అనేక ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఒక్కో కొనుగోలు కేంద్రం నుంచి రూ.5,000ల చొప్పున, సంవత్సరానికి రూ.10 లక్షలు వసూలు చేస్తున్నట్లు అనేక ఫిర్యాదులు అందాయన్నారు. ఆ డబ్బును నగదు రూపంలో, ఫోన్ పే ద్వారా ప్రభుత్వం ఇచ్చిన ఫోన్ నంబరుకు ఫోన్ పే చేయించుకున్నాడని, దీంతోపాటు మహిళా సంఘాల్లో పనిచేస్తున్న బుక్ కీపర్లు, సీసీలను కూడా బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. కావున డీపిఎం భాష్యా నాయక్ అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి అతని ఫోన్ పే నంబరుకు లింకు ఉన్న అకౌంటులో వీవోఏల నంబర్ల నుండి వచ్చిన డబ్బులపై, సీసీ, బుక్ కీపర్ల ద్వారా వచ్చిన డబ్బులపై కూడా విచారణ జరిపి అతనిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రాచాల కలెక్టరును కోరారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ రెడ్డి, బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న, పట్టణ అధ్యక్షుడు దేవర శివ, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, గడ్డం శేఖర్, రామన్ గౌడ్, రాందాస్ నాయక్, రాజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలి



• విద్యార్థులకు మానసిక ధైర్యాన్ని కల్పించాలి
• ఎస్పీని కలిసిన బీసీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్న రాములు

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత నివ్వాలని బీసీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్న రాములు కోరారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్పీ రావుల గిరిధర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యమ సమస్యలు, పరిష్కారం గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యాలయాల్లో విద్యార్థులపై మానసికంగా అణిచివేస్తునడం వల్ల ఆత్మహత్యలు జరుగుతున్నాయని, వీటి పట్ల విద్యార్థులకు మానసిక ధైర్యాన్ని కలిగించేందుకు శిక్షణ ఇవ్వాలని ఆయన కోరారు. యువకులు మాదకద్రవ్యాలు, గుట్కాల భారీ నుండి తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటూ ప్రాణాలు కోల్పోతున్నారని, సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. జూన్ మాసంలో యువకులకు సామాజిక చైతన్య కార్యక్రమాలు చేస్తూ యువజన వికాసం భవిష్యత్తు గురించి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు ఎస్పీని ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిసిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అమడపాకుల రామన్ గౌడ్, బి సి ఎఫ్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు ఖదీర్ పాషా, కొత్తకోట మండల అధ్యక్షుడు గంగాధర్ ముదిరాజ్, మైనార్టీ విభాగం కొత్తకోట మండల అధ్యక్షుడు షేక్ మైనుద్దీన్, షేక్ ముషారఫ్ తదితరులు ఉన్నారు.

## చిన్నారులకు పోషకాహారం అందించేందుకు కృషి చేయాలి



**చింతపల్లి, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** తల్లిదండ్రులు తమ పిల్లలకు పోషకాహారం అందించడానికి కృషి చేయాలని సిడిపిఓ సక్కుభాయి సూచించారు. లోప పోషణ నివారణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని సాయిబాబా నగర్ లో ఉన్న అంగన్వాడి కేంద్ర పరిధిలోని చిన్నారుల తల్లిదండ్రుల ఇంటింటికి వెళ్లి పోషకాహార ప్రాముఖ్యతను ఆమె వివరించారు. అంగన్వాడి కేంద్రంలో పోషకాహారాన్ని అందించడం జరుగుతుందని , అయితే ఇంటి వద్ద కూడా తమ పిల్లలకు తల్లిదండ్రులు పోషకాహారాన్ని అందించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అంజమ్మ, పార్వతి, అంగన్వాడి ఉపాధ్యాయురాలు గోవిందు అంజలి, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



**నూతనకల్ ఏప్రిల్ 9 నినాదం న్యూస్:** ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు వినియోగించుకోవాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కోరారు. బుధవారం మండలం లోని నూతనకల్,ఎర్రపాహడ్, దిర్శనపల్లి,అల్లునూర్,యడవల్లి, తాళ్ళసింగారం, ఎక్కేపల్లి, వివిధ గ్రామాలలో ఐకెపి సెంటర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎస్సిఎస్ చైర్మన్ నాగం జయసుధ, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, ఏపీఎం రమణాకర్, సీసీ,ఐకెపి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కేసులు తప్పవు

• పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9(నినాదం న్యూస్):** మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులు వాహన యాజమానులపై కేసు నమోదు చేస్తామని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద మైనర్లు వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రాఫిక్ రోడ్డు నియమ నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇచ్చి వారిని ప్రోత్సహించకూడదని సూచించారు. మైనర్ డ్రైవింగ్ చేస్తూ మద్యం తాగి వాహనాలను నడుపుతూ ఎదుటి వారి ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తే 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పడేలా చట్టాలు ఉన్నాయని తెలిపారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై యాదయ్య




**చింతపల్లి, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** వి వి ఆర్ ఫౌండేషన్ సహకారంతో మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని స్థానిక ఎస్సై భీమనమోని యాదయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల దాహార్తిని తీర్చడానికి వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వరుకుప్పల వెంకట్రాములు సహకారంతో ప్రెస్ క్లబ్ సభ్యులు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రాములు మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి పనికి తమ ఫౌండేషన్ ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కుంభం పుల్లా రెడ్డి, కుంభం శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి మురళి, గోవింద్ రవి, వెన్నం శేఖర్, పున్నం భీమేశ్వర్, ఖాలేద్, ఎర్ర జగన్, నల్ల శంకర్, ఉప్పల యాదయ్య, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అలీ, గౌరవ అధ్యక్షులు బాబన్న, కోశాధికారి గోవిందు ప్రసాద్, కమిటీ సభ్యులు సతీష్,రేణుక, తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా భోగ్ బండార్



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 09 (నినాదం న్యూస్):** మరిపెడ మండల అనేపురం రెవెన్యూ గ్రామ పంచాయతీ వెంకట్ తండా పంచాయతీ లో భావ సంగ్ మహారాజ్ మాకుల క్షేత్ర నూతన ఆలయంలో మ్యారామ యాడీ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా భోగ్ భండార్ ధప్కార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భముగా జాతి పెద్దలు సప్త భవాని మాతలు అయిన జగజ్జనని మ్యారామ యాడీ, తొల్జా యాడీ, క్యాంకాళి యాడీ, సీతలా యాడీ, హింగ్లాజ్ యాడీ లకు అలాగే ఆరు గురు ప్రపంచ బంజారాల గురువు లు అయిన రాజా భోజ్, దేమా గురు, గయరియ బాపు, హాథీ రామ్ మహారాజ్, సేవలాల్ మహారాజ్, రామ రావు మహారాజ్ మరియు సద్గురువు భావ సంగ్ మహారాజ్ కి పూల దండలు వేసి పూజించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఆర్టీఎస్ అధికారి భూక్యా కస్నా నాయక్, విశిష్ట అతిథి గా లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ రాజ్ కుమార్,గౌరవ అతిథిగా గోర్ సభ జాతీయ అధ్యక్షులు జై సింగ్ నాయక్, గౌరవ అతిథిగా పాలిటెక్నిక్ కాలేజ్ లెక్చరర్ భావసింగ్ నాయక్,గోర్ సభ రాష్ట్ర అధ్యక్షులు మంగీలాల్ నాయక్,లంబాడీ జిల్లా నాయకులు సుధాకర్ నాయక్,డోర్నకల్ నియోజక వర్గ సేవాలాల్ సేన నియోజక వర్గ ఇన్చార్జి నరేష్ నాయక్,గోర్ మాటీ మహబూబాబాద్ నియోజక వర్గ నాయకులు బిట్టు నాయక్, లంబాడీల ఐక్య వేదిక మండల సమన్వయ కర్త గుగులోత్ దేవేంద్ర నాయక్,మండల ఇన్చార్జి దేవేంద్ర నాయక్,లంబాడీల ఐక్య వేదిక జిల్లా విద్యార్థి విభాగ సమన్వయ కర్త బాసు నాయక్,నియోజక వర్గ విద్యార్థి విభాగా సమన్వయ కర్త నితిన్ నాయక్, మంగ్తా నాయక్, లింగ నాయక్,భగ్యా నాయక్,అర్జున్ పూజారి,పాప పూజారి,నెహ్రూ నాయక్ బోడ్, అడ్వకేట్ భూక్యా హరి నాయక్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం

• ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దాంసింగ్



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారి దాంసింగ్ సూచించారు. వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్) కు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో బుధవారం మూడవరోజు స్పెషల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇరువైపులా రోడ్లను, వీధులను శుభ్రం చేశారు. కంపచెట్లను తొలగించి వాల్మీకి, మహాత్మా గాంధీ విగ్రహాల చుట్టూ, గ్రామపంచాయతీ, ఎస్సీ కాలనీ, అంగన్వాడి కేంద్రం, మహిళా సంఘం భవనం దగ్గర చెత్తను తొలగించి చీపుర్లతో వాలంటీర్లు ఊడ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరికి ఒకరు సహకరించుకొని పారిశుధ్యంలో ముందడుగు వేయాలని గ్రామస్తులను ఆయన కోరారు. ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ గ్రామంలో లేకుండా తొలగించారు. భవిష్యత్తులో గ్రామస్తులు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సహాయ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ వెంకటస్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ ఉపకేంద్రాలకు..

# ఎమ్మెల్యే శంకుస్థాపన



**నర్సంపేట, ఏప్రిల్ 9(నినాదం):** నర్సంపేట నియోజకవర్గం లోని గురిజాల,కొండాపూర్, నర్సంపేట పట్టణం ద్వరకపేటలలో మూడు నూతన 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రలకు బుధవారం ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి శంకుస్థాపన చేసి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని మూడు గ్రామాలలో 7.5 కోట్లతో నూతన విద్యుత్ ఉపకేంద్రలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.ప్రతి గ్రామంలో ప్రతి వాడలో ప్రతి ఒక్కరూ కూడా మీటర్ లు తీసుకొని విద్యుత్ అధికారులకు సహకరించాలని అన్నారు. గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు ముఖ్య ప్రాధాన్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు.అదే విధంగా గ్రామంలోకి అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,విద్యుత్ శాఖ అధికారులు, ఎమ్మార్వో ,ఎంపిడిఓ నాయకులు చిట్యాల తిరుపతి రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న విగ్రహా ఆవిష్కరణ




**మహాముత్తారం, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో బుధవారం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చేశారు. మహాముత్తారం గ్రామానికి చెందిన తాటి వెంకటమ్మ బాలయ్య దంపతుల కుమారుడు తాటి రాణి వెంకటేశ్వర్లు దంపతులు ఆలయ ఆవరణలో రూ.1,20లక్షలతో విగ్రహం సమకూర్చి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ గొప్పతనాన్ని బహుజనుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని గౌడ సంఘం సభ్యులు పిలుపునిచ్చారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గడ్డం లింగయ్య, సభ్యులు తాటి లచ్చయ్య గౌడ్ మారగాని బాపుగౌడ్, ముక్కెర రాజయ్య గౌడ్, తాటి బాపు గౌడ్, మార్క రాముగౌడ్, ముక్కెర రాజమల్లు గౌడ్, శ్రీపతి సురేష్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, బుర్ర వెంకటేష్ గౌడ్, శ్రీరామ్ రమేష్ గౌడ్,ముక్కెర చంద్రయ్య గౌడ్, వేముల మధు గౌడ్, మార్కా లింగయ్య గౌడ్, గడ్డం శేఖర్‌గౌడ్, గట్టు మల్లయ్య గౌడ్, కాసగోని శంకర్ గౌడ్, ముత్యాల సదువలి గౌడ్, పాలకుర్తి తిరుపతి గౌడ్, వేముల సమ్మయ్య గౌడ్, రాజేష్ గౌడ్, వేముల వెంకటేష్ గౌడ్, సుధాకర్ గౌడ్, ముక్కెర లచ్చన్నగౌడ్, మార్క శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచికలపేటలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర



**ఎల్కతుర్తి, ఏప్రిల్9(నినాదం న్యూస్):** మండలంలోని పెంచికలపేట. వల్భపూర్. వీరనాయణపూర్. కోతులనడుమ. గ్రామాలలో జై బాపు జై బీమ్ జై సంవిధన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిజెటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కొనసాగింది ఈ కార్యక్రమానికి ఎల్కతుర్తి మండల కోర్డినేటర్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి పిసిసి సభ్యులు బొమ్మనపెల్లి అశోక్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్. మాజి మండల అధ్యక్షుడు సూకినే సంతాజీ.మాజి సంగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వర్ రావు. మహిళ అధ్యక్షురాలు సుస్మారెడ్డి. పంచికలపేట గ్రామ శాఖ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ వివిధగ్రామాల అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో నిందితుడికి 20ఏండ్ల జైలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామానికి చెందిన గౌరవేణి అర్జున్‌కు 20ఏండ్ల జైలు శిక్షతో పాటు రూ.15వేల జరిమానా విధిస్తూ జిల్లా కోర్టు తీర్పు వెలువరించింది. 2020 సంవత్సరంలో మండలానికి చెందిన ఒక మైనర్ యువతని అత్యాచారం చేసినందుకు అర్జున్‌పై అత్యాచారం ఫోక్సో చట్టం కింద అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ గా పని చేసిన ఎస్సై రాజు కేసు నమోదు చేయగా కాటారం డిఎస్పీగా ఉన్న ప్రస్తుత అడిషనల్ ఎస్పీ భూపాలపల్లి జిల్లా బి కిషన్ సార్ కోర్టులో చార్జ్ షీట్ ఫైల్ చేశారు. కేసు విచారణలో నిందితుడు అర్జున్ పై నేరం రుజువు కావడంతో భూపాలపల్లి జిల్లా కోర్టు న్యాయమూర్తి పి. నారాయణబాబు నిందితునికి 20 ఏండ్ల జైలు శిక్ష, రూ.15వేల జరిమాన విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో జిల్లా కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విష్ణువర్ధన్ రావు వాదనలు వినిపించగా కోర్టు లైసనింగ్ ఆఫీసర్ జి. వెంకన్న ఏఎస్ఐ ఆధ్వర్యంలో కోర్టుకానిస్టేబుల్ కే. రమేష్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారు. కాగా మైనర్ బాలిక అత్యాచారం కేసులో నాలుగేండ్ల తర్వాత నిందితుడికి శిక్ష విధించడంలో సమర్థవంతంగా పనిచేసిన అప్పటి దర్యాప్తు అధికారిని, కేసు ట్రయల్ లో భాగంగా సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టడానికి కృషి చేసిన ప్రస్తుత కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జున రావు, మహాముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్, పీపీ కోర్టు లైజనింగ్ ఆఫీసర్, కోర్టు పిసిలను ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవనం

• ఆల్వాల్ ప్రాజెక్టు సిడిపివో స్వాతి




**జవహర్‌నగర్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవనం పొందవచ్చునని పిల్లల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలని ఆల్వాల్ ప్రాజెక్టు సిడిపిఓ స్వాతి పిలుపునిచ్చారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ అంగన్వాడి కేంద్రంలో టీచర్ జయ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ స్వాతి సూపర్వైజర్ ధనలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని మొదటి దశపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. శరీరంలో అధిక కొవ్వు పేరుకు పోతే ఉబకాయం వస్తుందని పిల్లలను అధికంగా మొబైల్ ఫోన్లకు టీవీలకు అలవాటు పడకుండా మైదానాల్లోని ఆటలకు అలవాటు చేయాలని తెలిపారు. సమతుల ఆహారంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం శారీరక శ్రమ అవసరమని పేర్కొన్నారు. పోషణ్ పక్వాడ ప్రాముఖ్యతను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్పర్ నాగమణి బాలింతలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్‌లో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో రంగారెడ్డి నగర్ డివిజన్ ఆదర్శనగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి పాల్గొన్నారు. అందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు 127 రంగా రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు బుయ్యని శివ అధ్వర్యంలో ఆదర్శ్ నగర్ ఎన్ .టీ .ఆర్ విగ్రహం నుండి సుమిత్ర నగర్ వరకు నిర్వహించిన పాదయాత్ర లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి తో కలిసి మాజీ మున్సిపల్ చైర్మన్ జైరామ్, మేడ్చల్ జిల్లా ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్లయ్య కాక , మైనార్టీ నాయకులు జలీల్ ఖాన్, మొహ్మద్ ఉస్మాన్, కార్యం ప్రకాష్, కె.శ్యామ్ బాబు, పాషా భాయ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు మాధవి రాణి, చిన్నమ్మ, లక్ష్మీ రెడ్డి, లక్ష్మీ, లీలా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం దేశ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను ప్రజలందరికీ తెలియచేస్తూ, జాతిపిత మహాత్మా గాంధీ రాజ్యాంగ రచయిత అంబేద్కర్ త్యాగాలను తెలియచేస్తు ప్రజలను చైతన్యవంతం చేయడం కోసమే ఈ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి..

• ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పలు ప్రాంతాల్లో జరగబోయే శు భకార్యాలకు హాజరుకావాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ఇటీవలే అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన సి ఎం ఆర్ ఎఫ్ పత్రాలను బుధవారం అందజేశారు. లబ్ధిదారులలో దుంపటి కిషన్ రూ.52,500/లు, కాదలి దుర్గాప్రసాద్ కు రూ.40,000/- ,ముచర్ల రమాదేవి కి రూ.30,000/ల సి ఎం ఆర్ ఎఫ్ పత్రాలను కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.శివకుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,సంజీవ్ కుమార్, అరుణ్ కుమార్, మాక్బుల్, మోటే శ్రీనివాస్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలలో నిర్వహించే ఉత్సవాలకు హాజరుకావాలి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ పరిధిలోని గాలి పోచమ్మ బస్తీలో నూతన శ్రీ వీరబ్రహ్మం స్వామి దేవాలయం ఆహ్వానం పత్రిక, శ్రీ రామ్ నగర్ "ఎ" లోని శ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ కళ్యాణ మహొత్సవ వేడుకలకు హాజరుకావాలని బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి కి ఉత్సవాల నిర్వాహకులు ప్రత్యేకంగా ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ కు గాలి పోచమ్మ బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో జరుగు ఉత్సవాలకు హాజరుకావాలని కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి ఆలయ నిర్వహకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గాలి పోచమ్మ బస్తి నరసింహా జగదీష్ గుప్తా మురలీకృష్ణ మెమొరీ సతీష్ గౌడ్, వేమూరి నరేష్ గౌడ్, ఊరికి లక్ష్మణ్ గౌడ్, ధార రాజేష్, ఖన్నా హరాస్, బిజెపి నాయకులు రచ్చ చక్రధర్, నరసింహా, మురలీకృష్ణ, మధు, వైకుంఠం, సుందర్ రావు, శివ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌బీ కాలనీలో యూజీడీ పనులు

• శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్09(నినాదం న్యూస్):** హెచ్ బి కాలనీ డివిజన్ ఫేజ్-1 ఓం శాంతి బిల్డింగ్ గల్లీలో 2 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు బుధ వారం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, కార్యక్రమంలో వాటర్ వర్క్స్ వేణుగోపాల్, ఏఈ లింగారావు, కాలనీ అధ్యక్షులు శివరాం ప్రసాద్, ప్రతాప్ రెడ్డి, శివప్రసాద్, ఎన్ఎన్ చారి, హరికృష్ణ, కాళిదాస్, దేవేందర్ కుమార్, బాలయ్య గౌడ్, చారి, మల్లేష్ గౌడ్, పూస రమేష్, మరియు బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, నిసార్ అహ్మద్ గోరి, నవీన్ మరియు కాలనీ నాయకులు పాల్గొన్నారు.

## బాలికలకు, మహిళలకు రాచకొండ షీ టీమ్స్ అండ

• ఉమెన్ సేఫ్టీవింగ్ డిసిపి ఉషారాణి



**కాప్రా, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** బాలికలను, మహిళలను వేధించే పోకిరిలను రాచకొండ షీ టీం పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తే లేదని మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ డీసీపీ టీ ఉషారాణి సూచించారు. మహిళలను యువతులను వేధించిన ఈవ్ టీజర్లకు రాచకొండ క్యాంప్ కార్యాలయంలో బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపీ మాట్లాడుతూ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, స్కూలు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీం డెకాయ్ ఆపరేషన్స్ చేస్తున్నట్లు తెలిపారు. వేధింపులకు గురి చేస్తున్న 203 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఫోన్ ద్వారా వేధించిన కేసులు 30, సోషల్ మీడియా యాప్ ద్వారా 87, నేరుగా వేధించినవి 132, వాటిలో క్రిమినల్ కేసులు 14, నమోదు చేసిన కేసులు 84, మరో 116 మందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణే ధ్యేయం

• క్షేత్రస్థాయిలో పర్యటించిన బాచుపల్లి ఎమ్మార్వో పూల్‌సింగ్ చౌహన్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూముల పరిరక్షణె ధ్యేయంగా తన వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తానని ప్రభుత్వ భూముల పరిస్థితులను తహసిల్దార్ స్వయంగా వెళ్లి పరిశీలించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు బిక్షపతి యాదవ్, నరేంద్ర చౌదరి, ప్రసాద్, రాజు అభ్యర్థన మేరకు బుధవారం బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహన్ వివిధ సర్వేనెంబర్లలో పర్యటించి ప్రభుత్వ భూములను కాపాడాలని, ప్రభుత్వ భూములలో వెలిసిన అక్రమ కట్టడాలను వెంటనే తొలగించుకోవాలని, వారు తొలగించని పక్షంలో వారిపైన కేసులను నమోదు చేస్తున్నామని తహసిల్దార్ హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడాలని లక్ష్యంతోనే పనిచేస్తున్నామని కాకపోతే చర్యలు తీసుకోవడానికి కొన్నిసార్లు ఆలస్యమైన, ఎన్ని రాజకీయ ఒత్తిడిలు వచ్చినా తట్టుకొని ప్రభుత్వ భూములను కాపాడుతున్నామని పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలోనే సబ్ స్టేషన్ కు ఐదు ఎకరాలు కేటాయించామని కలెక్టర్ ఉత్తర్వుల మేరకు రెవెన్యూ డిపార్ట్మెంట్ పనిచేస్తుందన్నారు. ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే వారి పైన కట్టిన కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా అవసరమైతే పోలీస్ కేసులు కూడా పెడతామని ఈ సందర్భంగా కబ్జాదారులను తహసీల్దార్ హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడడానికి క్షేత్రస్థాయిలో పర్యటించిన స్థానిక ఎమ్మార్వో కు బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## వార్షికోత్సవానికి ముస్తాబైన మరకత లక్ష్మీ గణపతి ఆలయం



**అల్వాల్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** కానాజిగూడ డైరీ ఫామ్ రోడ్లో వెలిసిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 16 నుండి 18 వరకు జరుపుటకు సకల ఏర్పాట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని దేవస్థానంలో అంగరంగ వైభవంగా సభక్తి పూర్వకంగా జరిగే నవమ వార్షిక బ్రహ్మోత్సవాల కు విచ్చేయు భక్తులకు ఆహ్వానం పలుకుతున్నామని ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. ఈ మూడు రోజుల బ్రహ్మోత్సవాలలో అనేక రకమైన హొమాలు నిర్వహిస్తారని ఈ మూడు రోజులు పాల్గొనే భక్తులు రూపాయలు18000 ముందుగానే చెల్లించి గోత్రనామాలతో ఆలయంలో సంప్రదించాలని ఆయన భక్తులను కోరారు. వారికి మరకత గణపతి లాకెట్టు సిల్వర్ డాలర్ మహా ప్రసాదంగా ఉచితంగా ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

# పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలి

• సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ50ను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్,మండల కమిటీ సభ్యులు, కామ్రేడ్ బి సత్యం, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం షాపూర్ రైతుబజార్ నుండి శుభం హొటల్ వరకు నిరసన ర్యాలీ అనంతరం నిర్వహించి షాపూర్ ప్రధాన రోడ్ పై నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర రూ: 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర రూ:876 నుండి రూ: 905 పెరగడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి, పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, ప్రజలపై గ్యాస్ బండ భారం మోపటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఈ దేవదానం, డి కరుణాకర్, రావుల స్వాతి, ఎస్.కె కలీల్, జి వెంకన్న, భాష దుర్గనాయక్, యాదవరెడ్డి, నర్సింహులు, గోపి, సాదులు , తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీ కుమారుడు శంతన్ కుమార్ గ్రూప్ -1 ర్యాంకర్

• రాష్ట్ర స్థాయిలో 30వ ర్యాంక్, మల్టీజోన్-2లో 12వ ర్యాంక్

• అభినందించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్09(నినాదం న్యూస్):** రాచకొండ కమిషనరేట్ లో స్పెషల్ బ్రాంచి ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న బుసిరెడ్డి రవీందర్రెడ్డి కుమారుడు శంతను కుమార్ రెడ్డి ఇటీవల విడుదలైన టీజీపీఎస్సీ గ్రూప్ వన్ పరీక్షా ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 30వ ర్యాంక్, మల్టీజోన్-2లో 12వ ర్యాంక్ సాధించిన సందర్భంగా కమిషనర్ సుధీర్ బాబు అభినందించారు. ఇలాగే ప్రిపరేషన్ కొనసాగించి యూపీఎస్సీ పరీక్షలలో కూడా ఉత్తీర్ణత సాధించాలి అని ఈ సందర్భంగా కమిషనర్ ఆకాంక్షించారు. టీజీపీఎస్సీ 30వ ర్యాంక్ సాధించిన శంతన్ కుమార్ రెడ్డి కూడా తండ్రి లాగానే డీఎస్పీ అవుతుండటం గమనార్హం..

## చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

• మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**అల్వాల్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** ఎండాకాలంలో ప్రజలకు స్వచ్ఛమైన చల్లటి మంచినీరు ఉచితంగా అందించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మల్కాజ్ గిరి చౌరస్తాలో గోగికర్ అరుణ్ కుమార్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంనీ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, మల్కాజ్ గిరి ఇంచార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి, బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, శ్రీనివాస్ ,సీనియర్ నాయకుడు చంద్రశేఖర్, డివిజన్ ప్రెసిడెంట్లు సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, పిట్టల శ్రీనివాస్, శంకర్, ఆలేటి సాయి బాబా,యువరాజ నాయకులు చరంజీత్ గౌడ్, సాయి కిషోర్, సురేష్ సింగ్,సయ్యద్ మబ్బు,పిట్టల నాగరాజు, నిరుగొండ వినయ్, సంజు, నిరుగొండ నరేందర్,మహిళ నాయకులు శారద, నజియా, లక్ష్మి, శారద, తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా జరుపుకుందాం


• మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్



**చేవెళ్ల, ఏప్రిల్ 09(నినాదం న్యూస్):** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారం నిర్వహించాలని మాల మహా నాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్ అన్నారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నినాదం పాత్రికేయునితో మాట్లాడుతూ అంటరాని ప్రజలకు విద్యను అందించడానికి ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసిన మహానీయుడు మా జ్యోతిరావు పూలే అన్నారు. 18 శతాబ్దంలో అంటరానితనం బుసలు కొడుతున్న తరుణంలో సమాజంలోని శుద్ర,అతిశద్ర ప్రజలను అక్షరాసులను చేయడానికి సమరసిల ఉద్యమాలు చేశారు. సమాజంలోని ఆయనను ఎన్నో అవమానాలకు గురి చేశారు. కూడా భార్య కూడా విద్య నేర్పి, వెలివాడలకు పంపించి ఆయా ప్రజలకు అక్షరాలు నేర్పమని చెప్పారు. మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతిని రాష్ట్ర ప్రభుత్వ%శీ% అధికారికంగా నిర్వహించాలని కోరారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి తోడ్పడిన జ్యోతిబాపూలే జయంతిని ప్రతి మండల, గ్రామ కేంద్రాలలో ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా పెట్టాలని అన్నారు. ఆధునిక కాలంలో కూడా ఇంకా అంటరానితనం కొనసాగడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే అన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ సమాన అవకాశాల కోసం ఉదృత ఉద్యమాలు చేయాలన్నారు.

## ఘనంగా రాముల వారి పట్టాభిషేకం

• పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్09,(నినాదం న్యూస్):** ఆ భగవంతుణ్ణి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజల మీద వుండాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ రామాలయం లో జరిగిన పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెంచిన ధరలు వెంటనే తగ్గించాలి

• సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి తోటపల్లి శంకర్



**జవహర్‌నగర్, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** అంతర్జాతీయంగా గ్యాస్ సమరు ధరలు తగ్గుతుంటే భారతదేశంలో పెరగడం విడ్డూరంగా ఉందని బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ధరలను తగ్గించి ఒకేసారి పెంచడంతో పేద ప్రజలు భరించలేరని వెంటనే కేంద్ర ప్రభుత్వం చమురు తగ్గించాలని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి తోటపల్లి శంకర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ చమురు ధరలను పెంచడాన్ని నిరసిస్తూ మహిళ సమైక్య మండల అధ్యక్షురాలు జయమ్మ ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన రహదారిపై గ్యాస్ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ నిత్యవసర ధరలు పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి ప్రభుత్వం హిందువుల పేరుతో పబ్బం గడుపుకోవడమే తప్పితే దేశ ప్రజలకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. పేదలకు తిండి విద్య ఆరోగ్యం దూరం చేయడమే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం పనిచేస్తూ దక్షిణ భారతదేశంలోని వ్యాపారస్తులకు లక్షల కోట్లు కట్టబెట్టడం కోసమే పని చేస్తుందని ప్రశ్నించారు. పెంచిన గ్యాస్ చమురు ధరలు తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూప, ఎల్లయ్య, సత్యం, సాగర్ ,మల్లికా, భారతమ్మ, నగేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శంకర్‌గౌడ్ మృతి పార్టీకి తీరని లోటు



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** సీనియర్ నాయకులు కొమరగౌని శంకర్ గౌడ్ మృతి పార్టీకి తీరని లోటు అని, కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బుధవారం శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమరగౌని శంకర్ గౌడ్ మృతి చెందిన విషయం తెలియగానే పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కాజా గూడలో వారి నివాసానికి వెళ్లి శంకర్ గౌడ్ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ గౌడ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, శంకర్ గౌడ్ మృతి చెందడం చాలా బాధకరమైన విషయం అని, ఆయన మరణం తీరని లోటు అని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి మనసారా ప్రార్థిస్తున్నానని, వారికి సద్గతి ప్రాప్తించాలన్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనసారా ఆ భగవంతున్ని ప్రార్థిస్తూన్నానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ గౌడ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

- 6 గ్యారంటీలను అమలు చేస్తూ ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్
- పాదయాత్రలో మార్కెట్ కమిటీ
- చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మండల ఇన్చార్జి గడ్డం విలాస్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 9(నినాదం న్యూస్):** చిగురుమామిడి:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను,భారత రాజ్యాంగాన్ని పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్, మండల ఇన్చార్జి గడ్డం విలాస్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం లంబాడిపల్లి,రేకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర రెండు గ్రామాల్లో పెద్ద ఎత్తున కొనసాగింది. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని,సార్వభౌమత్వ, సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగం నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్ణ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికి సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగాము కల్పించిం దన్నారు.ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసావధ్యత నెల కొల్పుతున్నాయని,విభేదాలు సృష్టిస్తూ రాజకీయం మనగాద కోసం విద్వేషాలు రెచ్చగొడుతు న్యాయన్నారు. ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికి సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను ముందు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని,కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్, జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, దాసరి ప్రవీణ్ కుమార్ నేత,వంగర మల్లేశం, కాటం సంపత్ రెడ్డి,అర్బన్ బ్యాంకు డైరెక్టర్లు ముక్కు భాస్కర్, నాగుల,సతీష్,మార్క రాజు, మాజీ సర్పంచులు పిట్టల రతిత శ్రీ వాస్,శ్రీమూర్తి రమేష్, గ్రామ శాఖల అధ్యక్షులు గాడె పాక సునీల్,వంద బోయిన సంపత్ యాదవ్, పూదరి వేణుగోపాల్ గౌడ్, వంటకాల సంపత్ రెడ్డి, మహమ్మద్ కుదుబుద్దీన్, ఎనగందుల లక్ష్మణ్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్సి సెల్ మండల అధ్యక్షుదు అందెమేకల పరశురాములు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహ్మద్ పాషుద్దీన్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, బోయిని వంశీ కృష్ణ, గట్టు ప్రశాంత్, ఐనుగాల కిష్టారెడ్డి, వంగాల రాఘవరెడ్డి, చందబోయిన రాజు యాదవ్, జెట్టి సంపత్, పెసరి పరశురాములు, పెసరి వెంకన్న, జెట్టి రవీందర్, బొట్ల ముందయ్యపాల్గొన్నారు.

## ఏసీపీని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ చైర్మన్

- సీతారాముల కళ్యాణానికి పోలీసు సేవలు చిరస్మరణీయం
- ఇల్లంతకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు



**జమ్మికుంట, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** హుజురాబాద్ ఏసీపీ సిహెచ్ శ్రీనివాస్ జీని బుధవారం హుజురాబాద్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఇల్లంతకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ అపర భద్రాద్రిగా పేరు పొందిన ఇల్లంతకుంట లోని సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చొరవ తీసుకొని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన శ్రీనివాస్ జీని మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి కృతజ్ఞతలు తెలుపడం జరిగిందని రామారావు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాటు కోసం అహర్నిశలు కష్టపడ్డ పోలీసులకు తమ పాలకవర్గం నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారని బ్రహ్మోత్సవాల విజయవంతం కావడానికి పోలీస్ శాఖ అందించిన సహకారం మరువలేనిదని రామారావు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఆలయ ధర్మకర్తలు గోడిషాల పరమేష్ గోలి కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## తేనెటీగల, పుట్టగొడుగుల పెంపకంపై రైతులకు శిక్షణ



**జమ్మికుంట, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** తేనెటీగల, పుట్టగొడుగుల పెంపకంపై రైతులకు ఎస్సార్ యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల, స్థానిక కెవికె ఆధ్వర్యంలో బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోతుకులగూడెం గ్రామంలో శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ యూనివర్సిటీ అధ్యాపకులు, కె వి కే శాస్త్రవేత్తలు జి శ్రీకర్ రెడ్డి, డాక్టర్ డబ్ల్యూ సింగ్, డాక్టర్ గిరీష ,విష్ణువర్ధన్ ,అశోక్ మాట్లాడారు. రైతులకు అదనపు ఆదాయము వైపుగా నడిపించే విధంగా ఈ శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పెంపకంలో పెట్టుబడి ఆదాయము గురించి వివరించారు. కేవలము 2500 పెట్టుబడితో రెండు నెలల్లో ఐదు వేల లాభము ,ఒక సంవత్సరంలో 25వేల లాభము పొందవచ్చని వివరించారు. శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ యూనివర్సిటీ విద్యార్థులు ఎం మల్లేశ్వరి, డి సాద్విత, కే నిషా, డి శృతి, కె వందన, కె అభినయ, సిహెచ్ వర్షిత, సిహెచ్ కీర్తన పాల్గొన్నారు.

## విద్యార్థుల హక్కుల కోసం స్థాపించిందే ఎన్ ఎస్ యుఐ

- జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇమ్రాన్
- ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**జమ్మికుంట, ఏప్రిల్ 9(నినాదంన్యూస్) :** విద్యార్థుల సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా ఆనాడు ఎన్ఎస్యుఐ ని స్థాపించడం జరిగిందని జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ అన్నారు. బుధవారం ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావం దినోత్సవంగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఎన్ఎస్యుఐ జెండా ఎగరవేసి మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయిని రవి తో కలిసి ఇమ్రాన్ మాట్లాడుతూ, 1971 ఏప్రిల్ 9వ తేదీన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విద్యార్థుల హక్కుల సాధన కోసం నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా స్థాపించడం జరిగిందని అప్పటినుండి ప్రతిరోజు విద్యార్థుల పక్షాన నిరుద్యోగుల పక్షాన పోరాటాలు చేస్తూ ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపించిన ఘనత ఎన్ ఎస్ యు ఐ కి దక్కిందని ఆయన అన్నారు. సమస్య ఎంత పెద్దదైనా స్పందించడంలో విద్యార్థి సంఘాలలో మొదట నిలిచేది నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతంలో రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసిన డాక్టర్ బల్మూరి వెంకట్ ఆధ్వర్యం లో విద్యార్థుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో పోరాటాలు చేసామని సమస్య ఎక్కడ ఉత్పన్నమైన భయపడకుండా సమస్యలపై గల మేత్తేది ఎన్ఎస్యుఐ మాత్రమే అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇమ్రాన్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరశురాం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు శ్రీకాంత్ కాంగ్రెస్ నాయ కులు రాకేష్ అజ్మత్ వెంకటేష్ సాయి చరణ్ శ్రీను అలీ షరీఫ్ శ్రీనాథ్ విష్ణు రితీష్ వెంకటేష్ బాబు శ్రీహరి హరీష్ భారత్ క్రాంతి పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్‌యుఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### డిసిసి కార్యాలయంలో జండా ఆవిష్కరించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి




**కరీంనగర్, ఏప్రిల్ 9(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్యుఐ)54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం డిసిసి కార్యాలయంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎన్ఎస్యుఐ జండా ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేశారు.ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎన్ఎస్యుఐ జిల్లా నాయకుడు బసవేని తేజస్, ఎన్ఎస్యుఐ రాష్ట్ర నాయకుడు తాళ్ల సుమంత్ ఆధ్వర్యంలో జరిగినవి.ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, 1971 లో మాజీ ప్రధాని ఉక్కుమహిళ ఇందిరా గాంధీ విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం ఎన్ఎస్యుఐని స్థాపించారని యాభై అయిదు సంవత్సరాలుగా విద్యార్థుల కోసం ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి ఒక శక్తిగా ఎన్ఎస్యుఐ ఎదిగిందని ఎన్ఎస్యుఐ నుండి రాష్ట్ర,దేశ రాజకీయాల్లో గొప్ప నాయకులుగా ఎదిగారని నరేందర్ రెడ్డి అన్నారు.మొదట నరేందర్ రెడ్డి ఇందిరాచౌక్ వద్ద ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుండి ఎన్ఎస్యుఐ నాయకులు కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీతో డిసిసి ఆఫీస్‌కు చేరుకుని జండా ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పెద్దపల్లి జిల్లాల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండితాజ్, అక్బర్ అలీ ఎన్ఎస్యుఐ నాయకులు సాయి,కోరేపు వెంకటేష్, అజయ్,విక్రమ్ గౌడ్ తది తరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ ఒలంపియాడ్లో ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన అల్ఫోర్స్ విద్యార్థి



**కరీంనగర్, ఏప్రిల్ 9(నినాదం న్యూస్):** ఆంగ్ల భాషకు విశిష్టత ఉన్నదని, ప్రపంచంలో అత్యధిక జనాబా ఆంగ్ల భాషలో మాట్లాడుతారని, ఆంగ్ల భాష ద్వారా అంతర్జాతీయ ఖ్యాతిని సొంతం చేసుకుంటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థి జాతీయ స్థాయి యునిఫైడ్ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో ఆల్ ఇండియా 3వ ర్యాంకు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆంగ్ల భాష ద్వారా ఖ్యాతి పొందడమే కాకండా ఉద్యోగ సాధన కూడా సులభతరం చేయగలుగుతామని తెలుపుతూ ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష ద్వారా ఆసక్తి కనబర్చడమే కాకుండా ధారళంగా మాట్లాడేందుకు కృషి చేసి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవడం ద్వారా ఉత్తమంగా సమాజంలో ఉంటారని వారు తెలిపారు.పాఠశాల స్థాయిలో విద్యార్థులకు నిపుణలైన ఉపాధ్యాయులచే విద్యనందిస్తు రోజు వారి మరియు వారాంతపు పరీక్షల ద్వారా వారి నైపుణ్యాన్ని పరిక్షించడమే కాకుండా వారు ధారాళంగా మాట్లాడేందుకు ప్రోత్సాహం ఇస్తున్నామని చెప్పారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తూ వారికి కావాల్సిన చేయూతను అందజేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో హైదారాబాదికి చెందిన ప్రముఖ పోటీల సంస్థల అయిన యునిఫైడ్ కౌన్సిల్ వారు నిర్వహించినటువంటి జాతీయ స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో పాఠశాలకు చెందిన ఎం. శీవేన్ రెడ్డి, 7వ తరగతి, అత్యుత్తమ ప్రదర్శనను కనబర్చి జాతీయ స్థాయిలో 2వ ర్యాంకు సాధించడంతో పాటు రూ 10,000 నగదు బహుమతిని గెల్చుకోవడం చాలా గొప్ప విషయమని ప్రశంసిస్తూ విజేతకు ప్రశంసా పత్రం బహుకరించారు.ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఐటి నాగపూర్ టెస్ట్‌లో పారమిత పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్, ఏప్రిల్ 9(నినాదం న్యూస్):** ఎన్ఐటి నాగపూర్ లో ఇటీవల నిర్వహించిన డెక్బర ఆక్సెస్' 25, ఆప్టిట్యూడ్ టెస్ట్ లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు 7వ తరగతి సారాసర్ఫరాజ్, 8వ తరగతి లింగాల హర్షిత, 9వతరగతి కందుకూరి రిషిత అత్యుత్తమ ప్రతిభ కనబరచి రెండవ రౌండ్ కి అర్హత సాధించారు. నాగపూర్ ఎన్ఐటి మార్చి 22, 23 తేదీలలో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీలలో పలు రాష్ట్రాల విద్యార్థులు నాలుగు విభాగాల క్రింద పాల్గొనగా 2వ విభాగంలో 9వ తరగతి చదువుతున్న కందుకూరి రిషిత అద్భుత ప్రతిభ కనబరచి ఈ పోటీలో మొదటి స్థానంలో నిలిచి 8,000/- నగదు పురస్కారం అందుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విధ్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. పారమిత పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, హనుమంతరావు, టి. యస్వి. రమణ, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్ సమన్వయకర్తలు ఉపాధ్యాయులు అభినందించారు.

## కేంద్ర ప్రభుత్వం వెంటనే వక్ఫ్ సవరణ బిల్లులు రద్దు చేయాలి

### సైఫ్ ఉల్లా ఖాలీద్, టిపిసిసి మైనారిటీ సెల్ వైస్ చైర్మన్




**కరీంనగర్, ఏప్రిల్ 9(నినాదం న్యూస్):** టీపీసీసీ మైనారిటీ సెల్ వైస్ ఛైర్మన్ సైఫ్ ఉల్లా ఖాలీద్ ఈ నెల 13న హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లుకు నిరసనగా చేపట్టనున్న మిలియన్ మార్చ్‌కు సంబంధించి కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు ఇంచార్జ్‌గా నియమితులైనారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు, చేసిన ఈ ప్రెస్ మీట్‌కు విచ్చేయడం జరిగింది.అనంతరం వారు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులతో పాటు పలువురు మైనారిటీ నేతలతో కలిసి జిల్లా కలెక్టర్‌కి వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ,కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ కు వ్రాసిన వినతి పత్రంలో పొందుపరిచిన అంశాలపై సైఫ్ ఉల్లా ఖాలీద్ మాట్లాడుతూ, ప్రస్తుతం పార్లమెంటులో ఆమోదించబడిన వక్ఫ్ సవరణ చట్టం 2024 ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,తెలంగాణ మైనారిటీ శాఖ, కాంగ్రెస్ వైస్ చైర్మన్‌గా, ప్రతిపాదిత సవరణలకు సంబంధించి అభ్యర్థనలు వినిపిస్తున్నాము ఇది తెలంగాణ భారతదేశంలోని ముస్లిం సమాజానికి విస్తృత పరిణామాలను కలిగిస్తుందని మేము నమ్ముతున్నాము.వక్ఫ్ సవరణ బిల్లు 2024 వక్ఫ్ సంస్థను బలహీనపరిచే ప్రయత్నం, ఇది వక్ఫ్ ఆస్తుల నియంత్రణ, పరిపాలన నిర్వహణలో అనవసర జోక్యాన్ని అనుమతిస్తున్నట్లుగా ఉంది, ప్రతిపాదిత సవరణలు జిల్లా కలెక్టర్లకు అధిక అధికారాలను మంజూరు చేస్తాయి, ఇది పక్షపాత నిర్ణయాలకు దారితీసే అవకాశం ఉంది వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందన్నారు.ఈ నెల 13 న సేవ్ వక్ఫ్ పేరుతో, కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై సా.4గం.కు రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున మిలియన్ మార్చ్ చేపట్ట బోతున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు పెద్దపెల్లి కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఎస్. కె. అక్బర్ అలీ, సిరిసిల్ల కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఎస్. కె. సాహెబ్, జిల్లా ఉపాధ్యక్షులు నెహల్ అహ్మద్, లఏక్ ఖాద్రి, నాయకులు ఖాజా ఖాన్, ఎండి కలిముద్దీన్, సయ్యద్ కరీం, ఎండి ఫెరోజ్, జమాలుద్దీన్, వికార్ అహ్మద్ ఖాన్, జహంగీర్, రఫీక్, హనీఫ్ షబానా మహమ్మద్ ఆరిఫ్ ఖాన్ షాకీర్ బషీర్ అల్తాఫ్ అహ్మద్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారుని ఇంట్లో సన్న బియ్యంతో భోజనం

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 9(నినాదం న్యూస్):** కరీంనగర్ జ్యోతినగర్ లోని సన్న బియ్యం లబ్ధిదారులు బోనాల భారతి శంకర్ ఇంట్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల లబ్ధిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని స్వయంగా ఫోన్ చేసి మాఇంటికి భోజనానికి రావాలని నన్ను ఆహ్వానించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కటౌట్ ఏర్పాటు చేసుకొని కటౌట్ ముందు కూర్చోబెట్టి నాకు భోజనం పెట్టారని నరేందర్ రెడ్డి తెలిపారు.గతంలో దొడ్డు బియ్యం తినలేక ఇబ్బందులు పడ్డామని దళారులు మా ఇండ్ల చుట్టూ దొడ్డు బియ్యం కొంటామని తిరుగేవారని ఇప్పుడు ఆబాధ తప్పిందని అన్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైఖ్య అధ్యక్షురాలు పెద్దిగారి పద్మ, తిరుపతి,పుల్లల దేవేంద్ర, శోభారాణి, గడ్డల కోమలత, దయ్యాల మమత తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు



**జమ్మికుంట, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** స్నేహం అంటే ఇదేరా అని పాట పాడుకోవడం కాకుండా కష్టాల్లో ఉన్న స్నేహితుడు కుటుంబాన్ని ఆదుకోవడంలో పూర్ణ సంతృప్తి వేరు అని ఆ చిన్ననాటి మిత్రులు నిరూపించారు.సృష్టిలో స్నేహాన్ని మించింది మరొకటి లేదని ఆపదలో ఉన్న తోటి మిత్రుడు అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబానికి అండగా మేమున్నామంటూ తమ ఆత్మీయ ఉదారత చాటుకోవడమే కాకుండా ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు చిన్ననాటి స్నేహితులు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలోని పాఠశాలలో కల్లేపల్లి మురళి బాల్య మిత్రులతో కలిసి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం చేశాడు. తన తోటి స్నేహితులు వివిధ వృత్తుల్లో స్థిరపడి ఉండగా చిన్ననాటి స్నేహితుడైన కల్లేపల్లి మురళి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గతంలో మురళి భార్య సైతం మృతి చెందడంతో ఆ కుటుంబ పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు తమకు తోచిన విధంగా డబ్బులను జమ చేసి దాదాపు 18,500 కుటుంబ సభ్యులకు అందజేశారు. అంతేకాకుండా చిన్ననాటి మిత్రుడు పిల్లలకు తామంతా అండగా ఉన్నామని కష్ట కాలంలో ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో పాటు ఆ పిల్లలకు మార్గదర్శకం చూపే విధంగా ఆలోచనలు చేస్తూ అండగా ఉంటున్నారు. చిన్ననాటి మిత్రుడికి మేమంతా అండగా ఉన్నామంటూ చేయూతని అందించడం గొప్పదనమని స్థానికులు కొనియాడారు.

## పెరిగిన పెట్రోల్ గ్యాస్ ధరలతో పేద ప్రజలకు భారం


### కార్పొరేట్ సంస్థలకు లాభాలు అందించడమే కేంద్ర ప్రభుత్వ విధానం

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము




**జమ్మికుంట, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** పేద మధ్యతరగతి కుటుంబాల పై భారం మోపడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అందుకు నిదర్శనమే జరిగిన పెట్రోల్ గ్యాస్ ధరలు అని సిపిఎం పార్టీ ఇల్లంతకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాము అన్నారు. బుధవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానం సరైనది పద్ధతి కాదని అన్నారు పెంచిన ధరలు పేద మధ్య తరగతి ప్రజల మీద అధిక భారం పడుతుందని అన్నారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగుతున్నప్పటికీ దేశంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం మాత్రం ధరలను పెంచుకుంటూ పోతుందని విమర్శించారు. ఇప్పటికే నిత్యవసరాల ధరలతో అతలకుతులమవుతున్న మధ్య తరగతి పేద ప్రజలపై ఒక నెల సుమారు 600 కోట్ల భారం పడుతుందని వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు .

## పూలే జయంతి ఉత్సవాలను నిర్లక్ష్యం చేయడం సరికాదు




**కరీంనగర్, ఏప్రిల్ 9(నినాదం న్యూస్):** మహనీయులలో ఒకరైన మహాత్మా జ్యోతిబాపూలే జయంతి ఈనెల 11వ తేదీ శుక్రవారం రోజున జయంతి సందర్భంగా జిల్లా బీసీ వెల్ఫేర్ శాఖ ఇప్పటివరకు ఏర్పాట్లు చేయలేకపోవడం బాధాకరమని బీసీ సంఘం నాయకులు అన్నారు. ప్రతి ఏట నిర్వహించే మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఈసారి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయికు బీసీ సంఘాల నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మా ట్లాడుతూ, ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించే జయంతి ఉత్స వాలకు అధికారులు జ్యోతిబాపూలే జయంతి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ బీసీ సంఘాలు కుల సంఘాల నాయకులపై చిన్నచూపు చూస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ ను కోరారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, మహాత్మా జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని,వారం ముందు సమాచారం బిసి సంఘాలకు కుల సంఘాల నాయకులు సమాచారం ఇవ్వాలని బీసీ సంఘాల పక్షాన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువ జన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు కేసుపెద్ది శ్రీదర్ రాజు, చిగుర్ల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గరిగె కోటేశ్వర్, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ బీసీసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగిపై విచారణ



**జమ్మికుంట, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని మున్సిపాలిటీలో ఫిట్టర్ గా పనిచేస్తున్న పోల్సాని సంపత్ రావు ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగం చేస్తున్నాడని పబ్బు శ్రీనివాస్ అనే వ్యక్తి మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఆయన ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రీజినల్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ షాహిద్ మసూద్ ఆధ్వర్యంలో బుధవారం జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఈ విచారణలో ఇరువురిని పలు ప్రశ్నలతో విచారించి తుది నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొదటిసారిగా జమ్మికుంటకు వచ్చిన షాహిద్ మసూద్ ను జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ షాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## నిద్రమాత్రలకు బదులుగా ఆ పండ్లు..?



ఈ మధ్య సోషల్ మీడియాలో ఒక కొత్త ట్రెండ్ వైరల్ అవుతోంది. రాత్రి పడుకునే ముందు అరటిపండు తినడం వల్ల నిద్ర బాగా పడుతుందని అరటిపండులో పొటాషియం, మెగ్నీషియం, ట్రిప్టోఫాన్ వంటి పోషకాలు ఉండడమే దీనికి కారణమని చెబుతున్నారు. ఈ పోషకాలు శరీరాన్ని రిలాక్స్ చేసి, నిద్రను మెరుగుపరుస్తాయని అంటున్నారు. కానీ, ఇది నిజంగా పని చేస్తుందా? నేషన మెడిసిన్ నుంచి వచ్చిన ఒక అధ్యయనం దీనిపై ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం..

**అరటిపండు ఎలా సహాయపడుతుంది?**

అరటిపండులోని ట్రిప్టోఫాన్ అనే పదార్థం శరీరంలో సెరోటోనిన్, మెలటోనిన్‌గా మారి నిద్రకు సహాయపడుతుందని చెబుతారు. అలాగే, పొటాషియం, మెగ్నీషియం కండరాలను సడలించి, ఒత్తిడిని తగ్గిస్తాయి. ఈ కారణాల వల్ల చాలా మంది రాత్రి అరటిపండు తింటే నిద్ర లోతుగా, హాయిగా వస్తుందని నమ్ముతారు.

**అధ్యయనం ఏం చెప్పింది?**


నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, అరటిపండు తినడం వల్ల కొంత మేరకు ప్రయోజనం ఉంటుందని, కానీ అది అందరికీ ఒకేలా పని చేయదని తేలింది. ఆహారపు అలవాట్లు, నిద్ర వాతావరణం, వ్యక్తిగత జీవనశైలి వంటివి నిద్ర నాణ్యతను ఎక్కువగా ప్రభావితం చేస్తాయట. కొందరికి అరటిపండు తినడం వల్ల స్వల్పంగా ఉపయోగం ఉండొచ్చు, కానీ ఇది నిద్రమాత్రల్లా అద్భుతంగా పని చేస్తుందని చెప్పలేమని నిపుణులు అంటున్నారు. కొందరికి ఇది మానసికంగా సంతృప్తినిచ్చే "ప్లసీబో ఎఫెక్ట్" కావచ్చని కూడా వారు సూచిస్తున్నారు.

**అరటిపండు తినాలా? వద్దా?**

అరటిపండు ఆరోగ్యకరమైన ఆహారం అనడంలో సందేహం లేదు. రాత్రి తినడం వల్ల ఎటువంటి హాని లేనప్పటికీ, దీన్ని నిద్ర సమస్యలకు పరిష్కారంగా పూర్తిగా ఆధారపడకూడదు. మీరు ఇప్పటికే మంచి నిద్ర అలవాట్లు పాటిస్తుంటే, అరటిపండు ఒక చిన్న అదనపు ప్రయోజనం ఇవ్వొచ్చు. కానీ రాత్రంతా ఫోన్ చూసి, ఒత్తిడితో ఉండి, కేవలం అరటిపండు తింటే నిద్ర పడుతుందనుకుంటే అది అంత సులభం కాదు.

**మంచి నిద్రకు ఇది ముఖ్యం..**

అరటిపండు రాత్రి తినడం ఒక ఆసక్తికరమైన ఆలోచన, కానీ అది అందరికీ సరిపడే సమాధానం కాదు. మంచి నిద్ర కోసం సమతుల ఆహారం, క్రమం తప్పని షెడ్యూల్, ఒత్తిడి లేని మనసు చాలా ముఖ్యం. మీరు ఈ ట్రెండ్‌ను ప్రయత్నించాలనుకుంటే, ఒకసారి ట్రై చేసి చూడండి. దీని వల్ల ప్రయోజనాలే తప్ప సైడ్ ఎఫెక్ట్స్ ఏమీ ఉండవని నిపుణులు సూచిస్తున్నారు.



# శరీరంలో చెడుకొలెస్ట్రాల్ కరిగిపోవాలంటే...

**శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పేరుకుపోతే దాని పరిణామాలు మనకు తెలియకుండానే మన ఆరోగ్యంపై పడుతుంది. దీంతో బయట ఆరోగ్యంగా కనిపిస్తున్నప్పటికీ శరీరంలోపల కొన్ని ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంటుందని ఆరోగ్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ కొలెస్ట్రాల్‌లో రెండు రకాలుగా ఉంటుంది. కొలెస్ట్రాల్ రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి మంచి కొలెస్ట్రాల్, మరొకటి చెడు కొలెస్ట్రాల్. చెడు కొలెస్ట్రాల్‌ని %హాణూ% అంటారు. ఇది రక్తనాళాలలో అడ్డుపడి రక్తాన్ని గుండెకి చేరకుండా చేస్తుంది. దీని వల్లే గుండె పోటు, స్ట్రోక్ వంటి సమస్యలొస్తాయి. అందువల్లే శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించే కొన్ని ఆహారాలను తీసుకోవటం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం...**

**బీన్స్:** బీన్స్‌లో ఫైబర్, మొక్కల ఆధారిత ప్రోటీన్ ఎక్కువగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ కరిగించడంతో పాటు బరువు అదుపులో ఉంచుతాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. మీ డైట్‌లో బీన్స్, చిక్కుళ్ళు, టోఫు వంటి ప్లాంట్ బేస్డ్ ప్రోటీన్ తీసుకోవడం కూడా మంచిది. దీని వల్ల ప్రోటీన్ బాడీకి అందుతుంది. ప్రోటీన్ కారణంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది.

**ఓట్స్:** ఓట్స్‌లో సాల్యుబుల్ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఈ ఓట్ మీల్ తీసుకోవడం ద్వారా చెడు కొలెస్ట్రాల్ కరిగించుకోవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఫైబర్ కొలెస్ట్రాల్‌ని కరిగించి బయటికి పంపుతుంది. ఇందుకోసం పీచుపదార్థాలు తీసుకుంటే గుండెకి మంచిది. ఓట్స్‌ని చాలా రకాలుగా తీసుకోవచ్చు. మసాలా ఓట్స్, పాలతో కలిపి తీసుకోవచ్చు.

**గింజలు:** బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, పిస్తా వంటి గింజల్లో ఫైబర్ మెండుగా ఉంటాయి. ఎల్డీఎల్ కొలెస్ట్రాల్ కరిగించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. బరువు అదుపులో ఉంచుతాయి.

**వంకాయ, బెండకాయ:**

వంకాయ, బెండకాయల్లో కేలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. వీటిలోని సాల్యుబుల్ ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుం ది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**వెజిటేబుల్ ఆయిల్:**

చెడు కొలెస్ట్రాల్ కరగాలంటే పొద్దుతిరుగుడు, కనోలా, సఫోలా ఆయిల్ వాడటం మంచిది. ఇవి చెడు కొలెస్ట్రాల్ తగ్గించి గండెను ఆరోగ్యంగా ఉంచుతాయి.

**సోయా:**

సోయా పాలు, సోయా బీన్స్, టోఫు వంటి సోయా ఉత్పత్తుల్లో మొక్కల ఆధారిత ప్రోటీన్, ఫైబర్ మెండుగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో దోహదపడుతాయి.

**పండ్లు:**

యాపిల్, గ్రేప్స్, స్ట్రాబెర్రీ, నిమ్మ, నారింజ, బత్తాయి వంటి పండ్లలో పెక్టిన్ ఉంటుంది. ఇది సాల్యుబుల్ ఫైబర్. ఇది చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది.

**కొవ్వు చేపలు:**

సాల్మోన్, మాకరెల్, ట్యూనా వంటి కొవ్వు చేపల్లో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ కరిగించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. మెదడును చురుగ్గా మారుస్తాయి. సాల్మన్ చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇందులో హెల్దీ ఫ్యాట్స్ చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. దీంతో పాటు ట్రై గ్లిజరైడ్స్ స్థాయిలు తగ్గుతాయి.

**బార్లీ:**

బార్లీలో ఫైబర్ మెండుగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ కరిగించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

# వేసవిలో ఖర్బూజ తినడం ఆరోగ్యానికి మంచిదేనా..?

ఖర్బూజను కొన్ని ప్రాంతాల్లో సీతాఫలం అని కూడా పిలుస్తారు. ఇది వేసవిలో ఎక్కువగా కనిపించే తీపి రుచిగల పండు. ఇది శరీరానికి తేమను అందిస్తుంది. చాలా మందికి ఇష్టమైన ఈ పండు ఆరోగ్యానికి మేలు చేస్తుంది.అయితే కొంతమంది విషయంలో దుష్ప్రభావాలు కలిగించవచ్చు. శరీర పరిస్థితిని బట్టి లాభాలు, నష్టాలు ఉంటాయి.ఖర్బూజలో నీరు దాదాపు 90 శాతం ఉంటుంది. వేసవిలో ఇది శరీరాన్ని చల్లబరచడం, హైడ్రేట్ చేయడంలో సహాయపడుతుంది. వడదెబ్బలు, శరీరంలో నీరు తగ్గిపోవడం లాంటి సమస్యలను తగ్గించడంలో ఇది ఉపయోగపడుతుంది.ఈ పండులో విటమిన్ సి, విటమిన్ ఎ, బీటా కెరోటిన్, పొటాషియం, ఫోలేట్ ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.



చర్మం ఆరోగ్యంగా ఉండటానికి, గుండె పనితీరు బాగా ఉండటానికి కూడా సహాయపడతాయి.ఖర్బూజలో ఫైబర్ బాగా ఉంటుంది. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం ఇస్తుంది. ప్రేగు కదలికలు సజావుగా జరిగేలా చేస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ బాగుపడుతుంది.ఈ పండులో కొవ్వు తక్కువగా ఉంటుంది. కానీ తినగానే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీనివల్ల అధిక ఆహారం తినకుండా నియంత్రణ సాధించవచ్చు. బరువు తగ్గాలనుకునే వారికి ఇది సరైన ఆహారంగా మారుతుంది.ఈ పండులో ఉన్న యాంటీఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్ శరీరంలోని సెల్‌లను రక్షిస్తాయి. చర్మం మెరుస్తుంది.. కంటి దృష్టి బలంగా ఉంటుంది. వయసు పెరిగే వేళల్లో వచ్చే మార్పులను కొంత వరకు అడ్డుకుంటాయి.ఖర్బూజలో గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉండకపోవచ్చు. కాబట్టి దీన్ని ఎక్కువగా తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంటుంది. మధుమేహం ఉన్నవారు ఖర్బూజ తినే ముందు డాక్టర్ సూచన తీసుకోవడం మంచిది.అతిగా తినడం వల్ల ఉబ్బరం, తరచుగా మూత్ర విసర్జన వంటి ఇబ్బందులు రావచ్చు. రాత్రిపూట తింటే ఎక్కువసార్లు లేచి బాత్‌రూమ్‌కు వెళ్లే అవకాశం ఉంటుంది. అందుకే సరిపడినంత మాత్రమే తినడం మంచిది. కొన్ని సందర్భాల్లో నోరులో, గొంతులో కొద్దిపాటి దురద రావచ్చు. అలాంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆపేయాలి.

## మార్కెట్

### స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో భారత్ రికార్డు.. ఐఫోన్ల వాటా ఎంతంటే?



భారతదేశంలో గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 54 శాతం పెరిగాయి. ఈ వృద్ధి వరల్డ్ వాల్యూ చైన్‌లో భారతదేశానికి సంబంధించిన ఏకీకరణను ప్రతిబింబిస్తుందని, అలాగే భారీ ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని కేంద్ర మంత్రి వైష్ణవ్ తెలిపారు.భారతీయ ఎంఎస్ఎంఈలు ఇప్పుడు ప్రపంచంలో కీలకంగా మారుతున్నాయని వివరించారు. దేశీయ ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. భారతదేశ ఎగుమతుల పెరుగుదలకు ప్రధానంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎల్ఐ స్కీమ్ ప్రధానం కారణమని ఆయన పేర్కొన్నారు. పీఎల్ఐ స్కీమ్ వల్ల స్థానిక ఉత్పత్తిని గణనీయంగా పెరిగిందని వివరించారు. ముఖ్యంగా భారతదేశం దిగుమతి చేసుకున్న స్మార్ట్‌ఫోన్‌లపై ఆధారపడటాన్ని తగ్గించడంలో సహాయపడింది. ప్రస్తుతం భారతదేశంలో అమ్ముడవుతున్న స్మార్ట్‌ఫోన్‌లలో దాదాపు 99 శాతం దేశీయంగా తయారవుతున్నాయని తెలిపారు.ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ అంచనాలు 2025 ఆర్థిక సంవత్సరంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 20 బిలియన్ యూఎస్ డాలర్లకు చేరుకుంటాయని అంచనా వేస్తున్నారు. అయితే తుది సంఖ్య ఈ అంచనాను సులభంగా అధిగమించింది. దీన్ని బట్టి ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీలో భారతదేశ పాత్రను అర్థం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో యాపిల్ అగ్రస్థానంలో ఉంది. మొత్తం షిప్‌మెంట్‌లలో దాదాపు 70 శాతం వాటాతో అగ్రగామిగా ఉంది. ముఖ్యంగా తమిళనాడులోని ఫాక్స్‌కాన్ సౌకర్యం ఒక ప్రధాన ఎగుమతి కేంద్రంగా మారింది.భారతదేశం నుంచి ఎగుమతైన ఐఫోన్ షిప్‌మెంట్‌లలో దాదాపు సగం ఎగుమతులు ఫాక్స్‌కాన్ నుంచే ఎగుమతయ్యాయి. అలాగే ఈ ఎగుమతులు సంవత్సరానికి 40 శాతం వృద్ధిని నమోదు చేస్తుంది. అలాగే టాటా ఎలక్ట్రానిక్స్ కూడా స్మార్ట్‌ఫోన్ రంగంలో తన మార్క్‌ను చూపిస్తుంది. కర్ణాటకలోని విస్ట్రాన్ సౌకర్యంలో దాని వాటా, పెగాట్రాన్ తమిళనాడు యూనిట్‌లో 60 శాతం వాటా భారతదేశంలో ప్రధాన ఐఫోన్ తయారీదారుగా దాని స్థానాన్ని బలోపేతం చేసుకున్నాయి.

# అమెరికాకు చైనా బిగ్ షాక్..

ప్రపంచ దేశాలపై సుంకాల మోత మోగించిన అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. బుధవారం(ఏప్రిల్ 9) నుంచి భారత్, చైనాపై ట్రంప్ విధించిన టారిఫ్‌లు అమల్లోకి వచ్చాయి.అమెరికా దేశ వాణిజ్య లోటును తగ్గించడం, అమెరికన్ పరిశ్రమలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఏకంగా 180 దేశాలపై సుంకాలు విధించారు ట్రంప్. ఇక అనుకున్న దానికంటే భారత్‌పై ఎక్కువగానే సుంకాల మోత మోగించారు.ఈ నేపథ్యంలోనే అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదిరింది. తన హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో చైనా వస్తువులపై విధించిన సుంకాలు 104 శాతానికి చేరాయి. బుధవారం(ఏప్రిల్ 9) నుంచి అమలులోకి రానున్నాయి. ఇటీవల చైనా కూడా అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34శాతం అదనపు సుంకం విధించింది. దీంతో ట్రంప్.. ఏప్రిల్ 8లోగా చైనా తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. ఇచ్చిన గడువులోగా చైనా స్పందించకపోవడంతో తాను చెప్పినట్లుగానే అదనంగా మరో 50 శాతం సుంకాలు పెంచుతున్నట్లు అమెరికా ప్రకటించింది. చైనా టారిఫ్‌పై ట్రంప్ మాట్లాడుతూ ఇవన్నీ శాశ్వత సుంకాలన్నారు. తగ్గించే చర్చలు జరుపుతామన్నారు అమెరికా అధ్యక్షుడు. టారిఫ్‌లపై మొండి వైఖరి లేదన్నారు.మరోవైపు డొనాల్డ్ ట్రంప్ విధించిన 104 శాతం సుంకాలకు ప్రతిగా చైనా కూడా అమెరికా వస్తువులన్నింటిపై 84 శాతం అదనపు సుంకాలను విధించింది. ఏప్రిల్ 10 నుండి అమెరికా నుండి వచ్చే వస్తువులపై ఈ అదనపు సుంకాలు విధించడం జరుగుతుందని చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ చెప్పిందని



వార్తా సంస్థ రాయిటర్స్ పేర్కొంది. గతంలో ప్రకటించిన 34 శాతం నుండి బీజింగ్ ప్రతీకార సుంకం రేటు పెంచింది. చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ 12 అమెరికన్ సంస్థలను దాని ఎగుమతి నియంత్రణ జాబితాలో చేర్చినట్లు ప్రకటించింది. అదే సమయంలో 6 అమెరికన్ సంస్థలను దాని విశ్వసనీయ సంస్థ జాబితాలో చేర్చింది.ఈ ప్రకటన వెలువడిన వెంటనే, అమెరికా స్టాక్ ఇండెక్స్ ఫ్యూచర్స్ కూడా భారీగా పతనమైనట్లు సమాచారం. ట్రంప్ చైనాపై 104 శాతం సుంకాలను విధించిన ఒక రోజు తర్వాత ఇది జరిగింది. అదనపు సుంకాలు ఏప్రిల్ 9 బుధవారం నుండి వసూలు చేయడం జరుగుతుందని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ తెలిపారు. తన పరస్పర సుంకాలకు చైనా ప్రతీకార చర్యగా ట్రంప్ ఈ చర్య తీసుకున్నారు. మంగళవారం అధ్యక్షుడు 100 శాతానికి మించి సుంకాలను అమలు చేయడానికి ముందు చైనా నుండి ప్రతిస్పందన కోసం ఎదురు చూస్తున్నానని చెప్పారు.చైనా, అమెరికా మధ్య ఈ సుంకాల యుద్ధం ఇప్పుడు మరింత తీవ్రమైంది. రెండు దేశాలు ఒకదానికొకటి "టైట్-ఫర్-టాట్" విధానాన్ని అవలంబిస్తున్నాయి, ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతోంది.ఇక ఇవాళ్టి నుంచి భారత్ నుండి అమెరికాకు ఎగుమతయ్యే వస్తువులపై 26 శాతం ఎగుమతి సుంకాలు అమలులోకి రానున్నాయి. ప్రస్తుతం అమెరికా ఉత్పత్తులపై 52 శాతం వరకు సుంకాలు విధిస్తోంది భారత్. దీంతో 26 శాతం రేటుతో రెసిప్రొకల్ టారిఫ్‌ను విధించారు ట్రంప్.. ప్రస్తుతం అమెరికాతో వాణిజ్య ఒప్పంద చర్చలు జరుపుతుంది విదేశాంగ శాఖ. ఇవి ఈ ఏడాది చివరికి ఫలప్రదం అయ్యే అవకాశముంది. ట్రంప్ టారిఫ్‌లు భారత ఎగుమతులపై కొంత ప్రభావం చూపినప్పటికీ, దేశ ఆర్థిక వ్యవస్థపై పెద్దగా నష్టం ఉండకపోవచ్చని భావిస్తున్నారు నిపుణులు.

# ఆరోగ్య బీమాతో ఆర్థిక ధీమా..

సాధారణంగా 20 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వయసులో ఆరోగ్య బీమాను తీసుకోవడం ప్రారంభించాలి. చిన్న వయస్సులో ఎక్కువ కవరేజ్ ఎంచుకోవడం వల్ల ఎక్కువ వయస్సులో పెద్ద బీమా మొత్తం లభిస్తుంది.రెగ్యులర్ చెకప్ లు, టీకాలు, వెల్నెస్ బెనిఫిట్లను అందించే ప్లాన్లను తీసుకోవాలి. చాలా సంస్థలు ఎన్సీబీని అందిస్తాయి. అంటే ప్రతి క్లెయిమ్ రహిత సంవత్సరానికి మీ బీమా మొత్తం పెరుగుతూ ఉంటుంది. కాలక్రమేణా ఎక్కువ ప్రయోజనాలను పొందటానికి ఇది మంచి మార్గం.

**30 నుంచి 40 ఏళ్లకు..**

30 ఏళ్ల నుంచి 40 ఏళ్లలోకి అడుగుపెట్టేసరికే బాధ్యతలు పెరుగుతాయి. వివాహం, పిల్లలు కారణంగా ఖర్చులు ఎక్కువవుతాయి. ఈ సమయంలో ఆరోగ్య బీమా పాలసీ తీసుకునేటప్పుడు కొన్ని విషయాలను పరిశీలించాలి. వ్యక్తిగత పాలసీలకు బదులుగా భార్య, పిల్లలకు కలిపి ఒకే బీమాను అందించే ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్ ఎంచుకోవాలి. ఈ పాలసీలు ఇంకా నిర్ధారణ కాని వ్యాధు లకు కూడా కవరేజీ అందిస్తాయి. ప్రినేటల్,




ప్రసవా నంతర ఖర్చులు, డెలివరీ ఖర్చులు, నవజాత శిశువులకు టీకాలు వేసి పాలసీలను తీసు కోవాలి.క్యాన్సర్, గుండె జబ్బులు, మూత్రపిండాల వైఫల్యం తదితర వాటికి ఒకేసారి చెల్లింపులను అందించే యాడ్ ఆన్ లను పరిగణించాలి. కీమోథెరపీ, డయాలసిస్ వంటి డేకేర్ చికిత్సలు, ఔట్ పేషెంట్ విభాగం (ఓపీడీ) ఖర్చులను కవర్ చేసే పాలసీని తీసుకోవాలి.కొన్ని పాలసీలు మధ్యంతర కాలంలో, పునరుద్దరణ సమయంలో కొత్త సభ్యులను చేర్చుకునే అవకాశం కల్పిస్తాయి.


**40 నుంచి 50 ఏళ్ల వయసులో..**

సాధారణంగా 40 నుంచి 50 ఏళ్లకు మధ్య వయస్సుగా పరిగణిస్తారు. ఈ సమయంలో హైపర్ టెన్షన్, డయాబెటిస్, గుండె వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంది. వీటి కవరేజీ పాలసీలను తీసుకోవాలి.దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య చికిత్సలు ఖరీదుగా ఉంటాయి. కాబట్టి అధిక మొత్తం బీమా మొత్తం కలిగిన పాలసీని ఎంపిక చేసుకో వాలి. చాలా బీమా సంస్థలు వార్షిక ఆరోగ్య పరీక్షలు, వెల్నెస్ ప్రోత్సాహకాలను అందిస్తాయి.

**ఉద్యోగ విరమణ తర్వాత..**

బీమా సంస్థలు 60 ఏళ్లు పైబడిన వ్యక్తుల కోసం ప్రత్యేక పాలసీలను అందిస్తాయి. వయస్సు సంబంధిత వ్యాధు లను కవర్ చేస్తాయి. కవరేజీలో ఇంటెన్సివ్ కేర్, అవయ వ మార్పిడి ఉండేలా చూసుకోవాలి.పాలసీదారులు ఎటు వంటి సహ చెల్లింపులు, గది అద్దె పరిమితులు లేని పాల సీల కోసం వెతకాలి.వైద్య సంరక్షణ అందుబాటులో ఉండే లా చూసుకోవడానికి తక్కువ వెయిటింగ్ పిరియడ్ ఉన్న పాలసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

## ఇకపై ప్రపంచంలో ఎక్కడ చూసినా మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లే..!



టెక్ దిగ్గజం ఆపిల్ కంపెనీ తన ఐఫోన్ ఉత్పత్తిని భారతదేశానికి మారుస్తూ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోంది. 2025 చివరి నాటికి ప్రతి నాలుగు ఐఫోన్‌లలో ఒకటి భారత్‌లో తయారవుతుందని అంచనా. ఈ నిర్ణయం వెనుక అమెరికా చైనా ఉత్పత్తులపై విధించిన 54% టారిఫ్‌లను నివారించే ప్రయత్నం ఉందని వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదించింది. ఈ మార్పు భారత ఆర్థిక వ్యవస్థకు ఊపిరి పోసే అవకాశం ఉన్నప్పటికీ, అనేక సవాళ్లు సైతం ముందున్నాయి.ఆపిల్ కంపెనీ భారత్‌లో ఐఫోన్ ఉత్పత్తిని విస్తరించడం వల్ల 2025 ఆర్థిక సంవత్సరంలో 6 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇందులో 2 లక్షల ఉద్యోగాలు ఫాక్స్‌కాన్, పెగాట్రాన్ వంటి సరఫరాదారుల వద్ద నేరుగా లభిస్తాయి. అంతేకాకుండా, లాజిస్టిక్స్, కాంపోనెంట్ తయారీ, రిటైల్ రంగాల్లో మరో కొన్ని లక్షల పరోక్ష ఉద్యోగాల సృష్టి జరుగుతుంది. ఇది భారత్‌లో నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారత్‌లో ఐఫోన్ ఎగుమతులు 2024 ఆర్థిక సంవత్సరంలో రూ. 1.2 లక్షల కోట్లుకు చేరుకునే అవకాశం ఉందని, ఇది సాంప్రదాయ టెక్స్‌టైల్ ఎగుమతులను మించి భారత ఎగుమతి ఆదాయాన్ని వైవిధ్యీకరణ చేస్తుందని నివేదికలు సూచిస్తున్నాయి. జనవరి 2025లో భారత్‌లో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు రూ. 250 బిలియన్‌తో గరిష్ట స్థాయికి చేరాయని బిజినెస్ స్టాండర్డ్ నివేదించింది. ఆపిల్ ఐఫోన్ విక్రేతలు భారత ఎగుమతుల్లో 70% వాటాను కలిగి ఉన్నారు, ఇందులో ఫాక్స్‌కాన్ తమిళనాడు యూనిట్ దాదాపు సగం ఎగుమతులకు దోహదపడింది.భారత ప్రభుత్వం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ద్వారా ఆపిల్‌కు ఆర్థిక ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సరఫరా గొలుసు డిజిటలైజేషన్, కార్మికుల శిక్షణలను అందిస్తోంది. ఈ స్కీమ్ ద్వారా భారత్‌లో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2024 ఆర్థిక సంవత్సరంలో 42% వృద్ధి చెంది 15.6 బిలియన్‌కు చేరాయని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించింది. ఈ వృద్ధి భారత్‌ను స్మార్ట్‌ఫోన్ తయారీలో చైనా తర్వాత రెండో అతిపెద్ద దేశంగా నిలిపింది.చైనా దాదాపు రెండు దశాబ్దాలుగా ఆపిల్ ఉత్పత్తి కేంద్రంగా ఉంది. అయితే, చైనాలో కార్మిక వ్యయాలు నెలకు %వి%600 దాటగా, భారత్‌లో వి150-వి300 మధ్య ఉండటం వల్ల ఆపిల్‌కు భారత్ ఆకర్షణీయంగా మారింది. చైనాలో కార్మిక వ్యయాలు పెరగడానికి పలు కారణాలు ఉన్నాయి: పెరిగిన వేతనాలు: గత దశాబ్దంలో చైనాలో తయారీ కార్మికుల వేతనాలు రెట్టింపు అయ్యాయి. కనీస వేతనాల పెంపు, నైపుణ్య కార్మికుల డిమాండ్ ఇందుకు కారణం. నగరీకరణ: షాంఘై, గ్వాంగ్‌డాంగ్ వంటి పారిశ్రామిక కేంద్రాల్లో జీవన వ్యయం పెరగడం వల్ల వేతనాలు పెరిగాయి. వృద్ధాప్య జనాభా: చైనాలో జనాభా వృద్ధాప్యం వల్ల కార్మిక శక్తి తగ్గుతోంది, దీనివల్ల వేతనాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ విధానాలు: కఠినమైన కార్మిక చట్టాలు, పర్యావరణ నిబంధనలు, మౌలిక సదుపాయాల పెట్టుబడులు తయారీ వ్యయాన్ని పెంచాయి.ఈ కారణాల వల్ల చైనా కంటే భారత్, వియత్నాం వంటి దేశాలు తక్కువ వ్యయంతో తయారీకి ఆకర్షణీయంగా మారాయి. అదనంగా, చైనా కఠినమైన కోవిడ్-19 విధానాలు, భౌగోళిక రాజకీయ ఒత్తిళ్లు కూడా ఆపిల్‌ను భారత్ వైపు చూసేలా చేశాయి.ఆపిల్ మాత్రమే కాదు, లెనోవో తన ల్యాప్‌టాప్ ఉత్పత్తిని మూడేళ్లలో పూర్తిగా భారత్‌కు తరలించాలని ప్లాన్ చేస్తోంది.

## బాలుర వసతి గృహంకు వసతుల కల్పన
### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, ఏప్రిల్ 09(నినాదం న్యూస్):**
ఓదెల మండలంలో ఆకస్మికంగా తహసిల్దార్ కార్యాలయం,బీసీ బాలుర వసతి గృహం పరిశీలించిన జిల్లా కలెక్టర్పెద్దపల్లి రూరల్,ఏప్రిల్-09(నినాదం): ఓదెల మండలంలోని బీసీ బాలుర వసతి గృహంలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష ఓదెల మండలంలో ఆకస్మికంగా తహసిల్దార్ కార్యాలయం,బీసీ బాలుర వసతి గృహం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ, తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ భూ,సమస్యల పరిష్కారానికి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని,ధరణి దరఖాస్తుల పెండింగ్ ఉంచకుండా చూడాలని అన్నారు.బిసి బాలుర వసతి గృహంలో 9 లక్షల రూపాయలతో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు.వసతి గృహంలో డోర్స్,కిటికిలు,టాయిలెట్స్, విద్యుత్ మరమ్మత్తు పనులు, పేయింటింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు.వసతి గృహంలో షెడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ సునీత,ఏఈ జగదీష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మంథని టౌన్ ఏప్రిల్ 09 (నినాదం న్యూస్)** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , యువ నాయకులు శ్రీను బాబు ఆదేశాల మేరకు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు జంజర్ల శైలందర్ ఆధ్వర్యంలో బుధవారం మంథని పట్టణంలోని క్యాంప్ కార్యాల యంలో ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసిశు భాకాంక్షలుతెలిపారు.అనంతరం మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లకు బ్రెడ్ ,పండ్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, ఆర్టిఏ మెంబెర్ మంథని సురేష్, మాజీ ఐఎన్టియుసి జాతీయ నాయకులు పేరావేన లింగయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్,ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, దొరగార్ల శ్రీనివాస్, పెరుగు తేజ ,రాధారపు నితీష్,నల్ల రాజశేఖర్,శీలం ఈశ్వర్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ. సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంచిక దేవేందర్ యాదవ్ ,నాగుల రాజయ్య పాల్గొన్నారు.

## విద్యారంగంలో మనువాద భావా జాలానికి వ్యతిరేకంగా పోరాడుదాం



**చెన్నూర్ ఏప్రిల్ 9 ( నినాదం న్యూస్ ):**
చెన్నూర్ పట్టణ కేంద్రంలోని కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఉస్మానియా క్రాంతి ధార కామ్రేడ్ జార్జ్ రెడ్డి 53 వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు పి.సికిందర్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో మతోన్మాదానికి ,మహిళలపై లైంగిక దాడులకు వ్యతిరేకంగా పిడికిలి బిగించి పోరాడిన విప్లవ విద్యార్థి నాయకులు కామ్రేడ్ జార్జి రెడ్డి క్యాంపస్ లో జరుగుతున్న అన్యాయాలను లంపెన్ గుండాల దాడులను ఎదిరించాడు అన్నారు సమాజ స్థాపనకు ఉద్యమిస్తున్న జార్జి రెడ్డి ఎదుగుదలని జీర్ణించుకోలేని మతోన్మాద గుండాలు హత్య చేశారన్నారు ఆయన ఆశయాల సాధనకై పోరాడాలని,అమరత్వాన్ని.స్మరించుకుంటూ, జరుగు వర్ధంతి సభలను జయప్రదం చేయాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాహుల్, రవికిరణ్, స్నేహ, రవళి, లక్ష్మి, పూజ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు సకాలంలో అందించాలి
### -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 9(నినాదం న్యూస్):**



ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు జూన్ మాసం మొదటి వారంలోగా పాఠశాలలకు కేటాయించిన మేరకు నాణ్యమైన ఏకరూప దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరం లో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, విద్యాశాఖ సమన్వయకర్త చౌదరి లతో కలిసి మండల విద్యాధికారులు, ఎ.పి.ఎం.లు, జిల్లా సమాఖ్య, మెప్మా సభ్యులతో ఏకరూప దుస్తుల తయారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, వంటశాల, భోజనశాల, ప్రహరీగోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను వేగవంతం చేయాలని, మే నెల 20వ తేదీ లోగా దుస్తులు సిద్ధం చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు సంబంధించి దుస్తుల తయారీ కొరకు కొలతలు ఇప్పటికే తీసుకోవడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ కొరకు మహిళా స్వయం సహాయక సంఘాలకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం మాదిరిగా వచ్చే విద్యా సంవత్సరంలో సైతం విద్యార్థులకు ఏకరూప దుస్తులను తయారు చేసేందుకు అవకాశం ఇవ్వడం జరుగుతుందని, కొన్ని ప్రాంతాలలో కుట్టు మిషన్లను కూడా అందించడం జరిగిందని, ఈ మేరకు సంఘాల సభ్యులు దుస్తుల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఒక జత దుస్తులకు 75 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మందమర్రి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద పెట్రోల్ బంక్ ఏర్పాటు కొరకు అవకాశం కల్పించడం జరిగిందని, ఏజెన్సీ ప్రాంతం అయినందున ఆసక్తి గల షెడ్యూల్డ్ తెగలకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి పనులు పూర్తి అయి ఎం.బి. రికార్డులు సమర్పించిన వాటికి బిల్లులు చెల్లించడం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న ప్రాంతాలలో పనులను త్వరగా పూర్తి చేసి రికార్డులు సమర్పించాలని తెలిపారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు హైదరాబాద్లో అందించిన శిక్షణకు సంబంధించిన ధృవపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కేంద్రం కుట్రలను తిప్పి కొడదాం
- కేంద్రం రాజ్యాంగ సవరణ ప్రయత్నాల వల్ల రిజర్వేషన్లకు ముప్పు
- అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచి కుల, మతాల మధ్య చిచ్చు పెట్టడమే బిజెపి ఎజెండా






**సుల్తానాబాద్, ఎప్రిల్ 09 (నినాదం న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం అని పె ద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారా వు స్పష్టం చేశారు.జై బాపు, జై భీమ్,జై సంవిధా న్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాం గ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు పెద్ద పల్లి జిల్లా ఎలిగేడు మండలం ర్యాకల్ దేవుపల్లి గ్రామం నుండి రాములపల్లె గ్రామం వరకు బుధ వారం సాయంత్రం కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు.అనంతరం ఆయన మాట్లా డుతూ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ ఎంతో శ్రమకూర్చి రచించిన రాజ్యాంగం వ ల్లనే ఇప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. పెద్ద పెద్ద కుబేరులకాసేందుకే రాజ్యాంగ సవరణకు కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు. వీటిని తిప్పి కొట్టే బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని పిలుపు నిచ్చారు. ఇందుకోసం ఏఐసీసీ అగ్రనేత చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు ప్రజలు, ముఖ్యంగా అనగారి న వర్గాలు మద్దతు ఇవ్వాలని కోరారు. కుబేరుల నుండి నల్లధనం వెలికి తీస్తామని హామీ ఇచ్చి బి జెపి మాట నిలుపుకోలేదని, వారికి నల్లధనాన్ని వైట్ మనీ గా చేసుకునే ఛాన్స్ ఇచ్చారని చెప్పా రు. అలాగే జన్ దన్ బ్యాంకు ఖాతాలల్లో డబ్బు లు జమ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నయా పైసా వేయలేదని పేర్కొన్నారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపు కోవడమే బిజెపి విధానమని చెప్పారు. కోట్లల్లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ దిశగా కనీసం ఆలోచనలు కూడా చేయ డం లేదని అన్నారు. గతంలో కేంద్రంలో అధికా రంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతోమంది పేదల కడు పులు నింపుతున్నదని అన్నారు. రాష్ట్రంలో నిధు ల కొరత ఉన్నప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమా లను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. కేంద్రం కుట్రలను ప్రజలకు వివ రించి చెప్పేందుకు వారిని చైతన్యవంతులుగా చేసేం దుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గ్రా మ గ్రామాన పాదయాత్ర చేపట్టాలని నిర్దేశించారని చెప్పారు.కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం... కమనీయం....

**సుల్తానాబాద్,ఏప్రిల్ 09(నినాదం న్యూస్):**
భారతదేశంలో ఉన్న పురాతన దేవాలయాల్లోనే రెండవదేవాలయంగాప్రసిద్ధిగాంచిన శ్రీ మహమ్మా యిదేవి బ్రహ్మోత్సవాలలో భాగంగా సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామం లోనీ శ్రీ మహమ్మా యి దేవాలయంలో మంగళవారం సాయంత్రం శ్రీ ఉమామహేశ్వర స్వాముల కళ్యాణం కన్నుల పం డువగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలు మం గళ వారం రోజున ప్రారంభం కావడంతో, సాయం త్రం జరిగిన ఈ కళ్యాణ వేడుకకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. మొదటగా శ్రీ మహమ్మా యిదేవి సుప్రభాతం, ఉత్సవమూర్తులకు పంచా మృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు, హోమాలు, అ గ్ని ప్రతిష్ట, మహా నివేదనలు,మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ మొదలగు కార్యక్రమాలు చే పట్టారు.శ్రీ ఉమామహేశ్వర స్వాముల కళ్యాణ మ హోత్సవాన్ని ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవ ని ర్వాహకుల ఆధ్వర్యంలో కళ్యాణ వేదిక ఏర్పాటు చేయగా వేదపండితులు, అర్చకులమంత్రోచ్చరణా లు,మేళతాళాల నడుమ శుభలగ్న సుముహూ ర్తంలో సాయంత్రం కళ్యాణాన్ని వైభవంగా జరిపా రు.శ్రీ మహమ్మాయి దేవాలయ నిర్మానితులు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు, బ్రహ్మోత్సవ నిర్వా హకు లందరూ శ్రీ ఉమామహేశ్వర స్వాముల వా రికి పట్టు వస్త్రాలు సమర్పించారు.కాగా, కళ్యాణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో దేవాలయానికి తరలివచ్చిన భక్తులు, శ్రీ ఉమామహేశ్వర స్వాముల కళ్యాణ అనంతరం



మొక్కులుచెల్లించుకొని,అమ్మవారికి ఓడిబియ్యంసమర్పించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యే క ఏర్పాట్లు చేశారు.ఈ బ్రహ్మోత్సవాలకు సుల్తానా బాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్ ఆ ధ్వర్యంలో ప్రత్యేకమైన పోలీస్ బందోబస్తును ఏ ర్పాటు చేశారు. అనంతరం శ్రీ మహమ్మాయి దేవా లయ వ్యవస్థాపకులు, నిర్మాణీతులు దేవరకొండ వెంకటనర్సయ్య ముని మనవడు కట్ట సాయి చర ణ్ మంగళవారం సాయంత్రం అన్నదానం కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు దేవరకొండ కృష్ణమా చారి,రాధాకృష్ణమాచారి, శ్రీధరాచారి, ఈశ్వరచారి, కట్ట రాజానందం,కట్ట రాజబ్రహ్మం,ప్రసాద్, రాజ బ్రహ్మంచారి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పాల్గొన్నారు.

## వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులదే గెలుపు


**సుల్తానాబాద్, ఎప్రిల్ 09(నినాదం న్యూస్)** స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులదే గెలుపు అని, ప్రతి కార్యకర్త సైనికుల పని చేయా లని జిల్లా కార్య దర్శి చౌదరి మహేందర్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు లు పిలుపు నిచ్చారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని ఆర్యవైశ్య భవన్లోమండల, పట్టణ అధ్య క్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో గాంచలో, బ స్తి చలో కార్యక్రమం లో భాగంగా క్రియాశీల సభ్యు లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి చౌదరి మహేం దర్ యాదవ్ హాజరై, మాట్లాడుతూ, రాష్ట్రంలో అ భివృద్ధి నరేంద్రమోదీనిధులతోనే జరుగుతుందని, రేషన్ బియ్యం పంపిణీ కేంద్రమే ఇస్తుందని వార న్నారు. ఈ జీఎస్ నిధుల ద్వారా గ్రామాలలో సిసి రోడ్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని రాష్ట్రంలోని కాం గ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ప్రజలు కాంగ్రెస్ పా ర్టీని నమ్మేస్థితిలో లేరనివారు తెలిపారు.వచ్చే స్థా నిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయానికి నా యకులు అందరూ కూడా సమిష్టంగా కృషి చేయా



లని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కొమ్ము తిరుపతి యాదవ్, చతరాజు రమేష్,వేగోళం శ్రీని వాస్ గౌడ్, లంక శంకర్, కోట నాగేశ్వర్, కొల్లూరు సంతోష్ గౌడ్, ఎర్రం సంతోష్ రెడ్డి, దొంగల శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, ఎల్లంకి రాజన్న,భాగ్యలక్ష్మి, ఎస్ఎస్ వనజ, లత రామస్వామి ఎనగందులసతీష్, ఎల వేని తిరుపతి యాదవ్ తో పాటు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

- 13న టిడిఎస్ఏ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసన : టిడిఎస్ఎ చైర్మన్ బాలసాని మణిదీప్ గౌడ్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 09(నినాదం న్యూస్):**
దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న డెంటల్ విద్యార్థుల స్కాలర్ షిప్లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ డెంటల్ స్టూడెంట్ అసోసియేషన్ చై ర్మన్ బాలసాని మణిదీప్ గౌడ్ ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉ న్న దాదాపు 9 వేల కోట్ల రూపాయలు నిధులు వి డుదల చేయక పోవడం వల్ల డెంటల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. వి ద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ డెంటల్ స్టు డెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చెయ్య డానికి సిద్ధమయ్యామని అన్నారు. అలాగే స్కా లర్షిప్ లను విడుదల చెయ్యక పోవడంతో కాలేజీ యాజమాన్యం డబ్బులను చెల్లించాలని డెంటల్ విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని, దీంతో పేదా వి ద్యార్థులు చేసేది ఏమి లేక ఇబ్బంది పడుతు డ బ్బులు కడుతున్నరని, అందుకే ఈ నెల13న శాం తియుత నిరసన తెలియజేస్తాం అని తెలిపారు. అనంతరం అన్ని యునియన్స్, అసోసియేషన్ ల ను కలుపుకొని తెలంగాణ విద్యార్థుల తరుపున రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చ రించారు.

## కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి
### అదనపు కలెక్టర్ సబావాత్ మోతిలాల్

**చెన్నూర్ ఏప్రిల్ 9, ( నినాదం న్యూస్ ):**
రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, క్రమంలో నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల షాదిఖానాలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మండల తహసిల్దార్ మల్లికార్జున్, అధికారులతో కలిసి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు వెంటనే రసీదు అందించాలని, కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు సౌకర్యాలు కల్పించాలని, గోనె సంచులు, టార్పాలిన్ కవర్లను అవసరమైన మేరకు సమకూర్చాలని తెలిపారు.



ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత రైతుల వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని, ఓ. పి. ఎం. ఎస్. ట్యాబ్ లో రైతుల వివరాలు నమోదు జరిగిన 48 గంటల లోపు సంబంధిత నగదు రైతుల ఖాతాలలో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కల్లాలలోనే తప్ప, తాలు, మట్టి గడ్డలు లేకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, మార్కెటింగ్ డి.పి.ఎం., చెన్నూరు, జైపూర్, భీమార%శీ%, మందమర్రి, కోటపల్లి మండలాల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం పారదర్శకంగా చేపట్టాలి
### -కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 9(నినాదం న్యూస్):**
10వ తరగతి పరీక్షల సంబంధిత జవాబు పత్రాల మూల్యాంకనం పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల కార్మల్ కాన్వెంట్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్షా కేంద్రాల మూల్యాంకన కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి మూల్యాంకనం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పారదర్శకంగా వ్యవహరించాలని, ఎలాంటి పక్షపాతం చూపకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో 10వ తరగతి పునాది వంటిదని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఆర్.డి.ఓ. శ్రీనివాసరావుతో కలిసి 163జి జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను పరిశీలించారు. మంచిర్యాల-వరంగల్-ఖమ్మం- విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నేరాలు నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం



**నస్పూర్, ఏప్రిల్ 9(నినాదం న్యూస్):**
నేరాలు నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్ పేర్కొన్నారు. బుధవారం కృష్ణ కాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటుతో నిరంతర భద్రత ఉంటుందని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రధాన పాత్ర వహిస్తాయని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఆధారంగా దొంగతనాల కేసులు తక్కువ సమయంలో చేదించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## చలి వేంద్రం ప్రారంభించిన కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, ఏప్రిల్ 09(నినాదం):**
వేసవి కాలంలో ప్రయాణికులకు కలెక్టరేట్ కు వచ్చే సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా బస్ స్టాప్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ప్రారంభించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ మీదుగా ప్రయాణించే ప్రయాణికులకు వేసవి కాలంలో చలివేంద్రం ఉపయోగ పడుతుందని,చలి వేంద్రంలో ప్లాస్టిక్ గ్లాసులు వినియోగించవద్దని, చల్లని నీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.కలెక్టరేట్ ఏ.ఓ.డి. శ్రీనివాస్,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఈసీఎల్ఐ కంపెనీ అందిస్తున్న సహకారం ఎంతో గొప్పది

- **వ్యవసాయంలో రైతులకు డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడతాయి**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





**భూపాలపల్లి, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్):** జిల్లా అభివృద్ధిలో ఈసీఎల్ఐ కంపెనీ భాగస్వామి కావడం ఎంతో గొప్ప విషయం అని,మారుమూల ప్రాంతాల్లో అంగన్ వాడి సిబ్బంది సేవలకు, రైతులకు ఉపయోగపడే డ్రోన్లు, వైద్య సేవల పరికరాలు జిల్లా ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఈసీఐఎల్ కంపెనీ సిఎస్ఆర్ నిధులు నుండి 20 ఎలక్ట్రానిక్ స్కూటీలు, 12 డ్రోన్ల పంపిణీ చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్ వాడి సూపర్ వైజర్లు మారుమూల గ్రామాల్లో. సేవలు అందించడానికి, వ్యవసాయంలో డ్రోన్లు వినియోగం, వైద్య సేవలు సిటీ స్కాన్, ఇతర పరికరాలు ఈసిఐఎల్ సి ఎస్ ఆర్ నిధులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మారుమూలు ప్రాంతాలకు అంగన్వాడి సూపర్ వైజర్లు వెళ్ళడానికి రవాణా సౌకర్యాలు లేవని ఎలక్ట్రానిక్ స్కూటీలు కుగ్రామానికి సైతం సులువుగా వెళ్ళడానికి ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ రోజుల్లో వ్యవసాయ పనులకు కూలీలు కొరత ఉందని, ఈ ఆధునిక సాంకేతికత డ్రోన్లు వినియోగం రైతులకు చాలా ఉపయోగమని అన్నారు. రసాయన మందులు పిచికారీ సమయంలో ప్రజలు ప్రాణాలకు అపాయం ఏర్పడుతుందని, డ్రోన్లు వినియోగం ద్వారా ప్రాణాలకు ఎలాంటి అపాయం ఏర్పడదని, సమయం కూడా ఆదా అవుతుందని తెలిపారు. అలాగే జిల్లా ప్రధాన ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలకు సిటీ స్కాన్ ఇతర పరికరాలు ఇవ్వనున్నారని తెలిపారు. రానున్న నెల రోజుల్లో వైద్య పరికరాలు ఏర్పాటు జరుగు తుందని తెలిపారు. ఈసిఐఎల్ సి అండ్ ఎండి అనురాగ్ కుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ స్కూటీ లు, డ్రోన్లు, వైద్య పరికరాలు మొత్తం 4 కోట్ల సి ఎస్ ఆర్ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. స్కూటీలు, డ్రోన్లు వినియోగం వల్ల అంగన్వాడీ సేవలకు, రైతులకు ఉపయోగకర మని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సీపీఓ బాబు రావు, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, వ్యవసాయ అధికారి వీరు నాయక్, ఆసుపత్రి పర్య వేక్షకులు డా నవీన్ కుమార్, ఈసిఐఎల్ హెచ్ ఆర్ ఈడీ మురళీధర్, సీఎంఓ వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య పాఠశాల్లో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు

**నేరేడుచర్ల ఏప్రిల్ 9(నినాదం న్యూస్) :** నేరేడుచర్ల పట్టణం లోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరి మరియు ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ను బుధవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ...యూ.కే.జీ ఐదవ తరగతి పూర్తి చేస్తున్న విద్యార్థులు పరస్పరం ఈ ఉత్సాహాన్ని ఏర్పాటు చేసుకున్నారని దీని యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యూ.కే.జీ పూర్తి చేసుకుని ప్రీ ప్రైమరీ నుండి ప్రైమరీకి ప్రమోట్ అవుతున్న సందర్భంగా మరియు ఐదవ తరగతి నుండి ఆరో తరగతికి అంటే ప్రైమరీ నుండి హై స్కూల్ విద్యను అభ్యసించే అవకాశం పొందిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రొఫెషనల్ దుస్తులను ధరించడం వలన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు అమితానందాన్ని పొందారని, ఈరోజు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మరువలేని తీపి జ్ఞాపకం గా వారి విద్యాదశలో చిరకాలం గుర్తుండి పోతుందని తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం సుధాకర్, ఆర్ఐ సుజిత, కోఆర్డినేటర్లు నాగేశ్వరరావు, రమేష్, మహేశ్వరి, ప్రి ప్రైమరీ ఇన్చార్జి శైలజ, ప్రైమరీ ఇన్చార్జి శిరీష మరియు హై స్కూల్ డీన్ విజయ్ కృష్ణ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9( నినాదం న్యూస్) :** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి .రాంబాబు అన్నారు. బుధవారం పిల్లలమర్రి , రాజ్ నాయక్ తండ , బాలెంల ఐకెపి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి రైతుకు టోకెన్ జారీ చేయాలని ప్రేమ శాతాన్ని పరిశీలించి ధాన్యాన్ని మిల్లుకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన ప్రాంతాలలో మాత్రమే కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ గోపి, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వెంకటమ్మ, నాగరాజు, బాలాజీ,, దేవి, తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసంపై అవగాహన కల్పించండి

- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్) :** రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి దరఖాస్తుల స్వీకరించడమే కాకుండా వారికి అవగాహన కూడా కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ యువ వికాసం పథకంపై అదనపు కలెక్టర్ యాదయ్య తో కలిసి ఎంపీడీవోలతో కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా వారికి అవగాహన కూడా కల్పించాలని ఆదేశించారు. అర్హులైన నిరుద్యోగ యువత, ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి దరఖాస్తు గడువును ప్రభుత్వం ఏప్రిల్ 14 వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు. ఈ పథకానికి జిల్లాలోని అర్హులైన వారు నేరుగా ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలకు వచ్చి దరఖాస్తు చేసుకునేలా కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తు ఫారంలను అందుబాటులో ఉంచాలన్నారు. పథకానికి ఎంపికైన వారికి రూ.50 వేల లోపు యూనిట్ పెట్టుకునే 100శాతం సబ్సిడీ ఉంటుందని, రూ.50 వేల నుంచి రూ.లక్ష లోపు యూనిట్ పెట్టుకునే వారికి 90శాతం సబ్సిడీ, 10శాతం బ్యాంకు రుణం లభిస్తుందని, రూ. 1 లక్ష నుండి రూ. 2లక్షల లోపు యూనిట్ పెట్టుకునే వారికి 80శాతం సబ్సిడీ 20శాతం బ్యాంకు రుణం, రూ. 2లక్షల నుండి రూ. 4 లక్షల లోపు యూనిట్ పెట్టుకునే వారికి 70శాతం సబ్సిడీ 30శాతం బ్యాంకు రుణం లభిస్తుందని తెలియజే యాలన్నారు. ఇందులో భాగంగా వ్యవసాయేతర యూనిట్ పెట్టుకో వాలనుకునే వారికి 21-55 మధ్య వయసు కలిగిన వారు అర్హులని, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ యూనిట్లు పెట్టుకునే వారు 21-60 మధ్య వయసు కలిగిన వారు అర్హులని చెప్పారు. ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్కుల ద్వారా ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ 14 వరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించి మండల స్థాయిలో వెరిఫై చేసి ఏప్రిల్ 20 లోపు జిల్లాస్థాయి కమిటీకి పంపాల్సి ఉంటుందని చెప్పారు. అదేవిధంగా జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మంజూరి పత్రాలు పొంది ఇంకా ప్రారంభించని లబ్ధిదారులు మార్కింగ్ వేసుకొని గ్రౌండింగ్ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదివరకే మార్కింగ్ పూర్తయిన వాటిని బేస్మెంట్ పూర్తి చేసుకునే విధంగా ప్రోత్సహించి, సహకారం అందించాలి. ఈ విషయంలో ఎంపీడీవోలు చొరవ తీసుకొని వేగంగా ప్రక్రియ ముందుకు వెళ్లేలా చూడాలన్నారు. ఇల్లు కట్టుకునే వారికి ఇసుకకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత మండల తహసీల్దారుతో సమన్వయం చేసుకొని ఇసుక ఇప్పించాలన్నారు. సమావేశంలో డి ఆర్ డి ఓ ఉమాదేవి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అబ్జాలుద్దీన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, ఎంపీడీవోలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

NINADAM CINEMA

# అవును.. నేను ఒంటరినే : తమన్నా



అవును...నేను ఒంటరినే అంటూ తమన్నా భాటియా సమాధానం ఇచ్చారు. తమన్నా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. ఆమె కొన్నేళ్లుగా విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. వారిద్దరూ విడిపోయినట్లు కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయని, అందుకే బ్రేకప్ చెప్పేసుకున్నారని తెలుస్తోంది. అయితే, బ్రేకప్ వార్తలపై వీరిద్దరూ ఎక్కడా స్పందించలేదు. 'ఓదెల 2'ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా పాల్గొంటున్న నటి తమన్నా తాజాగా జరిగిన ట్రైలర్ విడుదల ప్రచార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. నటుడు విజయ్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ ఒక విలేకరి తమన్నాను ప్రశ్నించారు.దీనిపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. విజయ్ అనే పేరు ఎక్కడా రాకుండా ఆమె బదులిచ్చారు. కార్యక్రమంలో తమన్నాతోపాటు- ఇతర చిత్రబృందం పాల్గొంది. ఇందులోభాగంగా ఓ విలేకరి.. మంత్రాలు, తంత్రాలు ఉపయోగించి మీరు ఎవరిమీదనైనా విజయం సాధించాలను కుంటున్నారా అని ప్రశ్నించింది. దీనిపై తమన్నా స్పందిస్తూ.. 'మంత్ర, తంత్రాలతో అలాంటిది జరుగుతుందంటే నేను నమ్మను. ఒకవేళ అదే నిజమైతే మీపై ప్రయోగిస్తా. అందరూ నా చేతుల్లో ఉంటారు. నేను చెప్పింది వింటారు. నేను ఏం చెబితే అదే రాసుకుంటారని ఆమె సరదాగా బదులిచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విజయ్ పేరు ప్రస్తావించ దానికి కూడా తమన్నా ఇష్టం చూపించడం లేదని మాట్లాడుకుంటున్నారు. అనంతరం ఆధ్యాత్మిక జీవనం గురించి తమన్నా మాట్లాడారు. 'జీవితంలో మనకు ఎలాంటి సమస్య ఎదురైనా దానినుంచి బయట పడేందుకు ఎదుటి వ్యక్తులపై ఆధారపడాలను కుంటాం. ఆవిధంగా వారి నుంచి మనం సపోర్ట్ పొందుతాం. కానీ, ఆధ్యాత్మిక ప్రయాణంలో నేను ఒక విషయాన్ని నేర్చుకున్నా. ఆనందం లేదా బాధ మన చేతుల్లోనే ఉండాలి. ప్రశ్న ఏదైనా లోతుగా ఆలోచిస్తే సమాధానం కూడా దొరుకుతుందని ఆమె చెప్పారు. 2022లో విడుదలైన 'ఓదెల రైల్వేస్టేషన్'కు కొనసాగింపుగా 'ఓదెల 2' సిద్ధమైంది.






# లెనిన్‌గా వస్తోన్న అక్కినేని అఖిల్

అఖిల్ అక్కినేని హీరోగా, మురళీ కిషోర్ అబ్బురు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'లెనిన్'. అక్కినేని నాగార్జున, సితార నాగవంశీ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు తాజాగా 'లెనిన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అఖిల్ పుట్టిన రోజును పురస్కరించుకుని లెనిన్ టైటిల్ గ్లింప్స్ ను విడుదల చేశారు. ప్రేమ కన్నా ఏ యుద్ధం హింసాత్మకమైనది కాదు.. అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందిన ఈ సినిమా గ్లింప్స్ చూస్తుంటే లవ్, యాక్షన్, రొమాన్స్, డివోషనల్ అంశాలతో తెరకెక్కించినట్టు- క్లియర్‌గా అర్థమవుతుది. ముఖ్యంగా తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అదిరిందనే చెప్పాలి. ఇదిలా ఉండగా లెనిన్ టైటిల్ గ్లిమ్స్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. యూట్యూబ్ లో టాప్ లో ట్రెండింగ్ అవుతోంది. ఈ విషయాన్ని మూవీ టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. అఖిల్ ను మునుపెన్నడు చూడని లుక్ లో కనిపించడం అటు ఫ్యాన్స్ తో పాటు సినీ ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఇక శ్రీలీల ఈ మూవీలో హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. శ్రీ లీల ఈ సినిమాలో డిఫరెంట్‌గా రెండు జడలలో కనిపించింది. వరుస డిజాస్టర్స్ తర్వాత అటు అఖిల్ ఇటు శ్రీ లీల చేస్తున్న ఈ సినిమాతో సాలిడ్ హిట్ ఇస్తారని ఇరువురి ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

# ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో



22 నుంచి షూటింగ్‌లోకి జూనియర్ టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ర ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ 31గా ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నది. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. అయితే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్. ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు ఈ మూవీ సెట్స్‌లో అడుగుపెట్టబో తున్నాడని అభిమానులు ఎదురుచూస్తుండగా.. వారికి గుడ్ న్యూస్ చెబుతూ.. ఈ నెల 22 నుంచి తారక్ ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ క్రేజీ అప్‌డేట్‌తో ఎన్టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించనున్నారు.

# అజిత్ ఇచ్చిన ధైర్యమే ముందుకు నడిపించింది

సీనియర్ నటుడు అజిత్‌ను కలిసిన తర్వాత తన జీవితమే మారిపోయిందన్నారు దర్శకుడు అధిక్ రవిచంద్రన్. ఆయన తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ అజిత్‌పై ప్రశంసలు కురిపించారు. 22 ఏళ్ల దర్శకుడిగా తొలి సినిమాను తెరకెక్కించాను. ఆ తర్వాత ఓ సినిమా (అన్బానవన్ అసరాధవన్) ఫ్లాప్ అయింది. ఆ సమయంలో అజిత్ తప్ప నాకెవ్వరూ ధైర్యం చెప్పలేదు. ఆయన ఇచ్చిన మద్దతు ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటినుంచి నా ఆలోచనల్లో మార్పు వచ్చింది. అప్పటితో పోలిస్తే ఇప్పుడు ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. ప్రేక్షకులు ఎలాంటి సినిమాలను ఆదరిస్తారో అర్థమైంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెరకెక్కించే సమయంలో ఆయన గురించి మరింత తెలుసుకునే అవకాశం వచ్చింది. ఆయన చుట్టూ ఉండే వ్యక్తులతో ఎలా వ్యవహరిస్తారో తెలుసుకున్నాను. ఆయన ఒక లెజెండ్. ఎవరినీ బాధపెట్టరు. ఎవరి గురించి చెడుగా మాట్లడరు. ఆయన కోసం ఎన్నో కాస్ట్యూమ్స్ తయారుచేశాం. వాటిని ఎంతో ఓపికగా ధరించారు' అని చెప్పారు. అజిత్‌కుమార్ హీరోగా అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కోసం సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన -ట్రైలర్, పాటలు సినిమాపై అంచనాలు పెంచేశాయి. అజిత్, త్రిషల మధ్య సంభాషణలు ఆకట్టు-కునేలా ఉన్నాయి. తాజాగా ఈ సినిమాలోని 'గాడ్ బ్లస్ యూ' అంటూ సాగే రెండో పాటను చిత్రబృందం విడుదల చేసేంది.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741